ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
8-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 339, పేజీలు : 12 వెల : 6.50

భూటాన్ రాజ కుటుంబం భూమి కబ్జా చేసిన చైనా 5లో

డ్రోన్‌లు, క్షిపణులతో విరుచుకుపడిన రష్యా!



## ఏకకాలంలో ఎన్నికల నిర్వహణపై లాకమిషన్ కసరత్తులు

### ఒకే ఏడాదిలో అన్ని ఎన్నికలు ముగించే ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ, జనవరి 7:** ఏకకాలంలో అన్ని ఎన్నికలు నిర్వహించే అంశంపై అధ్యయనంచేస్తున్న లాకమిషన్ ఇపుడు ఒక ఏడాదిలో మూడంచెల్లో రెండుదశల్లో ఎన్నికలు నిర్వహించే అంశంపై పరిశీలనచేస్తోంది. మొదటిదశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు రెండోదశలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అంశాలను పరిశీలిస్తోంది. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటయిన లా ప్యానెల్ ఈ మూడంచెల ఎన్నికల విధానాన్ని ఒకే సంవత్సరంలో పూర్తిచేసేలా సిఫారసులుచేస్తుందని చెపుతున్నారు.దేశంలో వివిధ ప్రాంతాల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ వ్యవస్థను సిఫారసుచేస్తున్నట్లు తెలుస్తోంది. 2018 ఆగస్టునెలలో గత లాకమిషన్ మోడీకి ఇచ్చిన సిఫారసుల్లో దేశం మొత్తం నిరంతరంఎన్నికల ప్రక్రియలో ఉండే వ్యవస్థను ఈ ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ అధిగమిస్తుందని అయితే ఇందుకు సంబంధించి అన్ని వర్గాల అభిప్రాయసేకరణ అవసరం అవుతుందని అన్నారు. ప్రస్తుత లాప్యానెల్ జస్టిస్ రితురాజ్ అవస్థి అయితే తన నివేదికలో అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించాలని చూస్తున్నట్లు తేలింది. అయితే ఉన్నతస్థాయి కమిటీ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ కమిటీమాత్రం లోక్‌సభ, అసెంబ్లీ, జిల్లాపరిషత్, మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికలు ఏకకలంలో ఎలా నిర్వహించవచ్చో సిఫారసులు కోరుతోంది.

## సహకార బ్యాంకుల్లో రైతులకు

# రాయితీ రుణాలు



### ఇప్పటికే రైతులకు యంత్ర పరికరాలు పంపిణీ

### రైతు భరోసా ఛానల్, స్మార్ట్ టివి నిర్వహణకు మార్గదర్శకాలు: సిఎం జగన్

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయరంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందు కోసం ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టింది.రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించింది.వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన చేయూతను ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న కీలక ఆర్థిక వనరు వ్యవసాయరంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలు కావాలని ఆయన అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు.రైతు భరోసా కేంద్రాలు, అనుసంధాన బహుళ ప్రయోజనాల ద్వారా యాంత్రీకరణకు చేయూతగా నిలుస్తామన్నారు. రైతులకు యాంత్రీకరణకు సంబంధించి రైతులకు వ్యవసాయ పరికరాల కోసం కనిష్టంగా రూ.12లక్షల నుంచి రూ.15లక్షలు, గరిష్టంగా రూ.1.20 కోట్లు నుంచి రూ.1,30కోట్లను ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు.గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే, ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది. తొలిదశలో భాగంగా ఈ ఏడాది ఒక గ్రామంలో ఒక సంఘానికి మాత్రమే రాయితీపై రుణం అందించిన నేపథ్యంలో ఈ విధానాన్ని మరిన్ని సహకారం సంఘాలకు విస్తరింపచేయాలన్నారు.యంత్రిక పరికరాలను రాయతీపై పొందిన సంఘాలు,కస్టమ్ హైరింగ్ సెంటరును ఏర్పాటు చేసుకుని అక్కడి ఇతర రైతులకు ఆ పరికరాలను అద్దెకు ఇచ్చుకోవచ్చు,ఉద్యాన పంటలను సాగుచేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సిఎం జగన్ అన్నారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు. ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు.

పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు.మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులుదృష్టిపెట్టాలన్నారు.ఈ సీజన్‌లో మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు.దీని కోసం ఖర్చు ఎంతైనా పర్వాలేదన్నారు.సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలన్నారు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతాదృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు.

ఈయేడాది దాదాపు రూ.మూడు వేల కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.వ్యవసాయంలో సెంద్రీయ విధానాలను ప్రోత్సహిస్తునే, ఆధునీకంగా వచ్చిన యంత్రాలను వినియోగిస్తామన్నారు. ఇప్పటికే విడుతలవారిగా రైతులకు వ్యవ ≫2

## సామాజిక సాధికారత

# సిఎం జగన్‌తోనే సాధ్యం

### మళ్లీ అధికారం వైఎస్సార్సీదే

### బూరుగుపూడి సభలో మంత్రులు



ఆదివారం బూరుగుపూడి సామాజిక సాధికార యాత్ర సభలో పాల్గొన్న మంత్రులు తానేటి వనిత, చెల్లుబోయిన వేణుగోపాల్, జోగిరమేష్, మేరుగ నాగార్జున తదితరులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 7, (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్‌లో జగనన్న ప్రభుత్వం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు పదవులు అందించి సామాజిక సాధికారత సాధించిన ఘనత ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో బూరుగుపూడి వద్ద సామాజిక సాధికార యాత్ర సందర్భంగా రాష్ట్ర మంత్రులు బిసి సంక్షేమ శాఖమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, హోంమంత్రి తానేటి వనిత, గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రవాణా మంత్రి పినిపే ≫2

## ప్రతిపక్షం బాయ్‌కాట్‌తో

# మళ్లీ హాసీనాకే బంగ్లాదేశ్ పగ్గాలు!

**ఢాకా, జనవరి 7:** బంగ్లాదేశ్‌లో ఎన్నికలను ప్రతిపక్షాలు బాయ్‌కాట్ చేయడంతో ఐదోసారి వరుసగా షేక్ హాసీనా ప్రధానమంత్రిగా బాధ్యతలుచేపట్టనున్నారు. హాసీనా ఆధ్వర్యంలోనే మళ్లీప్రభుత్వం ఏర్పాటుకాబోతోంది. 12వ సార్వత్రిక ఎన్నికల్లో ఓటువేసిన ప్రధాని హాసీనా ప్రతిపక్షం బాయ్‌కాట్‌చేయడంపై తానేమీ లక్ష్యపెట్టనని ప్రకటించారు. బంగ్లాప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ ఎన్నికలు బహిష్కరించింది. ఎన్నికల సంఘం ప్రాథమిక అంచనాలనుచూస్తే ఓటర్లు 40శాతం మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తేలింది. పోలింగ్‌ముగిసి మొత్తం పూర్తియ్యేసరికి మరింతగా శాతంపెరుగుతుందని అధికారులు తెలిపారు. ప్రధాన ప్రతిపక్షం బిఎన్‌పి ఎన్నికలను బహిష్కరించింది. అధికార పార్టీ నిర్బంధ ఎన్నికలు నిర్వహిస్తోందని, అనేకమంది ప్రతిపక్ష నాయకులను అరెస్టులుచేయించిందని, చెపుతూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. మొత్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో హాసీనా గెలుపు ఏకపక్షంగానే కనిపిస్తోంది. బంగ్లాదేశ్‌లో ఎన్నికల అధికారులు ఏడోతేదీనుంచే లెక్కింపును ప్రారంభించారు. దేశాన్ని ఆర్థికవృద్ధి వైపు నడిపించారని హాసీనా మద్దతుదారులు పేర్కొంటున్నారు. ప్రతిపక్షం ఎన్నికలు బాయ్‌కాట్ చేయడంతో హాసీనా గెలుపు నామమాత్రమేనని తెలుస్తోంది.

## అంగన్‌వాడీల కనీసవేతనంపై

# 3 నెలల తరువాతే నిర్ణయం



### మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీల కీలక డిమాండ్ కనీసవేతనంపై ప్రభుత్వం మూడు నెలలు తరువాత నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసామని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్థిక కారణాలతోనే కనీస వేతనంపై ఇప్పటికిప్పుడు నిర్ణయం తీసుకోలేమని వారికి వివరించామన్నారు.అయితే ఇప్పటికప్పుడే అమలు చేయాలంటూ పట్టుబట్టారన్నారు. అంగన్‌వాడీల 11 డిమాండ్లులో ఇప్పటికి 10 పరిష్కరించామన్నారు. మిగిలిన ఒక్కటి పరిశీలిస్తామని చెప్పామన్నారు.వారు సందేహపడాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం జగన్ అధికారంలోకి వస్తున్నారన్నారు. ప్రభుత్వాలు అయిదేళ్లకు ఒక్కసారే ఉద్యోగుల జీతాలు పెంచుతాయన్నారు.రెండు,మూడేళ్లకు పెంచడం సాధ్యం కాదని స్పష్టం చేసారు.అంగన్‌వాడీల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని శక్తులు అంగన్‌వాడీలను రెచ్చగొడుతున్నాయన్నారు. అంగన్‌వాడీ సేవలు అత్యావసర సేవల పరిధిలోనివేనన్నారు. అందుకే ఎస్మాను ప్రయోగించామన్నారు.ఈ నెల 8నుంచి డ్యూటీల్లో చేరమన్నారు. విధులకు హాజరయ్యే వారిని అడ్డుకుంటే చర్యలు తప్పవన్నారు.

**ఎస్మాను లెక్కచేయని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆందోళన కొనసాగింపు**

అంగన్‌వాడీలను ఎస్మాపరిధిలో చేరుస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వారు ఖాతరు చేయడం లేదు. తమకు కనీసవేతనం పెంచాల్సిందేనని, అంత వరకు ఆందోళన చేస్తామని,ఎంతటి త్యాగాలకైన వెనుకంజ వేయమని స్పష్టం చేసారు.ఆదివారం రాష్ట్రమంతటా ప్రతి జిల్లాలో అంగన్‌వాడీల ఆందోళన శిబిరాలవద్ద ఎస్మా ఉత్తర్వుల నకళ్లు తగలబెట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో ఇతర కార్మిక సంఘాల మద్దతుతో గత 30 రోజులుగా అంగనవాడీ కార్యకర్తలు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, గ్రాట్యూటీసహా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ≫2

# 'తెలుగు'లోనే మాట్లాడాలి

### అంతర్జాతీయ తెలుగు మహాసభల ముగింపు సభలో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్



ఆదివారం రాజమహేంద్రవరంలో జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 7, (ప్రభాతవార్త):** తప్పనిసరిగా తెలుగులో మాట్లాడుకోవాలని, తెలుగులోనే సంతకం చేయాలని నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ సూచించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం గైట్ కళాశాల వేదికగా ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలు సందడి చేసి ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. ముఖ్య అతిధి మాట్లాడుతూ మాతృభాష తెలుగును పరిరక్షించాలంటే కేవలం మాటలకే పరిమితం కాకుండా ఈ మహాసభల తర్వాత అందరూ తమ తమ ఇళ్లల్లో తెలుగులోనే మాట్లాడుకోవడం అలవర్చుకోవాలన్నారు. బ్యాంకు ఖాతాలో సంతకం ఎలా ఉన్నా ఇక నుంచి తెలుగులోనే సంతకం చేయాలన్నారు. ప్రతీఒక్కరూ వారిభాష, సంస్కృతి పరిరక్షించుకోవాలన్నారు. పద్యం, అవధానం, కథ, నృత్యం, శిల్పం ఇలా ఎన్నో ప్రక్రియలున్న తెలుగు భాష గురించి సుందర తెలుగు అని తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి పేర్కొన్నారని లా గణేశన్ గుర్తు చేశారు. తమిళనాడులో చాలా ప్రాంతాలు తెలుగు, తమిళం భాషలు మిళితమై ఉన్నాయని, శివకాశి వంటి చోట్ల పూర్తిగా తెలుగే మాట్లాడతారని లా గణేశన్ చెప్పారు. శాంతము లేని సౌఖ్యము లేదు వంటి కృతులు తమిళనాట వినినిస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు. విదేశీ పాలనలో దెబ్బతిన్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరించుకోవాలని ఆయన అన్నారు. ఆ దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన సోదాహరణంగా వివరించారు. భారత్ అన్ని రంగాల్లో పురోగమిస్తోందని ప్రస్తుతం 5వ స్థానంలో ఉన్న భారత్ 3వ స్థానానికి చేరుతుందన్నారు. ఇందుకోసం మనశక్తి సామర్థ్యాలను వినియోగించాలని ఆయన సూచించారు.

2047 నాటకి భారత్ అద్వితీయ శక్తిగా ఎదగగలదని ఆయన ఆకాంక్షించారు. అంతర్జాతీయ 2వ తెలుగు మహాసభలు ఉవ్వెత్తున ఎగసి అశేషంగా జనం తరలివచ్చి మూడు రోజుల పాటు జరిగిన తెలుగు పండుగకు భాషాభిమానులు కవి పండితులు కళాకారులు విద్యార్థిని విద్యార్థులు నిర్వాహకులు మంత్ర ముగ్ధులయ్యారు. ≫2

# అమరావతే రాజధాని



ఆదివారం తిరువూరులో బహిరంగసభలో మాట్లాడుతున్న చంద్రబాబు

### జగన్ పాలనతో రాష్ట్రం 30 యేళ్లు వెనక్కి

### 5 కోట్ల ప్రజల కోసమే 'రా ..కదలిరా'

### తిరువూరు సభలో చంద్రబాబు నాయుడు

**అమరావతి, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మూడు నెలల తర్వాత అమరావతే రాజధానిగా ఉంటుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రం 30 యేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు.. టిడిపి పరిశ్రమలు తెస్తే జగన్ గంజాయి తెచ్చారని బాబు దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలనుకుంటున్నారని, రాష్ట్రాన్ని కాపాడుకోవటానికి అంతా సిద్ధమవ్వాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం తిరువూరులో టిడిపి-జనసేన సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన 'రా కదలిరా' కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు.. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, త్వరలో టిడిపి-జనసేన మేనిఫెస్టోను ప్రకటించనున్నామని పేర్కొన్నారు. వైఎస్సార్సీ త్వరలో క్లీన్‌బౌల్డ్ అవుతుందని, అందుకే ఆపార్టీని నేతలు వీడుతున్నారని అన్నారు. దుర్గమ్మ, గుణదల మేరీమాత కొలువైన ప్రాంతం కృష్ణాజిల్లా అని అన్నారు. యుగపురుషుడు, తెలుగువారి ఆత్మగౌరవం అన్న ఎన్టీఆర్‌పుట్టిన గడ్డ ఉమ్మడి కృష్ణాజిల్లా అని అన్నారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య పుట్టిన నేల కృష్ణా జిల్లా అన్నారు కొండపల్లి బొమ్మలు, కూచిపూడికి నిలయం ఈ కృష్ణాజిల్లా తెలుగు జిల్లాల్లో వారసత్వానికి నాంది పలికిందన్నారు.

ప్రపంచంలో తెలుగుజాతి నెంబర్‌వన్‌గా ఉండాలనేది నాఆకాంక్ష అనిఅన్నారు. ప్రపంచంలోనే రాజకీయాలను శాసించేసమయం మన వాళ్లకు వస్తుందన్నారు. గ్లోబల్ లీడర్‌లా తెలుగు వాళ్లు మారటానికినిచ్చెనలా టిడిపి ఉందన్నారు. ≫2

## టిఎంసి షాజహాన్ షేక్‌ను

# అరెస్టుచేయండి

### ఇడి అధికారులపై దాడులపట్ల గవర్నర్ ఆగ్రహం

**కోల్‌కత్తా, జనవరి 7:** ఇడిఅధికారులపై టిఎంసి నాయకులు దాడులుచేయడాన్ని రాష్ట్ర గవర్నర్ సివి ఆనంద్‌బోస్ తీవ్రంగా పరిగణించారు. ఈదాడుల్లో ప్రధాన నిందితుడు అయిన టిఎంసి నాయకుడు షాజహాన్‌షేక్‌ను తక్షణమే అరెస్టుచేయాలని, అంతేకాకుండా ఆతడికి ఉగ్రసంస్థలతో ఉన్న లింకులపై ఆరాతీయాలని ఆదేశాలు జారీచేసారు. గవర్నర్ షాజహాన్‌కు ఉగ్రసంస్థలతో లింకులున్నాయని వ్యాఖ్యలు చేయడంపై టిఎంసి వర్గాలనుంచి మరోపక్క తీవ్ర నిరసన వ్యక్తం అయింది. రాజ్‌భవన్‌నుంచి రాత్రిపొద్దుపోయాక ప్రకటన విడుదలచేసారు. పీస్‌రూమ్‌నుంచి వచ్చిన ఫిరానయదుమేరకు పోలీస్ చీఫ్‌కు గవర్నర్ ఆదేశాలు జారీచేస్తూ ముందు నిందితులను అరెస్టుచేయాలని ఆదేశాలిచ్చారు. పీస్‌రూమ్‌కు వచ్చినఫిర్యాదులో టిఎంసి నాయకుడు షాజహాన్‌షేక్‌కు కొందరురాజకీయనేతల మద్దతు ఉన్నదని, మరికొందరు పోలీస్ అధికారుల హస్తం కూడా ఉందన్న ఫిర్యాదును పురస్క ≫2

## లోక్‌సభ ఎన్నికలకు

# ప్రదేశ్ ఎన్నికల కమిటీలు

### కాంగ్రెస్‌లో ఎన్నికల జోష్ షురూ



**న్యూఢిల్లీ, జనవరి 7:** దేశంలో వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలకోసం కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఎన్నికల కమిటీలను ఏర్పాటు చేసింది. వాటిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, కేరళ, ఛత్తీస్‌ఘర్, హిమాచల్‌ప్రదేశ్ మరికొన్ని ఈశాన్య రాష్ట్రాల్లో వీటిని ఏర్పాటుచేసారు. అలాగే ఈ రాష్ట్రాల్లో రాజకీయ వ్యవహారాల కమిటీలను కూడా ఏర్పాటుచేసారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఎన్నికలు జరుగుతున్నందున రాష్ట్రాల్లోప్రదేశ్ ఎన్నికల కమిటీలనియామకాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. నాగాలాండ్, మణిపూర్, త్రిపురరాష్ట్రాల్లో ముందు ఏర్పాటవుతున్నాయి. ఇక మధ్యప్రదేశ్‌లో అయితే రాజకీయ వ్యవహారాల కమిటీ తక్షణమే ఏర్పాటుచేయాలనిసూచించారు.

రాజస్థాన్ పిసిసి చీఫ్ గోవింగ్ సింగ్ దోతాస్రా ఎన్నికలకమిటీ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. మాజీ సిఎం అశోక్‌గెహ్లోత్; మాజీ కేంద్రమంత్రులు సచిన్‌పైలట్, జితేంద్రసింగ్‌లుసభ్యులుగా ఉన్నారు. మహేంద్రజీత్‌షింగ్ మాలవీయ, మోహన్‌ప్రకాస్, సిపిజోషి, హరీష్‌చౌదరి, రామ్‌లాల్‌జాట్, ప్రమోద్ జైన్ భయ్యా, ప్రతాప్‌సింగ్ ఖచరియావాస్, మమతా భూపేష్, భజన్‌లాల్ జాతవ్, మురారి లాల్ మీనా, అశోక్ చాంద్నా, నీరజ్ డాంగి, జుబైర్ ఖాన్, ధీరజ్ గుర్జార్,రాజ్‌కుమార్‌శరన్మ, రోహిత్ బోహ్రా, ఇంద్రా మీనా, దంగర్ ≫2



అహ్మదాబాద్‌లో ఆదివారం అంతర్జాతీయ పతంగుల పండుగను ప్రారంభిస్తున్న గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్

# 'తెలుగు'లోనే మాట్లాడాలి

≫శ్రీ రాజరాజ నరేంద్ర, నన్నయ, నారాయణ భట్టు మూడు వేదదికలు ఏర్పాటు చేసి నిర్వహించిన ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కవితా పఠనం, వివిధ సాహితీ ప్రక్రియలపై సదస్సులు ఆకట్టుకున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి తెలుగు వారు ఈ సభలకు హాజరయ్యారు. చివరిరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీ రాజరాజ నరేంద్ర వేదదిక అలరించింది. వివిధ స్కూల్స్ విద్యార్థులు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. మధ్యాహ్నం ప్రారంభమైన ముగింపు సభకు నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, యు దుర్గాప్రసాదరావు, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్, విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ స్వాగతం పలికి నిర్వహించిన ఈ సభకు చైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ చైతన్యరాజు అధ్యక్షత వహించారు. ఎపి ఎలక్ట్రానిక్ మీడియాసలహాదారు, సినీ నటుడు ఆలీ, మంత్రి మేరుగ నాగార్జున, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీ ఇల్లా వెంకటేశ్వరరావు, రెబల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, బిజెపి పూర్వ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కలికివాయి సుజాతరావు, సినీ గేయరచయిత జొన్నవిత్తల రామలింగేశ్వరరావు, నన్నయ యూనివర్సిటీ విసి ఆచార్య కె పద్మరాజు, తదితరులు అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తెలుగు మహాసభలను ఇంతటి ఘనంగా నిర్వహిస్తూ ఒకే వేదికపైకి మహామహులను తీసుకువచ్చి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల ఛైర్మన్ చైతన్యరాజులను ప్రసంసించారు. ఈ సందర్భంగా నటుడు ఆలీ, వేదాంతం రాధేశ్యాం శర్మ, ఉప్పలపాటి శ్యామలా దేవి, ఎన్ఆర్ఐ ప్రేమ్ స్వరూప్‌లకు నాగాలాండ్ గవర్నర్‌లా గణేశన్ చేతులమీదుగా పూర్ణకుంభ పుంస్కారాలు అందజేశారు. విజయడైరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, విహెచ్‌పి నాయకులి తటవర్తి కృష్ణమూర్తి, శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ అధినేత రావిపాటి మదన గోపాలస్వామి, అలాగే డాక్టర్ అనసూరి పద్మలత, డాక్టర్ శ్రీనివాస్ దంపతులకు కృతజ్ఞతాంజలి సత్కారాలు చేశారు.

**డాక్టర్ చైతన్యరాజుకు 'అభినవ రాజరాజ నరేంద్ర" బిరుదుతో సత్కారం**

డాక్టర్ చైతన్య రాజును గజమాలతో, భారీ ప్రశంసా పత్రంతో నాగాలాండ్ గవర్నర్‌లా గణేశన్ చేతుల మీదుగా అభినవ రాజరాజ నరేంద్ర బిరుదుతో డాక్టర్ గజల్ శ్రీనివాస్ సత్కరించారు. రవివర్మ, శశివర్మ, మంతెన కేశవరాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, ఆంధ్రసారస్వత పరిషత్ ముఖ్య సలహాదారు కె. రామ్‌ప్రసాద్, తెలుగు మహాసభల సమన్వయ కర్త సునంద రమేష్, శతావధాని కడిమెళ్ళ వరప్రసాద్, ధవేజీ, కోట్ల కనకేశ్వరరావు, అప్సస్మ అధ్యక్షుడు సుంకవల్లి మురళి, సుమేధ రాజు, ఆకుల ప్రకాష్, బర్ల సత్యనారాయణ, తీగల రాజా, నటుడు గౌతమ్ రాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ రుణాలు

≫సాయ పనిముట్లను అందించామన్నారు, యంత్రాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. పనిముట్ల కోసం సహకార సంఘాల ద్వారా రుణాలు అందిస్తామన్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు చేపడుతున్న క్రమంలో సాగుపద్ధతులకు సంబంధించి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వ్యవసాయ పరికరాల కొనుగోలు కోసం రైతులకు ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా అవసరమైన రాయితీ రుణాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ఈ రైతు ప్రయోజిత సదుపాయంపై జగన్ అధికారులకు మరి కొన్ని మార్గదర్శకాలను జారీ చేసారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఆయా వ్యవసాయ ఉపకరణ పనిముట్లును సహకార సంఘాల ద్వారా రైతులకు అందుబాటులోకి వస్తాయనే అంశంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. గత ప్రభుత్వాలు వ్యవసాయ పనిముట్లుకు సంబంధించి ఎటువంటి విధానాలు అవలంభించాయో, ఇప్పుడు మనం ఎలాంటి వెసులుబాటు కల్పించామో రైతులకు తెలియవలసి ఉందన్నారు. పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణం ఎలా ఉంటుందని తెలియజెప్పే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. వీటన్నింటి మీద నిరంతరం సమాచారం ఇచ్చే కార్యక్రమం ఈ చానెల్ అన్నారు. ఇది కాక రైతులకు ప్రత్యేకంగా సందేహాలు తలెత్తిన సందర్భంలో అందుకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు వీలుగా 155251 టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రైతు భరోసా కేంద్రాల్లోనే రైతులు ఏవైనా సందేహాలుంటే మన సైంటిస్ట్‌లతో ఇంటరాక్టివ్ పద్ధతిలో కూడా సందేహాలు తీర్చడానికి ఒక వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయాల్సిందిగా వ్యవసాయశాఖా మంత్రికి, వ్యవసాయశాఖ కార్యదర్శికి సూచించినట్లు తెలిపారు. సహకారరంగం ద్వారా యంత్ర పరికరాలు అందిస్తామన్నారు. ఇవన్నీ కూడా రాబోయే రోజుల్లో ఆర్బీకె కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా, ఇంకా ఎక్కువగా ఉపయోగపడే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. రైతుభరోసా కేంద్రాలు, బహుళార్ధక కేంద్రాలకు సంబంధించి, వ్యవసాయంలో సాగు అవసరాలు, పంటకోత, నూర్పిడి తదితరంశాలకు సంబంధించి సిఎం జగన్ అధికారులకు కొన్ని మౌలికాదేశాలు జారీ చేసారు. తాజాగా అమలులోకి తీసుకుని వచ్చిన రైతుభరోసా ఛానల్, స్మార్ట్‌టీవి వ్యవస్థ, రబీ, ఖరీఫ్‌లకు సంబంధించి ప్రభుత్వం తాజాగా చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి అధికారులకు సిఎం జగన్ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసారు. మనం చేపడుతున్న ప్రతి కార్యక్రమం కార్యచరణలో ప్రయోజనకరమైన ఫలితాలు సాధించాలన్నారు. అందువలన క్షేత్రస్థాయి నుంచి ఆయా కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ ఉండాలన్నారు. వ్యవసాయ సహాయకులు, విస్తరణాధికారులు, వ్యవసాయాధికారులు ఈ అంశంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు ఇందుకు సంబందించి అప్డేట్ సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ఆర్ధిక వ్యవస్థలో ముఖ్యమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రైతులకు దేశ చరిత్రలో ఎన్నడులేని రీతిలో అనేక ప్రోత్సహకాలను, పథకాలను, సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు స్పష్టం చేసారు. వ్యవసాయాన్ని రైతులకు అత్యంత లాభసాటి మార్చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు, వ్యవసాయఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 40శాతం రాయితీలపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందిదన్నారు. వ్యవసాయ పనిముట్లు విలువలో 10శాతం నిధులను ఆయా సహకార సంఘాలు సమకూర్చుకుంటే, బ్యాంకులు 50శాతం రుణాన్ని అందజేస్తాయన్నారు., మిగిలిన 40శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సహాకార బ్యాంకు ఆర్ధిక సహాకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే వెసులుబాటు కల్పించామన్నారు.. ఈ సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను రైతులకు వివరించే బాధ్యతలను క్షేత్రస్థాయి నుంచి అధికారులు బాధ్యతగా స్వీకరించాలన్నారు,

# ప్రదేశ్ ఎన్నికల కమిటీలు

≫ రామ్ గేదర్; శిమ్లాదేవినాయక్, లలిత్ యాదవ్‌లు కూడా రాజస్థాన్ కమిటీలో ఉన్నారు. ఇక యూత్‌కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు, సేవాదళ్ ఛీఫ్ ఆర్గనైజర్; ప్రదేశహ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కూడా సభ్యులుగా ఉంటారు. కేరళ ఎన్నికల కమిటీకి కె.సుధాకరణను నియమించారు. వారితోపాటు ఎకె ఆంటోని, కెసి వేణుగోపాల్, రమేష్ చెన్నితలా, వాయలార్‌రవి, విడి సతీశన్, కె.సరేష్, శశిథరూర్, ముళ్లపల్లి రామచంద్రన్ తదితరులు ఉంటారు. ఇక హిమాచల్‌ప్రదేశ్‌పరంగా చూస్తే పిసిసి చీఫ్‌ప్రతిభాసింగ్ ఛైర్మన్‌గాను, ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు, డిప్యూటీ ముకేష్ అగ్నిహోత్రి, సీనియర్‌నాయకులు ఆనంద్‌శర్మ, విప్లోవ్ ఠాకూర్, ఆశాకుమారి, రామ్‌లాల్ ఠాకూర్, ఠాకూర్‌కౌల్‌సింగ్, ధనిరామ్ శాండిల్, చందర్ కుమార్ వంటివారున్నారు. ఇక మధ్యప్రదేశ్‌కు జితుపట్వారి ఛీఫ్‌గాను, దిగ్విజయ్‌సింగ్, వివేక్‌ఠంకా, సురేష్ పచౌరి, కాంతిలాల్ భూరియా, మాజీ సీఎం కమల్‌నాథ్‌లు సభ్యులుగా ఉంటారు. మధ్యప్రదేశ్ రాజకీయ వనయవహారాల కమిటీకి జితేందర్‌సింగ్ ఇన్‌ఛార్జిగా ఉంటారు. ఛత్తీస్‌ఘర్‌కు పిసిసిచీఫ్ దీపక్‌రాజ్ బైజ్‌నున నియమించారు. భూపేష్‌భాగెల్, మాజీ డిప్యూటీ టిఎస్ సింగ్‌దేవ్‌లు సభునయలుగా ఉంటారు. మణిపూర్‌లో మేఘ చంద్ర సింగ్‌ను ఎన్నికల కమిటీకి నియమిస్తారు. ముఖ్యమంత్రి ఇబోబిసింగ్, మాజీ డిప్యూటీ గైకాంగంమ్‌లు సభ్యులుగా ఉంటారు. నాగాలాండ్‌కు సుపాంగ్‌మరెనెన్ జమిర్‌ను నియమించయారు. ఆశీశ్‌కుమార్‌సాహా, త్రిపుర ఎన్నికల కమిటీ చీఫ్‌గా వ్యవహరిస్తారు.



ఆదివారం బూరుగుపూడి సామాజిక సాధికార యాత్రకు అసంఖ్యాకంగా హాజరైన జనసందోహం

# సిఎం జగన్‌తోనే సాధ్యం

≫ విశ్వరూప్, బాపట్ల ఎంపి నందిగం సురేష్, సినీనటుడు ఆలీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు. రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 తర్వాత స్వర్ణ యుగంగా పాలన సాగుతుందని అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రాజకీయంగా ఆర్థికంగా చేయూతనిచ్చిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల్లో నూరుశాతం హామీలు అమలు చేసిన ఘనత వైఎస్ఆర్‌సిపి పార్టీదేనన్నారు. దీనికి తోడు వెనుకబడిన వర్గాలను చట్ట సభలకు పంపించిన ఘనత కూడా జగనన్న ప్రభుత్వందేనని అన్నారు. హోంశాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయానికి పెద్దపీట వేసి నేరాలను అదుపులోకి తీసుకువచ్చి మహిళల కోసం నూతన చట్టాలను ఆవిష్కరించిన ప్రభుత్వం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అన్నారు. బాపట్ల ఎంపి నందిగం సురేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ భూస్థాపితం కాబోతున్నాయని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని మరికొద్ది రోజుల్లో జరగబోయే ఎన్నికల ద్వారా తిరిగి జగన్ మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమం సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు తిరిగి కొనసాగాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరిగి ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు చిరకాల కోరిక అయిన సీతానగరం రాజమహేంద్రవరం రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మిస్తున్నామని గత పాలకులు నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తే 1100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు, మరో పదకొండు వందల కోట్లకు పైగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా 91 కోట్ల రూపాయలతో తొర్రిగడ్డ రివర్స్ పంపించి నిర్మిస్తున్నామని, 215 కోట్ల రూపాయలతో అందిస్తున్నామని మన ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి ఎన్నడూ జరగలేదని అన్నారు. తాము తమ కుటుంబం కేవలం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పూర్తి స్థాయిలో పని చేస్తున్నామని స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన రావు పేరును చిరస్థాయిగా నిలిచిపోయే కార్యక్రమాలు మాత్రమే తాము చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పాలకమండలి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, నియోజకవర్గ వ్యాప్తంగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# షాజహాన్ షేక్‌ను అరెస్టుచేయండి

≫ రించుకుని తక్షణమే అరెస్టుచేసి విచారణ చేయాలని ఆదేశాలు జారీచేసారు. షాజహాన్‌షేక్ బహుశా సరిహద్దులుదాటిపోయి ఉంటాడని, ఉగ్రవాదులతో సంబంధాలుకూడా ఉండి ఉండ వచ్చని తక్షణమే విచారణచేయాలని కోరారు. గవర్నర్ ప్రకటనపై టిఎంసి ప్రతినిధి కునాల్‌ఘోష్ స్పందించారు. గవర్నర్ వ్యాఖ్యలకు ఆధారాలు లేవని రాజ్యాంగంప్రకారం గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి చర్యలు చేపట్టాల్సి ఉంటుందని, ఎలాంటి సమగ్ర ఆధారాలు, సాక్ష్యం లేకుండా గవర్నర్ ఇలాంటి వ్యాఖ్యలుచేయడం ఏమిటని, రాష్ట్రప్రభుత్వానికి సమాంతరప్రభుత్వం నడుపుతున్నారని ఆరోపించారు. ఇడి అధికారులపై దాడి కేసుకు సంబంధించి బెంగాల్‌లో టిఎంసి నాయకులు, కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. రేషన్‌పంపిణీ కుంభకోణంలో వారు చేసిన దాడులకు సంబంధించి ఈ ఫిర్యాదునమోదయింది. నిర్బంధంగా చొరబడటం, దౌర్జన్యం, దొంగతనం వంటి అభియోగాలనమోదుచేసారు. అలాగే ఈడీ అధికారులు కూడా షాజహాన్‌పై లుకౌట్ నోటీసులు ఝారీచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 08-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
ద్వాదశి రా.12.00, అనూరాధ రా.10.02
వ.రా.3.26-4.59,దు.మ.12.43-1.28
2) మ.2.57-3.42, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** పట్టుదలతో కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. నూతన వాహన యోగం.

**మిథునం :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. వస్తు కొనుగోలు.

**కర్కాటకం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం :** రుణ బాధలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు

**కన్య :** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ఆస్తి వివాదాలు తీరుతాయి.

**తుల :** విద్యార్థులు నూతన విద్యావకాశాలు పొందుతారు. ఆర్థికపరంగా బాగుంటుంది.

**వృశ్చికం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం బాగుంటుంది.

**ధనుస్సు :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. దైవదర్శనం.

**మకరం :** విలువైన, వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కుంభం :** చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 3 నెలల తరువాతే నిర్ణయం

≫ ఆందోళన చేస్తున్నారు. వారి ఆందోళన నేపథ్యంలో వారితో నాలుగు ధపాలు చర్చలు జరిపింది. సమస్యలు పూర్తి పరిష్కరించేంత వరకు తాము ఆందోళన ఆపే పనిలేదని అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో ఆందోళనను తీవ్రతరం చేసారు. వారిని ప్రభుత్వం ఈ నెల 5వరకు విధులుల్లో చేరాలని గడువునిస్తూ నోటీసులు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు నోటీసులు అందుకున్నారు. వారి డిమాండ్లన్నింటిని దాదాపుగా ప్రభుత్వం పరిష్కరించిందని, వేతం పెంపు అంశంపై సంక్రాంతి తరువాత ప్రభుత్వం మరో పర్యాయం చర్చలు జరుపుతుందని ప్రభుత్వం వెల్లడించింది. అంగన్‌వాడిలకు సమ్మె కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను నోటీసుల్లో వివరించింది. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని రీతిలో వారికి సదుపాయాలు, ప్రయోజనాలు కల్పించినా సమ్మె పేరిట పేద వర్గాలకు ఇబ్బంది కలిగించడం సరికాదని స్పష్టం చేసింది.

# అమరావతే రాజధాని

≫ 25 ఏళ్లకు ముందు తాను తెచ్చిన ఐటీ పిల్లలకు ఆయుధంగా మారిందన్నారు. మరోవైపు అమరావతి వెలవెల పోవటానికి కారణం జగన్ రివర్స్ పాలన అని అన్నారు. రాష్ట్రాన్ని 30 ఏళ్ల వెనక్కితీసుకెళ్లారన్నారు.. రాష్ట్రాన్ని కాపాడుకోవటం కోసం రా..కదలిరా.. కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇది మాకోసంకాదు. 5కోట్ల ప్రజల కోసం పిలుపునిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

**జగన్ ప్రభుత్వాన్ని బ్లాక్‌లిస్టులో పెట్టిన కాంట్రాక్టర్లు:**

డయాఫ్రంవాల్ ఎక్కడ ఉందో ఆ మంత్రికి తెలియదని, కాఫర్‌డ్యాం మధ్యలో నీళ్ల వదిలిపెడుతున్నారన్నారు. గైడ్‌బండ్ కుంగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.. పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని అన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తయి ఉంటే ఈ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందిచేవాళ్లని అన్నారు.. ప్రాజెక్టుల్లోకాదు కనీసం కాలువల్లో పూడిక కూడ తీయలేక పోయారన్నారు. కాంట్రాక్టర్ పనిచేయక పోతే ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెడుతుందని, కానీ నేడు కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెడుతున్నారని తెలిపారు.

**చింతలపూడి ఎత్తిపోతలను పూర్తిచేసే బాధ్యత మాది:**

చింతలపూడి ఎత్తిపోతలను పూర్తిచేస్తే 36వేల ఎకరాలకు నీళ్ల వచ్చేవని, రూ,4,900 కోట్లతో ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తే కృష్ణాజిల్లాల్లో నందిగామ, మైలవరం, నూజివీడు, జగ్గయ్యపేటలకు నీళ్ల తీసుకుపోవచ్చన్నారు.. రూ,3,400 కోట్లు ఖర్చుపెట్టామని, ఈ ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత మేం తీసుకుంటామన్నారు. సాగునీరు రావాలన్నా, రైతు జీవితం బాగుకావాలన్నా టిడిపి-జనసేన ప్రభుత్వం రావాలన్నారు.

**మన రాజధాని అమరావతి:**

అమరావతి రాజధానిని నిర్వీర్యంచేశారని, సాక్షాత్తూ ప్రధానమంత్రి మోడీ వచ్చి రాజధానికి ఫౌండేషన్ వేశారన్నారు.. ఎన్నికలకుముందు రాజధాని ఇక్కడే ఉంటుందని జగన్‌చెప్పారని, కానీ ఇపుడు నమ్మక ద్రోహం చేశారన్నారు.

రాజధానికి ఎక్కువ ఖర్చు, ముంపునకు గురి అవుతుంది.. అంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు.. రాజధానివస్తే మరో సైబరా బాద్ అయిఉండేదన్నారు. 5 యేళ్ల రాజధాని లేకుండా చేసిన సిఎం జగన్ అని పేర్కొన్నారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలుచేసి వైజాగ్‌వెళ్లిపోతానంటే ఎక్కడికి వెళ్లటా నికి వీల్లేదని కోర్టు మొట్టికాయలు వేసిందన్నారు.. రూ.500కోట్ల ప్రజా ధనంతో రుషికొండకు బోడి గుండు కొట్టారని, మళ్లీ రాజధాని అమరావతిగానే ఉంటుందన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ.. కార్యక్రమంతో సూపర్‌సిక్స్‌ను తీసుకొస్తున్నామని తెలిపారు. డ్వాక్రాసంఘాలను టిడిపి పెట్టిందని, మహిళలకు అనేక పథకాలను అమలుచేయటం జరిగిందన్నారు. 'మహాలక్ష్మి'ద్వారా నెలకు రూ.1500 ఎంతమంది మహిళలు ఉంటే అందరికీ ఇచ్చే బాధ్యతమాదని, 'తల్లికివందనం' కింద పిల్లలందరికీ రూ.15వేలుచొప్పున ఇస్తామన్నారు. ఏడాదికి 3 సిలెండర్లు, ఆర్టీసీ బసుస్సుల్లో మహిళలు ఎక్కడికి పోవాలన్నా ఉచితరవాణా కల్పిస్తామన్నారు.. 5ఏళ్లల్లో ప్రభుత్వంలోగానీ, ప్రైవేటులోగానీ 20 లక్షల ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాది.. అని అన్నారు. ఎక్కడ ఉంటే అక్కడే పనిచేసే విధంగా వర్క్‌ఫ్రం తీసుకొస్తామన్నారు. మీకు ఉద్యోగం వచ్చే వరకు రూ.3వేలు ఇస్తామని, 'అన్నదాత' కింద రైతులకు రూ.20వేలు ఏడాదికి ఇచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:07/01/24

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:220 | DAY - KUIL SERIES Dr No:220 |
| 1st Prize Rs.100000/- 912647 | 1st Prize Rs.100000/- 123881 |
| 2nd Prize Rs.7000/- 37621 | 2nd Prize Rs.7000/- 57641 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12428 14334 24482 29848 45566 | 00674 11959 30355 36493 37635 |
| 76052 76061 79327 85280 95878 | 51866 68043 68451 73814 81585 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1901 2036 4390 5441 6396 6856 8218 | 0394 0539 0970 3206 3331 6754 7542 |
| 8231 9725 9778 | 7576 8001 9831 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0174 1304 1817 2308 3028 3551 3806 | 1856 2261 2607 3571 3671 3905 4978 |
| 5797 8121 8358 | 6162 6553 8429 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1859 3037 4600 6491 8224 9534 | 0146 0942 2421 3628 5171 7157 8765 |
| 0037 1898 3112 4700 6498 8299 9718 | 0161 0999 2443 3636 5443 7361 8791 |
| 0114 2033 3139 4818 6750 8594 9754 | 0249 1046 2498 3680 5586 7379 9066 |
| 0365 2096 3170 4936 6757 8761 9793 | 0285 1047 2639 4271 5650 7529 9089 |
| 0462 2263 3334 5247 6779 8787 9798 | 0461 1179 2737 4303 5659 7621 9258 |
| 0497 2272 3553 5363 6947 8854 9827 | 0475 1200 2754 4337 6029 8065 9276 |
| 0562 2418 3581 5614 7177 9171 9833 | 0493 1353 2951 4381 6051 8099 9346 |
| 0618 2471 3951 5622 7500 9237 9860 | 0513 1608 3047 4402 6057 8128 9415 |
| 0806 2591 3995 5967 7577 9277 9896 | 0537 1644 3132 4405 6253 8173 9528 |
| 0860 2707 4000 5990 7644 9350 9920 | 0654 1668 3249 4505 6363 8265 9863 |
| 0911 2720 4070 6053 7704 9362 | 0685 1732 3296 4745 6554 8314 |
| 0962 2775 4164 6155 7825 9385 | 0701 1774 3298 4805 6579 8434 |
| 1214 2795 4308 6366 8004 9421 | 0773 1792 3504 4831 6638 8522 |
| 1291 2960 4532 6394 8010 9507 | 0802 2005 3514 4843 6706 8620 |
| 1301 3033 4541 6404 8140 9522 | 0926 2278 3601 4888 6953 8668 |

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:07/01/24

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:220 | DAY - DEAR SERIES Dr No:220 |
| 1st Prize Rs.100000/- 473571 | 1st Prize Rs.100000/- 537960 |
| 2nd Prize Rs.7000/- 45852 | 2nd Prize Rs.7000/- 33835 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15451 20480 30043 38439 42297 | 13627 21144 30166 38023 49033 |
| 52809 65465 69845 85639 95256 | 50973 73381 83664 86376 93856 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1766 1792 2007 2390 3790 5157 5321 | 1886 5098 5808 6008 6009 6526 7161 |
| 6665 7638 8353 | 7274 8357 8804 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3480 3688 4005 4083 6266 7159 7793 | 0427 2763 3054 4622 4856 6167 6580 |
| 9037 9372 9617 | 8447 8549 8947 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1243 3101 4580 6362 8406 9335 | 0107 1739 2765 4628 6207 7804 8944 |
| 0086 1246 3202 4629 6495 8528 9375 | 0252 1771 2778 4689 6237 7855 8952 |
| 0224 1370 3383 4641 6598 8597 9393 | 0334 1791 2868 4699 6313 7933 8989 |
| 0281 1385 3605 4667 6605 8643 9399 | 0354 1796 2903 4853 6420 8042 9230 |
| 0328 1445 3644 4758 7085 8743 9457 | 0363 2037 2952 5041 6504 8153 9258 |
| 0380 1459 3745 4767 7423 8745 9745 | 0419 2234 3064 5094 6518 8183 9285 |
| 0567 1526 3785 4928 7451 8809 9799 | 0667 2281 3171 5393 6647 8189 9308 |
| 0883 1976 3912 5291 7684 8881 9832 | 0832 2295 3448 5403 6899 8388 9458 |
| 0930 2246 3970 5708 7705 8964 9943 | 1110 2335 3606 5535 7120 8394 9701 |
| 0944 2267 4094 5928 7764 9113 9990 | 1118 2338 3678 5670 7160 8502 9802 |
| 0970 2719 4102 6205 7834 9127 | 1128 2347 3891 5708 7232 8711 |
| 1119 2779 4127 6225 8076 9142 | 1380 2378 3960 5753 7243 8800 |
| 1137 2865 4496 6242 8152 9241 | 1389 2469 4019 5936 7553 8806 |
| 1143 2874 4532 6279 8156 9296 | 1556 2565 4161 6084 7603 8819 |
| 1156 2997 4564 6300 8195 9312 | 1706 2687 4435 6114 7613 8861 |

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:07/01/24

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:220 | DAY - VAIRAM SERIES Dr No:79 |
| 1st Prize Rs.100000/- 213173 | 1st Prize Rs.50000/- 768339 |
| 2nd Prize Rs.7000/- 18161 | 2nd Prize Rs.7000/- 34136 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05661 08919 20735 32668 41570 | 14937 26485 38994 43652 48962 |
| 43296 55591 63522 67284 94501 | 51658 59572 71934 91916 96890 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0010 0535 1541 1709 3391 3979 4162 | 0250 6646 6761 6939 8169 8734 9157 |
| 7958 9096 9823 | 9404 9650 9788 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0100 0623 2192 2474 4193 4562 6618 | 1955 2290 2751 4093 4784 4802 6103 |
| 7479 7686 9913 | 6200 7783 9721 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1763 3355 5437 6401 7639 9062 | 0272 1139 2167 3565 5225 6732 9285 |
| 0131 1784 3590 5522 6409 7668 9198 | 0301 1156 2356 3575 5341 6916 9355 |
| 0188 1821 3750 5606 6480 7895 9269 | 0391 1256 2357 3587 5578 7047 9412 |
| 0513 1956 3782 5649 6517 7913 9273 | 0392 1274 2485 3596 5630 7065 9413 |
| 0600 2027 3911 5733 6538 7919 9312 | 0412 1280 2577 3632 5702 7135 9440 |
| 0621 2031 4091 5859 6591 7995 9358 | 0458 1357 2601 3911 5745 7504 9494 |
| 0812 2077 4279 5894 6651 8019 9608 | 0461 1618 2733 4025 6024 7930 9779 |
| 0958 2728 4369 5988 6657 8042 9691 | 0475 1679 2884 4337 6028 8150 9855 |
| 1020 2741 4376 5992 6667 8303 9866 | 0483 1823 3008 4381 6283 8224 9869 |
| 1049 2799 4991 6031 6692 8363 9968 | 0540 1936 3078 4383 6331 8289 9885 |
| 1158 3073 5025 6181 6736 8518 | 0628 1953 3093 4517 6363 8560 |
| 1355 3152 5054 6264 6748 8563 | 0824 1972 3230 4605 6419 8567 |
| 1556 3160 5091 6329 6963 8771 | 0830 2018 3235 4616 6559 8579 |
| 1734 3184 5178 6335 7082 8787 | 0864 2023 3304 5175 6580 8877 |
| 1760 3327 5277 6393 7216 8906 | 1133 2138 3477 5217 6653 9218 |

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:07/01/24

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:220 | DAY - MANI SERIES Dr No:79 |
| 1st Prize Rs.50000/- 329136 | 1st Prize Rs.50000/- 843187 |
| 2nd Prize Rs.7000/- 74152 | 2nd Prize Rs.7000/- 17220 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 24316 27848 30322 32789 36969 | 04599 13775 17611 30768 64972 |
| 38953 45469 63471 87354 93706 | 74658 79715 82073 89152 90347 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0138 0513 0806 2967 3017 3106 3953 | 0809 3389 5024 6489 7387 7555 7992 |
| 4568 5613 8501 | 8319 8465 9699 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1462 2130 2465 3242 4528 6404 6806 | 0172 0824 1360 1774 2928 3922 4566 |
| 7291 7323 7654 | 6115 6621 7715 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0074 1885 3695 5232 6158 7843 8919 | 0088 1967 3743 4898 6168 7393 8992 |
| 0136 1887 3847 5393 6192 7936 9128 | 0119 2039 3745 5007 6335 7400 9018 |
| 0508 2167 3976 5443 6255 8083 9230 | 0644 2196 3886 5044 6483 7463 9091 |
| 0528 2254 4123 5498 6300 8144 9396 | 0717 2242 3966 5165 6521 7508 9239 |
| 0595 2419 4137 5545 6342 8306 9652 | 0842 2297 4133 5243 6541 7767 9361 |
| 0826 2466 4196 5744 6464 8354 9669 | 0900 2360 4162 5268 6579 7991 9572 |
| 1157 2504 4219 5792 6493 8577 9757 | 1063 2605 4242 5382 6634 8199 9788 |
| 1274 2557 4222 5852 6556 8599 9765 | 1236 2667 4246 5565 6827 8208 9860 |
| 1345 2681 4255 5877 6861 8615 9912 | 1349 2774 4274 5572 6845 8273 9863 |
| 1402 2709 4631 5897 7056 8707 9983 | 1385 3080 4297 5595 6951 8467 9922 |
| 1405 2835 4662 5930 7367 8737 | 1615 3135 4409 5811 7052 8605 |
| 1620 3166 4775 5943 7539 8771 | 1799 3173 4438 5818 7191 8737 |
| 1647 3316 4933 6029 7628 8788 | 1805 3204 4669 5998 7248 8863 |
| 1697 3322 4999 6065 7645 8806 | 1844 3705 4740 6004 7301 8940 |
| 1859 3613 5210 6151 7691 8819 | 1893 3740 4775 6096 7375 8984 |

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:07/01/24

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:220 | DAY - VISHNU SERIES Dr No:220 |
| 1st Prize Rs.50000/- 658792 | 1st Prize Rs.50000/- 752177 |
| 2nd Prize Rs.7000/- 54244 | 2nd Prize Rs.7000/- 32900 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22900 33939 56694 85865 86640 | 03533 07240 26035 32169 33325 |
| 89218 93227 93254 95581 96286 | 56303 64566 67146 91412 97047 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0085 0625 1644 2129 2611 3958 4824 | 1382 1607 2541 3163 3546 4449 6041 |
| 6588 7418 9324 | 8085 8668 8733 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0353 0458 1187 1235 4062 5909 6145 | 0799 0835 3256 4478 5203 5564 6731 |
| 6492 8567 9431 | 8882 9174 9328 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1166 2764 4127 4751 6701 8577 | 0078 1306 3575 5033 6459 7579 8909 |
| 0203 1190 2777 4153 5038 7010 8591 | 0154 1574 3591 5164 6573 7613 9063 |
| 0334 1342 2956 4199 5057 7195 8794 | 0167 1596 3593 5306 6703 7639 9318 |
| 0364 1345 3051 4241 5113 7257 9052 | 0251 1795 3760 5353 6821 7910 9371 |
| 0379 1346 3262 4257 5398 7297 9064 | 0312 1824 3879 5464 6864 8127 9399 |
| 0397 1411 3359 4320 5421 7441 9433 | 0475 1881 3882 5498 6944 8133 9606 |
| 0454 1688 3530 4361 5444 7516 9580 | 0507 1908 3973 5557 6966 8189 9649 |
| 0516 1715 3614 4367 5501 7682 9800 | 0519 2069 4168 5686 6979 8301 9709 |
| 0553 1740 3827 4409 5641 7730 9827 | 0594 2190 4238 5738 7070 8303 9827 |
| 0663 2109 3848 4624 5645 8111 9928 | 0816 2519 4339 5928 7078 8389 9857 |
| 0982 2122 3876 4625 5681 8192 | 0884 2860 4479 5958 7286 8480 |
| 1003 2189 3904 4684 5841 8251 | 1060 3019 4554 6140 7295 8499 |
| 1019 2288 3951 4722 5847 8420 | 1205 3051 4638 6182 7321 8591 |
| 1082 2300 3976 4734 5900 8431 | 1226 3077 4646 6393 7497 8614 |
| 1140 2498 4107 4742 6065 8445 | 1243 3327 4899 6447 7522 8763 |

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:07/01/24

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:220 | DAY - LION SERIES Dr No:79 |
| 1st Prize Rs.50000/- 169613 | 1st Prize Rs.50000/- 824165 |
| 2nd Prize Rs.7000/- 71642 | 2nd Prize Rs.7000/- 35961 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14487 14968 25893 36924 47849 | 13471 24391 35549 46782 57463 |
| 58628 69128 71311 82562 93526 | 68668 79605 79811 81414 92930 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3139 5040 5104 5622 6018 6759 6950 | 0598 1756 1980 4177 4273 4947 5330 |
| 7176 9197 9820 | 5690 8036 8916 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0353 0568 1548 2769 4137 5580 6159 | 0434 0456 1722 2937 5894 6082 6308 |
| 6792 8325 8842 | 7629 8502 8516 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1363 3024 4585 5699 7474 8840 | 0060 1666 2982 4597 6184 7592 8571 |
| 0140 1634 3254 4616 5833 7551 8926 | 0171 1745 3037 4708 6237 7667 8674 |
| 0218 1661 3409 4705 5942 7612 8947 | 0194 1751 3181 4772 6275 7685 8981 |
| 0359 1728 3646 4922 5950 7617 9289 | 0325 1976 3267 4886 6302 7686 9070 |
| 0720 2017 3656 5039 6248 7714 9399 | 0335 2078 3590 4955 6426 7687 9120 |
| 0756 2109 3697 5089 6398 7734 9404 | 0396 2351 3683 5035 6500 7741 9308 |
| 0815 2158 3860 5216 6479 7787 9627 | 0405 2358 3806 5195 6642 7743 9489 |
| 1015 2250 4135 5259 6620 8026 9715 | 0467 2363 3875 5242 6873 7780 9712 |
| 1024 2433 4213 5260 6897 8052 9716 | 0547 2414 3997 5453 6977 7887 9713 |
| 1055 2471 4244 5294 7102 8226 9973 | 0730 2551 4096 5507 7006 8100 9765 |
| 1155 2514 4282 5407 7120 8243 | 0772 2610 4194 5520 7011 8212 |
| 1179 2515 4372 5411 7150 8406 | 0806 2622 4255 5633 7112 8260 |
| 1187 2784 4383 5478 7317 8427 | 1003 2628 4462 5844 7375 8286 |
| 1278 2982 4472 5500 7433 8435 | 1057 2669 4581 5849 7402 8301 |
| 1332 3009 4562 5664 7453 8629 | 1178 2924 4582 6103 7541 8495 |

# దేశానికే తలమానికం అంబేద్కర్ విగ్రహం

**19న అంబేద్కర్ స్మృతివనాన్ని ప్రారంభించనున్న సిఎం**

**దాదాపు రూ.400 కోట్లతో 20 ఎకరాల విశాల ప్రాంగణంలో నిర్మాణం**

**రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్**



ఆదివారం మీడియాతో విక్టర్ ప్రసాద్

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దేశంలోనే అతి ఎత్తైన 125 అడుగుల డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దేశానికి తలమానికంగా నిలవనున్నదని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, విజయవాడలోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు రూ.400 కోట్లతో స్వరాజ్యమైదానంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఈక్వాలిటీ ఆఫ్ లిబర్టీగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని బడుగు, బలహీన వర్గాలవారు అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విజయవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతి ఒక్కరూ కుల, మత పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన ఆకాంక్షించారు. అంబేద్కర్ భావజాలంతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అందరివాడైన అంబేద్కర్ స్మృతివనాన్ని అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరినీ ఆకర్షించేలా అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్ స్కైలైటింగ్, ఫౌంటెన్లు, లైబ్రరీ వంటి వాటితో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారన్నారు. గత ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహం నిర్మాణం విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. ప్రపంచమేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమన్నారు. అటువంటి ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, ప్రతి ఒక్కరూ పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఇందులో భాగంగా రేపటినుంచి ఈనెల 19వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో పండగ వాతావరణంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వీటిలో రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు.

# కులగణాంకాలపై కమిటీ నివేదికను వెల్లడించాలి

**లెక్కలు తేలితేనే బిసి కులాలకు సంపూర్ణ మేలు**

**ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు విజ్ఞప్తి**



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు, బిసి నేతలు

**అమరావతి, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** కులాల వారీగా లెక్కలు తేలితే జనాభా ప్రాతిపదికన బిసి కులాల వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, నిధులు, పదవులు, రిజర్వేషన్ల ప్రకారం దక్కకపోవటానికి కారణంగా కుల గణన లెక్కలు లేకపోవటమేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు ఆరోపించారు. ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజికంగా వెనుకబడిన కులాలవారు చేతివృత్తులు చేసుకుంటూ జీవనాన్నికొనసాగిస్తున్న వారి జీవన స్థితిగతులను తెలుసుకోవటానికి బ్రిటీష్ ప్రభుత్వం 1871 నుంచి జనాభా ఆయా కులాల గణాంకాలను 1931 లెక్కించినట్టు చరిత్ర చెప్పిందన్నారు. కానీ 1941 నుంచి 2011 వరకు కులాల వారీగా జనాభా లెక్కలు తీయటం లేదని పేర్కొన్నారు. జనాభా లెక్కలుకులాల వారీగా లేకపోవటంతో రాజకీయ రంగంలోకూడ వీరి పాత్ర నామమాత్రమే అయ్యిందన్నారు. అయితే మండల్ కమిషన్ నివేదిక ఇప్పటికీ ఆధారమే అని పేర్కొన్నారు. 2021లో జనాభా లెక్కల్లో కులగణన చేసామన్న భాజపా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంత వరకూ కార్యరూపం దాల్చలేదన్నారు. ఓబిసి ఓటుతో ఎంపిలుగా ఎన్నికైన తర్వాత వారు చేసిన వాగ్దానాన్ని పార్లమెంట్‌లో ఆమోదించేటట్లు చేయటంలో విఫయత్నం చెందుతున్నారని కేసన దుయ్యబట్టారు. దీని ఫలితంగా ఓబిసిలకు దామాషా ప్రకారం రావల్సిన ఎంపి, ఎమ్మెల్యే సీట్లు కోల్పోతున్న పరిస్థితి నెలకొందన్నారు. కాగా ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని గత ఏడాదిలోని బీహార్ సిఎం నితిష్‌కుమార్ రాష్ట్రస్థాయిలో కులగణాంకాలు లెక్కించటం, కమిషన్‌ను నియమించటం, నాలుగు నెలల వ్యవధిలోనే తన నివేదికను సమర్పించటం, దీని ప్రకారం 63శాతానికి పైగా బిసిలు ఉన్నారని తెలుస్తోందన్నారు.ఈ విషయంలో బీహార్‌ను అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా ఎపి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్రంలో బిసి కులగణన కార్యాచరణ బాధ్యతను మంత్రి సిహెచ్ వేణుగోపాల కృష్ణకు గత ఏడాదిలో అప్పగించారని, అయితే ఇప్పటివరకు ఆ దిశగా ప్రక్రియ మొదలు కాకపోవటం శోచనీయమని వ్యాఖ్యానించారు. మన రాష్ట్రం కంటే బీహార్ రెండునెలలు ఆలస్యంగా ఈ ప్రక్రియను ప్రారంభించి తన నివేదికను ఇటీవలే ప్రకటించిందని గుర్తుచేశారు. అయితే కులగణన ఎపిలో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందన్నారు.

ఇప్పటికైనా రాష్ట్రంలో కులగణనపై నియమించబడ్డ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. బీహార్ మాదిరిగా ఎపిలో కూడ కులగణన పూర్తిచేస్తే అది చరిత్రలో నిలిచిపోతుందని, ఆ దిశగా ప్రభుత్వం ముందడుగు వేయాలని కేసన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బిసి నాయకులు ధూళిపూడి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా బిసిసంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ ముస్తఫా, జిల్లా ప్రధానకార్యదర్శి దర్శి మేకా వెంకటేశ్వరరావు, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం యువత వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పాల రాజ్‌కిరణ్, ఎన్టీఆర్ జిల్లా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు వై.పుల్లారావు, కంభంపాటి మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విధులకు హాజరు కావాలి

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్**

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లాలోని మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ ఆంధ్రప్రదేశ్ రాజపత్రం (జీవోఆర్టీ నెంబర్ 2 మహిళా, శిశు సంక్షేమశాఖ,)ప్రకారం జిల్లాలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ జనవరి 8తేదీన అందరూ తమ తమ అంగన్వాడీ సెంటర్లో విధులకు హాజరు కావలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విధించిన గడువు లోపు విధులకు హాజరు కాని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ ప్రభుత్వం తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.విధులకు హాజరు కాని వారిపై చట్టపరిధిలో కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

## డికెటి పట్టాదారులకూ నష్ట పరిహారం ఇవ్వాల్సిందే : హైకోర్టు

డీకేటీ పట్టా భూములు సాగు చేసుకుంటున్న రైతులు కూడా నష్ట పరిహారానికి అర్హులేనని హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం చేసే భూ సేకరణలో ప్రైవేటు భూ యజమానులకు ఇచ్చినట్లుగానే డీకేటీ పట్టాదారులకూ ప్రయోజనాలు కల్పించాలని స్పష్టం చేసింది. అలాగే కోఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ స్కీమ్(సీజేఎఫ్ఎస్) కింద భూములు పొందినవారికీ ఈ హక్కులు ఉంటాయని పేర్కొంది. షరతులతో వీరి హక్కులను కాదనలేమని తెలిపింది.

# ఖచ్చితత్వంతో సమగ్ర భూసర్వే సమాచారాన్ని పొందుపరచండి

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు**



జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష కార్యక్రమం కింద నిర్వహించిన సమగ్ర భూసర్వే సమాచారాన్ని కచ్చితత్వంతో కంప్యూటరీకరించి, భద్రపరచాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్ (భూరీసర్వే)కార్యాలయాన్ని జిల్లాకలెక్టర్ డిల్లీరావు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ భూములను రీసర్వే నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూములను రీసర్వే నిర్వహించేందుకురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీ భూమి-మా-హామీ కార్యక్రమం కింద వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూసర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొదటిదశలో 14 గ్రామాల్లో రెండో దశలో 15 గ్రామాలు, మూడో దశలో 100 గ్రామాల్లో మొత్తం 129 గ్రామాల్లో భూహక్కు-భూరక్ష ద్వారా రీసర్వే ప్రక్రియను పూర్తిచేయడం జరిగిందన్నారు. సర్వే పూర్తయిన గ్రామాల భూముల కు సంబంధించి కచ్చితమైన సమాచారంతో కూడినడేటాను కంప్యూటరీకరించి, భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు, సిబ్బందికి సూచించారు. రెవెన్యూ, సర్వే, పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖలు సంయుక్త భాగస్వామ్యంతో గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో సర్వే సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు, స్థిరాస్తుల యజమానులకు శాశ్వత భూహక్కు కార్డు ఎంతో దోహదపడుతుందన్నారు. భావితరాలకు భూ వివాదాలు లేని ఆస్తి హక్కును పారదర్శకంగా అందించేందుకు ప్రవేశపెట్టిన సమగ్ర భూసర్వేకు సంబంధించినసమాచారాన్ని సమర్థవంతంగా ప్రాసెస్‌చేసి,జవాబుదారీతనంతో ఉండేలా చూడాలన్నారు.కార్యక్రమంలో జిల్లా సర్వేభూరికార్డుల అధికారి కె శ్రీనివాసు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తి దారుణ హత్య!

**తుగ్గలి,జనవరి 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ రైల్వేస్టేషన్ పాత ఎంట్రన్స్ వద్ద పూజారి రాము(57)అనే వ్యక్తి శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు పూజారి లెనిన్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తుగ్గలి ఎస్ఐ మల్లికా ర్జున్ తెలిపారు. హత్యకు గురైన వ్యక్తికి పెళ్లికా లేదని,అతడు గత 20సం॥ల నుండి మతిస్థిమితం సరిగా లేక గ్రామంలో తిరుగుతూ ఉండేవాడని అతడు ఇంటర్ పూర్తి చేసి కర్నూలు జిల్లా రాడి కల్(ఆర్ఎస్‌యు) స్టూడెంట్ యూనియన్ ప్రెసి డెంట్‌గా పని చేశాడని,అలాగే కర్నూలు జిల్లా నల్లమల్ల భువనాజీ దళంలో దళ కమాండర్‌గా పని చేస్తూ 1991లో అప్పటి కర్నూలుజిల్లా ఎస్పీ ఎదుట సరెండరై జనజీవన స్రవంతిలో కలిసిపోయి సాధారణ జీవనం గడిపేవాడని అయితే గత 20సం॥లుగా అతనికి మతిస్థిమితం సరిగా లేక అనారోగ్యంతో గ్రామంలోనే తిరుగుతూ ఆకలి వేసినప్పుడు వరుసకు తమ్ముడైన పూజారి రామాంజనేయులు ఇంట్లో భోజనం చేసేవాడని అలాగే తనకు నచ్చిన వారి వద్ద ఏదైనా ఆహార పదార్థాలు అడిగి తీసుకుని తినేవాడని రాత్రి వేళలో ఎక్కడబడితే అక్కడ నిద్రించేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

శనివారం తన సొంత పనిపై పత్తికొండలో ఉండగా తన తమ్ముడి వరుసైన పూజారి రామాంజనేయులు రాత్రి వేళలో ఫోన్ చేసి పూజారి రామును పెండేకల్లు రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో తిరుగుతుండగా చూశానని రాత్రి 9గంటల సమయంలో పాత ఎంట్రన్స్ ముందు బాగాన వేపచెట్టు కింద పడుకుని ఉండగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో కొట్టి చంపారని తన అన్నను బండరాయితో కొట్టి చంపిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారని వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# చదువులు విజ్ఞానాన్ని, క్రీడలు మనసికోల్లాసాన్ని కలిగిస్తాయి

**మాజీ శాసనసభ్యులు**



సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు క్రీడాకారులు అతిథులు

**శ్రీకాళహస్తి,జనవరి 7ప్రభాతవార్త:** చదువులు విజ్ఞానాన్ని అందిస్తాయని ,క్రీడలు మానసికొల్లాసంతోపాటు దేహదారుఢ్యాన్ని అందిస్తాయని మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్య అన్నారు. శ్రీకాళహస్తిలోని ఎస్‌డికెనగర్ లోని విక్రమ్ టెన్నిస్ అకాడమి సారథ్యంలో సీనియర్లకు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్‌కు ఆదివారం శాసనసభ్యులు, స్కిట్ మాజీ ఛైర్మెన్ వంజవాకం గురుదశరథన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభకు అకాడమి ఛైర్మెన్ డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిదులుగా విచ్చేసిన శాసన సభ్యుడు ఎస్‌సివి నాయుడు మాట్లాడుతూ నేడు విద్యార్థి దశ నుంచి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. నేడు సమాజంలో క్రీడల పట్ల ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. ప్రభుత్వాలు కూడా క్రీడాకారులకు ఎంతో ప్రోత్సహిస్తున్నారని వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ధార్మికంగానే కాకుండా క్రీడాకారులు, కళాకారులకు పెట్టింది పేరుగా ఉందన్నారు.శ్రీకాళహస్తిని పరిపాలించిన రాజులు నాడు క్రీడాకారులను ప్రోత్సహించుటకు ఇక్కడ రిపబ్లిక్ క్లబ్ పేరుతో టెన్నిస్ క్రీడాకారులకు ప్రోత్సహించారన్నారు. ప్రత్యేకంగా స్థలాన్ని అందించారన్నారు. ఇక్కడ టన్నిస్‌ను మొదట సిద్దులు గారి చలమయ్య, డాక్టర్ వెంకటరామన్, డాక్టర్ చలమయ్యలు ఎంతో ప్రోత్సహించారన్నారు. తరువాత తరం ఇక్కడ సుమారు 35 సంవత్సరాల పాటు టెన్నిస్ పోటీలను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించారన్నారు. ఇటీవల కాలంలో డాక్టర్ చంద్రశేఖర్ శ్రీకాళహస్తిలో విక్రమ్ టన్నిస్ అకాడమిని ఏర్పాటు చేసి చక్కగా కోర్టులు ఏర్పాటు చేసి యువతను, సీనియర్లను ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయి సీనియర్ల పోటీలను నిర్వహించటం శ్రీకాళహస్తికి పేరు తెచ్చిపెడుతుందన్నారు.

**సీనియర్లకు అవకాశం: మునిరామయ్య:** శ్రీకాళహస్తిలో టెన్నిస్ క్రీడాకారులను ప్రోత్సహించుటకు టెన్నిస్ అకాడమిని ఏర్పాటు చేయటమే కాకుండా డాక్టర్ చంద్రశేఖర్ ఈ ఏడాది సీనియర్లకు జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించటం ఆయనలోని సీనియర్లపై గుర్తింపుకు నిదర్శనం అని మాజీ శాసనసభ్యుడు సత్రవాడ మునిరామయ్య అన్నారు. ఆయన గతంలో యువతకు ప్రాధాన్యత ఇచ్చారు.ఈ ఏడాది సీనియర్లకు అవకాశం కల్పించగా సుమారు 300 మంది పాల్గొనటం గమనించదగ్గ విషయం అన్నారు.పోటీలను ఏర్పాటు చేయటమే కాకుండా వచ్చిన వారికి బస సదుపాయం, భోజన సదుపాయాలు కల్పించటం ఆయనలోని క్రీడల పట్ల ఆసక్తి నిదర్శనం అన్నారు.ఇక్కడ సీనియర్లను గమనిస్తుంటే తమ పసితనంలోని పట్టుదల కనబడుతుందన్నారు. తాము జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో కనీసం సదుపాయాలు లేకుండా ఇబ్బందులు పడేవారమని నేడు విక్రమ్ టెన్నిస్ అకాడమి ఏర్పాటు చేసి చక్కటి సదుపాయాలు కల్పించటం అభినందనీయం అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఎప్పుడూ తన సహాయ సహకారాలుంటాయని మునిరామయ్య అన్నారు. ఈ సమావేశంలో స్కిట్ మాజీ ఛైర్మెన్ వంజవాకం గురుదశరథన్, రిటైర్డ్ జడ్జి వై రామకృష్ణ,ఎస్‌వీఆర్ ప్రసాద్,చంద్ర, సత్రవాడ ప్రవీణ్, ధనంజయులు, చంద్రరాజు క్రీడాకారులు పాల్గొన్నారు.

# టిడిపి, జనసేన ప్రభుత్వం తథ్యం: స్వర్ణయుగంకోసం రా.. కదలిరా..: చంద్రబాబు

**ప్రభాతవార్త : ఏలూరు, పశ్చిమ (ఆచంట):** తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం రాష్ట్రంలో రావటం తథ్యమని ఆ స్వర్ణయుగంకోసం ప్రతి ఒక్కరు కదిలి రావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆనాడు ఎన్.టి.ఆర్. ఇచ్చిన పిలుపు మళ్ళీ రాష్ట్ర భవిష్యత్తుకోసం అవసరమైందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో ఆదివారం సాయింత్రం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పార్టీశ్రేణులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించి బంగాళఖాతంలో కలపాలన్నారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త రాబోయే తొంబై రోజులు కష్టపడి పనిచేయాలని ప్రతి ఒక్కరి గుండె కదిలించే పరిస్థితి రావాలన్నారు. జగన్‌కు భయపడి ఇంట్లో పడుకుంటే రాతియుగంలోకి వెళ్ళిపోతామని రాబోయే రోజులు మరింత అంధకారం కాగలవన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా రాష్ట్రాన్ని కాపాడుకోవల్సిన సమయం ఇదే అన్నారు. 2019 లో పోలవరానికి గ్రహణం పట్టిందని తాను పోలవరాన్ని సోమవారంగా మార్చుకుని 72 శాతం పూర్తిచేస్తే జగన్ వచ్చి విధ్వంసం చేసారన్నారు. పోలవరాన్ని గోదావరిలో కలిపాడన్నారు. గ్రహణం పోవాలంటే జగన్ పోవాలని పిలుపునిచ్చారు. జగన్‌వి పూర్తిగా ఊసరవెల్లి రాజకీయాలని విమర్శించారు. తమ్ముళ్ళు జగనన్న బాణం ఇప్పుడు ఏమైందని ప్రశ్నిస్తూ బాణం తిరిగి జగన్‌పైనే దూసుకుపోతోందన్నారు. రాష్ట్రంలో రైతులు పరిస్థితి ధీనంగా వుందని, ఆక్వా నడుము విరిగిందన్నారు. ధాన్యానికి సంచులు ఇవ్వలేక నీళ్ళు కాలువల్లో వున్నా క్రాప్ హాలీడే విధించే దుస్థితిలో రాష్ట్రం వుందన్నారు. జిల్లా ఎమ్మెల్యేలపై మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపై ఆయన ధ్వజమెత్తారు. తణుకు ఎమ్మెల్యే ఓ ఎర్రిపప్పని వ్యంగ్యంగా అన్నారు. తెలుగుదేశం నాయకులు తోట సీతారామలక్ష్మి, పితాని సత్యనారాయణ,మాగంటి బాబు, పొత్తూరి రామరాజు, కొవ్వలి రామమోహన్ నాయుడు,నిమ్మలరామానాయుడు,ఆరుమల్లి రాధాకృష్ణ, దండు శివరామరాజు , కె.ఎస్. జవహర్, పీతల సుజాత తదితర మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు జనసేన నాయకులు పాల్గొన్నారు.



ఆదివారం ఆచంట సభలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

# తిరుమల సమాచారం

## సామాన్యభక్తులకు శాశ్వత క్యూలైన్లు

**రూ.14.47కోట్లతో ఔటర్‌రింగురోడ్డులో గోగర్భమ్‌డ్యామ్ వరకు నిర్మాణం**






**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రతిరోజూ సరాసరి లక్షమంది వరకు భక్తులు ఏడుకొండలపైకి చేరుకుంటున్నారు. వారాంతం శుక్ర,శని, ఆదివారాల్లో భక్తుల రద్దీ మరింతగా పెరుగుతుంది. ప్రత్యేక పర్వదినాలు, వరుససెలవులతో తిరుమలకొండ భక్తజనసంద్రంగా మారుతుంది. 40వేల మంది భక్తులు దాటితేనే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల క్యూలైన్లు కిలోమీటర్లు వరకు విస్తరిస్తాయి. అలాంటిది తిరుమలకు దేశవిదేశాల నుండి వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతుండటంతో సామాన్యభక్తులకు మరింతగా సౌకర్యాలు కల్పించడంలోనూ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి, అధికారులు కొన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. ఇప్పటికే నారాయణగిరి ఉద్యానవనాల్లో శాశ్వతంగా అధునాతన అదనపు క్యూలైన్లు ఏర్పాటుచేశారు. వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో దాదాపు 1.50లక్షలమందికిపైగా భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. ఈ రోజుల్లో తిరుమలలో ఔటర్‌రింగురోడ్డుపై శ్రీవారిపాదాలు వెళ్ళే మార్గం, పాపవినాశనం రోడ్డులోని గోగర్భమ్‌డ్యామ్ కూడలి వరకు కూడా వెలుపల కిలోమీటర్లు దూరం చాంతాండంత క్యూలైన్లు చేరుతాయి. ఈ సమయంలో సామాన్యభక్తులు చలికి వణుకుతూ ఎండకు ,వర్షానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తోంది.ఈ నేపథ్యంలో సామాన్యభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు ఔటర్‌రింగురోడ్డులో గోగర్భమ్‌డ్యామ్ కూడలి వరకు 14.47కోట్ల రూపాయల వ్యయంతో శాశ్వత క్యూలైన్లు నిర్మించేందుకు సిద్ధమైంది. ఇందుకు గత పాలకమండలి సమావేశంలో తీర్మానం చేశారు. ఈ పనులు మొదలైతే తిరుమలలో ఔటర్‌రింగురోడ్డు ప్రాంతంలోనూ భక్తులకు ఇబ్బంది లేకుండా శాశ్వత క్యూలైన్లు ఏర్పాటుకానున్నాయి. దీనివల్ల చిన్నపిల్లలతో వచ్చే తల్లిదండ్రులు, వికలాంగులు, వృద్ధులు భక్తులు అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉండదు.

రానున్న వేసవిసెలవులకల్లా ఈ అదనపు శాశ్వత క్యూలైన్లు నిర్మించి, భక్తులకు అన్నప్రసాదాలు, పాలు,మజ్జిగ సరఫరా చేసేందుకు అన్ని సౌకర్యాలు కలగనున్నాయి. సాధారణ రోజుల్లోనే 70వేలమందిపైగా భక్తులు శ్రీవారిని దర్శించుకుంటుండగా ,వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో లక్షమంది వరకు భక్తులు స్వామివారిని కళ్ళారా వీక్షిస్తున్నారు. సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనం కల్పించేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు కార్యాచరణతో సేవలందిస్తున్నారు.





## ప్రజలు సంతోషంగా ఉండాలి: సినీప్రముఖులు

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలుకలగాలని,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు సినీప్రముఖులు డ్యాన్స్ మాస్టర్ ప్రభుదేవా, సినీనటి సురేఖవాణి, సుందరం మాస్టర్ తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలనిఆకాంక్షించారు. ఆదివారం ఉదయం వీరంతా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, డైరీలు అందజేశారు.





## వెంకన్న ఆశీస్సులు అందుకున్నాం: ప్రముఖులు

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలకు మంచి జరగాలని,ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు తెలంగాణ ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి, ఆదాయపుపన్నుశాఖ చీఫ్ కమిషనర్ నరసింహాచారి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేర్వేరుగా వీరు వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు: 25వేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి,జనవరి 7ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. సుమారు పాతివేలకు పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అయితే ఆలయ ఇన్‌చార్జి అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 21 జరిగాయి. అర్చనలు 124,గోపూజలకు 18మంది దీపారాధన 49, హోమాలు 1జరిగినట్లు అధికారులు వివరించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్త జన సందడి

ఎఇఓ ధనపాల్ ఎవ్వరైనా సరే స్వామి దర్శనానికి ప్రవేశ టిక్కెట్లు కొనుగోలు చేయాలని కట్టడి చేస్తున్నారు. దాంతో దళారులు కూడా తాము పిలుచుకొని వచ్చే వారికి టిక్కెట్లు కొనుగోలు చేయిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 3392 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగువేల ఐదువందలమంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. 124 మంది

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేలసంఖ్యలో భక్తులు వస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు. దాంతో ఆటోడ్రైవర్ల ఇష్టా రాజ్యంగా మారింది.

వార్త

అందరిలోనూ మంచినే చూడడం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.

-రామకృష్ణ పరమహంస

# పెరుగుతున్న రాజకీయ అనిశ్చితి!


సరిహద్దుల్లో ఉన్న దేశాల్లో రాజకీయ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరాతీయడం,ఆపై శత్రు భయం లేకుండా దేశంలో భద్రతాచర్యలుఅమలు చేయడం ప్రపంచదేశాల్లో పరిపాటి. అందులోనూ ఉగ్రవాదం, అలజడి,అశాంతి ఉన్న దేశాల్లో ఎన్నికలు జరుగుతున్నాయంటే ప్రపంచంలోని అన్నిదేశాల్లోను ఆసక్తి పెరుగుతుంది. ఈసారి అయినా రాజకీయ అనిశ్చితిలేని ప్రభుత్వం ఏర్పాటైతే తమతో స్నేహసంబంధాలు, దౌత్య బంధాలు ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఇరుగుపొరుగు దేశాల్లో నడుస్తున్న చర్చగా మారింది. ప్రత్యేకించి పాకిస్థాన్‌లో ఎన్నికలు జరుగుతున్నాయంటే భారత్ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉంటుంది. ఆదేశ రాజకీయాల్లో జోక్యం లేనప్పటికీ ఆదేశంలో ఏర్పడే కొత్తప్రభుత్వం విధివిధానాల పైనే అందరి ఆసక్తి ఉంటుంది. కానీ ఇప్పుడు పొరుగు దేశం పాకిస్థాన్ పరిస్థితి చూస్తుంటే సొంత పార్టీల్లోనే ఎన్నికలు వాయిదాపడటం మంచిదని వినిపిస్తోంది. అంతేకాకుండా ఏకంగా చట్టసభ సెనేట్‌లో తీర్మానం ప్రవేశపెట్టి మెజార్టీ మద్దతు కూడగట్టడం విశేషం.అయితే ఎన్నికలు వాయిదాకు వారు చూపించిన ప్రత్యేకకారణాలు చూస్తే అందరూ మరింత విస్తుపోయేలా ఉంది. చలిపులి పెరిగిం దని,జనవరి,ఫిబ్రవరి మాసాల్లో చలి విపరీతంగా ఉంటుం దని, అందువల్ల తమ ఓటుబ్యాంకుకు గండి ఏర్పడుతు న్నందున ఎన్నికలు వాయిదా వేయాలని ఎన్నికల సంఘా న్ని కోరుతూ తీర్మానించారు. దేశంలోని ప్రస్తుత వాతావరణంలో మాజీలపై ఎన్నికల బహిష్కరణల వేటుపడుతున్నా ఎన్నికలు మాత్రం ఫిబ్రవరి 8వ తేదీనే నిర్వహించాలని ఆపద్ధర్మ ప్రధాని అన్వరుల్‌హక్ కాకర్ నిర్ణయించారు. ఇక తీర్మానం పరంగాచూస్తే సెనేటర్ దిలావర్‌ఖాన్ ప్రవేశపె డితే మెజార్టీ ప్రజాప్రతినిధులు ఈ తీర్మానానికి ఓటువేసారు. అన్ని పార్టీల నుంచి కూడా ఈ సెనేటర్ తీర్మానానికి మద్దతు లభించింది. ఖైబర్ ఫక్తూన్‌క్వా, బెలూచిస్తాన్, ఇతర ఆఫ్ఘన్ సరిహద్దుతోపాటు పశ్చిమాన ఉన్న ఇరాన్, ఈశాన్యంలో చైనా దేశాల సరిహద్దులున్నాయి. ఈప్రాంతాల్లో కూడా శీతల వాతావరణం భయానకంగా ఉంటుందని అందువల్ల ప్రజలు పోలింగ్ కేంద్రాలకు సైతం రావడం కష్టంగా ఉంటుందని వాయిదావేయాలన్న డిమాండ్ ఇప్పుడు విచిత్రంగానే కనిపిస్తున్నా వారి వాదనల్లో కొంత వాస్తవం కూడా లేకపోలేదు. ఈప్రాంతాల్లో నెలకొంటున్న చలి వాతావరణం తమ పార్టీకిఎన్నికల్లో తీవ్ర అడ్డంకి అవుతుందన్నదే వారి వాదన. సాధారణంగా ఒకమోస్తరు వాతావరణ పరిస్థితులు ఉన్న పాకిస్థాన్ ప్రాంతాలకంటే చలి ఎక్కువ ఉన్న వాతావరణాల్లో ఓటర్లు గతంనుంచి కూడా ఓటుహక్కు తక్కువే.వీటికితోడు ఇటీవలి కాలంలో చోటు చేసుకుంటున్న హింసాత్మకచర్యలు రాజకీయనేతల భద్రతను సవాల్ చేస్తున్నాయి.అక్కడ పార్టీల్లో ముఖ్యంగా జెయుఐ చీఫ్ ఫజ్లుర్ రెహమాన్, మాజీ ప్రజాప్రతినిధి మిహిసిన్ దావర్ వంటివారు తమ ప్రాణాలను పణంగా పెట్టారని ఇదేపరిస్థితి ఎన్నికల సందర్భంలో కూడా ఎదురైతే భద్రత తగ్గుతుందన్న వాదన కూడా తలెత్తుతోంది. దీనికితోడు ఇటీవలే పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాలశాఖ కొందరు ప్రముఖ రాజకీయ నేతలకు ప్రాణహాని ఉందన్న హెచ్చరికలు కూడాచేసింది. వీటన్నింటి దృష్ట్యాచూస్తేఎన్నికలు వాయిదా వేయాలని కోరడం సహజమేననిపిస్తోంది. అయితే ప్రస్తుతం ఉన్నరాజకీయ అనిశ్చితిని పైకి కనిపించనీయ కుండా కేవలం చలినిసాకుగా చూపించిఎన్నికలు వాయిదా వేయాలనికోరడమే అన్నిపార్టీలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తోంది. ప్రచారానికి వ్యవధి తక్కువగా ఉందని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనిశ్చితి ఎక్కువగా ఉందని, అన్నింటి కంటే దేశపౌరులు, రాజకీయనేతల భద్రత ప్రశ్నార్థకంగా మారుతున్నందున స్వేచ్ఛగా ఓటు వేసుకునే పౌరులకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని చెపుతూ తీర్మానాన్ని మెజార్టీ సభ్యులు ఆమోదించారు. అయితే ఈతీర్మానం చేసినా ఎన్నికలు వాయిదా వేయలేమని, చట్టసభల్లో కాకుండా కేవలం పాకిస్థాన్‌అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలిస్తేనే ఎన్నికలు వాయిదా సాధ్యం అవుతుందని పాక్ ఎన్నికల సంఘం తెగేసిచెప్పింది. ఎందుకంటే పాక్‌లో సత్వరమే ఎన్నికలు నిర్వహించాలని పాకిస్థాన్ సర్వోన్నత న్యాయస్థానమే ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ప్రణాళికను కూడా నివేదించాలని ఆదేశించడం తోనే ఆదేశ ఎన్నికల సంఘంపార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేసింది. వాస్తవానికి ఆదేశంలో ఈనెల 3వ తేదీనాటికే నామినేషన్ల దాఖలుకు గడువు తీరిపోయింది. అప్పీళ్లు తుదిజాబితాలు వంటివాటిని 11వ తేదీవరకూ అనుమతిస్తారు.12వ తేదీలోపు విత్‌డ్రాచేసు కునే అవకాశం లభిస్తుంది.అన్ని ముగిసిన తర్వాత 13వ తేదీనుంచి ఫిబ్రవరి ఐదవ తేదీవరకూ ఎన్నికలపార్టీలు ప్రచారాలు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రచారానికి గడువు తక్కువ ఉండటంవల్లనే ఇప్పుడు చలిపులిని సాకుగా చూపించి ఎన్నికలు వాయిదాకోరుతున్నారన్న విమర్శలు ఎదురవు తున్నా పాక్‌లో ఇప్పుడు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులకు భద్రత సవాల్‌గా మారుతోంది. చట్టవ్యతిరేక శక్తులుసైతం ఎన్నికల్లోపోటీకి నామినేషన్లు దాఖలుచేస్తుండటంతో రానురాను దాయాది దేశంలో ఎన్నికల నిర్వహణపై సందిగ్ధతపెరిగిపోతోంది.సుప్రీం జోక్యం అనివార్యం అవుతోంది. మొత్తం 272 స్థానాలకు నిర్వ హించాల్సి న ఎన్నికలకు సుమారుగా 15కుపైగా పార్టీలు బరిలో నిలుస్తాయి.మళ్లీ సంకీర్ణమా లేక ఏకపార్టీ ప్రభుత్వం వస్తుందా అన్నవిశ్లేషణలు జోరుగా సాగుతున్న తరుణంలో చలి ఎక్కువగా ఉందని ఎన్నికలు వాయిదా వేయాలని సాక్షాత్తూ సెనేట్‌లోనే తీర్మానించడం వెనుక రాజకీయ అనిశ్చితేనని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితమే మనిషి నాశనమే.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### రణం-విస్తరణం

ఇజ్రాయెల్, హమాస్ నడుమ మొదలైన రణం విస్తరణ చెంది ఆ ప్రమాదం ప్రపంచవ్యాప్తం కావడం శోచనీయం. ఇందుకు ఇరువురివైపు నుండి బాధ్యత ఉన్నా, ఇజ్రాయెల్ వైపు నుండి ముప్పాతిక వంతు బాధ్యత ఉంది. ఏమైనా పరిస్థితులు దిగజారడానికి ప్రపంచ దేశాల వాయిస్ ఐక్య రాజ్య సమితి వైఫల్యంతోపాటు, అగ్రరాజ్యాల స్వార్థబుద్ధిదే ప్రధానపాత్ర. ఫలితం మాత్రం అందరిదీ. హమాస్‌ఇజ్రాయెల్‌పై దాడి చేసి వందల మంది పౌరుల్ని బలితీసుకోగా,ఇజ్రాయెల్ పాలస్తీనాపై యుద్ధం ప్రకటించి ఇప్పటికి ఇరవైవేల మందికిపైగా పౌరులనిపొట్టన పెట్టుకుంది. గాజాలో సగభాగాన్ని ధ్వంసం చేసి, యుద్ధాన్ని ఇంకా కొనసాగిస్తోంది. మానవతా దృక్పథంతో వచ్చే సాయాన్ని కూడా ఆ దేశ పౌరులకు అందనివ్వడం లేదు. భారత్‌సహా ఐక్యరాజ్యసమితి దేశాలు యుద్ధాన్ని విరమించమని కోరినా పెడచెవిన పెడుతోంది.తాజాగా ఇరాన్‌లో రెండు బాంబు పేలుళ్లతో వందమంది పౌరులు మరణించారు. వాటి వెనుక ఐఎస్‌టెర్రరిస్ట్ సంస్థ హస్తమున్నట్టు ప్రకటించినా,ఇరాన్ అనుమానాలు మాత్రం ఇజ్రాయెల్, అమెరికా వైపుకే పోతున్నాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### తనకోపమే తన శత్రువు

కోపం మనిషిని మృగాన్ని చేస్తుంది. తన కోపమే తన శత్రువు అంటారు. మొదటి ఎనిమి ఆవేశం అంటే అతిశయోక్తి కాదు. ఆగ్రహం కలిగినప్పుడు ఒకటి,రెండు అంటూ లెక్క పెట్టడం ద్వారా అదుపులో పెట్టుకోవచ్చని నిపుణులు చెబుతారు. అధ్యయనాల ప్రకారం మనిషి జీవితంలో నవ్వడం తగ్గించి కన్నెర్రను పెంచుకుంటూపోతే సులభంగా ఆయుష్షు క్షీణిస్తుందని వెల్లడించారు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### కొత్త వేరియంట్‌ను కట్టడి చేయాలి

దేశవ్యాప్తంగా పలురాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. రానున్నది పండుగల సీజన్. వైరస్ విజృంభించడానికి అవకాశాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు అందరూ తీసుకొని కరోనాన్ని కట్టడి చేయాలి. ఇది అందరి బాధ్యత. మాస్క్‌లు తప్పనిసరిగా ధరించాలి.

-ఎస్. వంశీరాజ్, నెల్లూరుజిల్లా

### మీసేవలో కెవైసీ సౌలభ్యం కల్పించాలి

వంటగ్యాస్ ఈ కెవైసీకోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద జనం బారులు తీరుతున్నారు.ఏజెన్సీల కార్యాలయం, దుకాణాల ముందు ఉదయం నుంచే వరుసలో వేచి ఉంటున్నారు. ప్రభుత్వ పథకంలోభాగంగా రూ.500లకే గ్యాస్‌రావాలన్నా ఈ కెవైసీ తప్పనిసరి కావడంతో వినియోగదారులు పెద్దఎత్తున తరలుతున్నారు. కెవైసీలో భాగంగా కంటి స్కానింగ్ చేస్తుండగా ఎక్కువ సమయం పడుతుంది. ఒక్కొక్కరు పదిపదిహేను నిమిషాలు ఎదురుచూస్తూ ఇబ్బందిపడుతున్నారు. జనాలఇబ్బంది దృష్ట్యా మీ సేవ కేంద్రాల్లోనూ ఈ కెవైసీ సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించాలి. గ్యాస్ డెలివరీ సమయంలో కెవైసీ పూర్తి చేసి ఏజెన్సీలు డబ్బులు తీసుకుంటున్నారు. మీ సేవ కేంద్రాల్లోనూ అవిధంగా చేస్తే బాగుంటుంది. లేదంటే ఏజెన్సీలు తాత్కాలిక అదనపుసిబ్బందిని నియమించుకొని ప్రక్రియవేగవంతం చేయాలి. దీని ద్వారా సమయం ఆదా అవుతుంది. కెవైసీ త్వరగా పూర్తయి జనాలకు ఉపశమనం కలుగుతుంది.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రిజిల్లా

### వృత్తి విద్యనందించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చాలా వరకు దిగువ మధ్యతరగతి, పేదవారు, అలాంటి విద్యార్థులు, వృత్తి విద్యలు అభ్యసిస్తే భవిష్యత్తులో త్వరగా ఉపాధి లభించే అవకాశం ఉంది. అదే విధంగా భవిష్యత్తులో తాము నేర్చుకున్న వృత్తి విద్యల ద్వారా పార్ట్‌టైం జాబ్ చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది. అదే విధంగా తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కాకుండా ఉండే అవకాశం ఉంది. కనుక హైస్కూల్ స్థాయి నుంచే కంప్యూటర్ కోర్సులు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, టైలరింగ్, వెబ్ డిజైనింగ్ తదితర ఉపాధి కల్పించే కోర్సులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రవేశపెట్టాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### చదువులపై ఆంక్షలు

అఫ్ఘానిస్థాన్ తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమచదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది.2022 డిసెంబర్‌లో ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వానికి అధికార గుర్తింపునివ్వడం సాధ్యపడదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు.

-ఎన్. రామారావు హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కొత్త పాలనలోనైనా పాఠశాల విద్య మెరుగుపడేనా?

*గత ప్రభుత్వంలా కాకుండా ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం అడ్మీషన్ వయస్సు 3సం॥రాలకు తగ్గించడంతో పాటుగా, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాథమిక పాఠశాలల్లో నర్సరీ, ఎల్.కె.జి. యు.కె.జిలను ప్రవేశపెట్టడంతోపాటు ప్రాథమిక పాఠశాలలను సెమిరెసిడెన్షియల్స్‌గా, హైస్కూల్స్ అన్నింటిని రెసిడెన్షియల్‌గా మార్చాలి. ఈ ప్రయోగాలను, శిక్షణలను ఆపి, అన్ని రాష్ట్రాల్లాగే సి.సి.ఇని రద్దుచేసి, సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఒక పాఠశాలను ఒకయూనిట్‌గా తీసుకొని మౌలిక వసతులతోపాటు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించి కంప్యూటర్ విద్య ప్రాధాన్యతను పెంచడంతోపాటు లైబ్రరీలు,కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు నెలకొల్పాలి. తరగతిగదికో ఉపాధ్యాయున్ని నియమించాలి.*

డాక్టర్ ఏరుకొండ నరసింహుడు

తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. పాత ప్రభుత్వం పని తీరును సమీక్షించడం శుభపరిణామం. సమీక్షించాల్సి న అతిముఖ్యమైన అంశాల్లో పాఠశాల విద్యాశాఖ ఒకటి.ఎందుకంటే తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డ అనంతరం అత్యంత నిర్లక్ష్యానికి గురై 50శాతం పాఠశాలలు మూసివేత అంచున నిలబడి ఉన్నాయి. బడిబాట,బడి పిలుస్తోంది రా,జయశంకర్ బడిబాట వంటివాటిద్వారా పిల్లలను బడులలో చేర్పించేకార్యక్రమాలు నిర్వహించటం వలనఅదేం విచిత్రమోగాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కావచ్చు లేదా నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కావచ్చు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులసంఖ్య రోజురోజుకు పడిపోవడం ప్రారంభమైంది. పైకిచూడడానికి గతప్రభుత్వం రెసిడెన్సి షల్ పాఠశాలల సంఖ్యను భారీగాపెంచినట్టు కనబడడం శుభపరిణామమే అయినా వాటిలో చేరిన విద్యార్థులలో 90 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నవారే కావడం గమనార్హం. ఒక ప్రభుత్వవ్యవస్థను కుప్పకూల్చి మరొక ప్రభుత్వ వ్యవస్థను నిర్మించడం నిర్మాణాత్మక అభివృద్ధిఎలా అవుతుంది? ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యారంగంలో పని చేస్తున్న మేధావులు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచి రెసిడెన్షియల్స్ గా మార్చాలని డిమాండ్ చేస్తే దానికి బదులుగా కొత్త వ్యవస్థనుతీసుకొచ్చి ఉన్న వ్యవస్థను నాశనం చేసారు.అలాకాకుండా ప్రభుత్వ పాఠశాలలనే రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి ఆ ఖర్చుంతా వీటి వసతుల కల్పనకుపెట్టి ఉంటే ప్రతి మండలంలోని బడులన్నీ బాగుపడేవి.భూమితోపాటు, బోలెడంత డబ్బు ఆదా అయ్యేది. ముప్పైఏళ్ల క్రితమే ప్రైవేటులో నర్సరీ, ఎల్.కె.జి., యు.కె.జి లాంటి ప్రీ ప్రైమరీ విద్యకు అనుమతిని ఇచ్చి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీని ప్రారంభించకుండా గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తప్పు చేస్తే కె.జి. టు పి.జి అనే అందమైన అబద్ధపు నినాదాన్ని ఇచ్చినతెలంగాణ ప్రభుత్వం కె.జిని ప్రారంభించలేదు సరికదా పి.జిని సంస్కరించకుండానే ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతినిఇచ్చి అదే తప్పుచేశారు. ముప్పైఏళ్ల క్రితమే అడ్మిషన్ వయస్సును ప్రైవేటులో 3సం॥రాలకు తగ్గించిన విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో నేటికి 5+సం॥రాలు కొనసాగిస్తున్నది. నర్సరీలో ప్రైవేటుకు వెళ్లినవాడు 1వ తరగతికి ప్రభుత్వ పాఠశాలకు ఎలా వస్తాడు? ఐ.ఐ.టి,మెడికల్ లాంటి ఎంట్రెన్స్ పరీక్షలను ఎదుర్కొనేవిధంగా ప్రైవేట్ స్కూల్స్, కళాశాలలు ప్రభుత్వ రంగంలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నా నేటికి ఎందుకు ప్రారంభం కాలేదు? ఒకవేళ ఇవన్ని జరిగిఉంటే ప్రభుత్వ పాఠశాలలు ఈ దుర్బర స్థితికి వచ్చి ఉండేవి కావు. కొత్త ఉద్యోగాలు సృష్టించబడి చాలామంది నిరుద్యోగులకు అతిపెద్ద ఉపాధికేంద్రంగావిద్యా వ్యవస్థ ఉండేది.పాఠ్యపుస్తకాలలో, బోధనల్లో ఎటువంటి ప్రయోగాలు లేకుండా ప్రైవేటు పాఠశాలలు అద్భుతంగా పరిఢవిల్లుతుంటే, మెరుగైన ఫలితాలు సాధిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాలకు పాడుకాలం ఎందుకునడుస్తున్నది? ఎపెప్, డిపెప్, క్యూ ఐపి,ఎల్.ఇ,పి, నిరంతర సమగ్ర మూల్యాంకనం (సి.సి.ఇ) నిష్ఠ లాంటి ప్రయోగాలన్ని కూడా కొంతమంది వాళ్ల పదవులు, డిప్యూటేషన్లు పదికాలాలపాటు కాపాడుకునే సూడో మేధావుల సృష్టి,సంవత్సరానికో ప్రయోగం ఏ ఫలితం సాధించిందో ఇప్పటికి బహిరంగపరచలేదు! వీటివల్ల ప్రజల్లో పాఠశాల విద్యావ్యవస్థ పట్ల ఉండే విశ్వాసం దెబ్బతినడమే కాదు విద్యార్థుల సంఖ్య దారుణంగా పడిపోయింది.ఈ మధ్యకాలంలో జరిగిన సర్వేలన్నీ పిల్లలకు చదవడం,రాయడం లేదని చెబుతుంటే ఎ.సి గదుల్లో కూర్చొన్న మేధావులు మాత్రం ఉపాధ్యాయుడు పాఠాలు ఎలా బోధించాలో శిక్షణల పేరుతో శిక్ష విధిస్తూ ఎఫ్.ఎల్.ఎన్. ఉన్నతి లాంటి కొత్త ప్రయోగాలను వద్దో మొర్రో అని ఉపాధ్యాయులు మొత్తుకున్నా మమ్మల్ని పాఠాలు చెప్పనివ్వండని అరిచి



గీ పెట్టినా బలవంతంగా రుద్దుతున్నారు. వీటిలో భాగంగా విద్యార్థులతో చదవడం,రాయడం చేయించాల్సి న ఉపాధ్యాయులు వార్షికప్రణాళికలు,పాఠ్యప్రణాళికలు పీరియడ్ ప్రణాళికలు, డైరీలు రాయడంలో,చదవడంలో తలమునకలు అవుతుండటం, టెన్షన్‌పెరిగి రోగాల పాలై హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతుండటం ఎంత దురదృష్టకరం! ఏకోపాధ్యాయుడు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు ఎఫ్.ఎల్.ఎన్‌ను ప్రాథమిక స్థాయిలో 5వ తరగతులకు ఎలా అమలు చేయగలరు? ఉపాధ్యాయులు తరగతిగదుల్లో బోధించాల్సి న సోపానాలను బట్టిపట్టాలి. వాటిని అడగటానికి,వాటి ప్రకారం బోధిస్తున్నారా లేదా పరిశీలించడానికి వందల మంది ఉపాధ్యాయులను వాళ్ల పనిచేసే బడులను నాశనం చేసి డిప్యూటేషన్లు పెట్టి, తనిఖీ బృందాలను ఏర్పరిచి వారి సమాన క్యాడర్‌కు చెందిన సహచర ఉపాధ్యాయుల తరగతి గదుల్లో కూర్చొని పరిశీలించమనడం ఎంతవరకు సబబు! యం.ఇ.ఓ డిప్యూటీఇ.ఓ లాంటి పర్యవేక్షక పోస్టులు ఎందుకు నింపరు?విద్యార్థేఅన్ని అర్థం చేసుకోవాలి, నేర్చుకోవాలి, ఉపాధ్యాయుడు ఏమి బోధించకూడదట!అక్షరాల నుండి పదాలు, వాక్యాలు నేర్చుకోవడానికి బదులుగా వాక్యాల నుండే అక్షరాలు నేర్చుకోవాల్సి న పుస్తక రచయితలుగా అవతారమెత్తిన ఉపాధ్యాయులు సెలవిచ్చి ప్రాథమిక స్థాయి పాఠ్యపుస్తకాలు రాయడం వల్ల ప్రభుత్వ విద్యార్థులు చదువురాకుండా అయితే,అసర్‌తో అధ్యయనం చేయించి విద్యార్థికి చదువు రావడంలేదని ఉపాధ్యాయుడిని దోషిగాచూపి ప్రభుత్వ పాఠశాలలను బదునాం చేసి మూసివేత కుట్రకు తెరలేపి ప్రైవేటుకు దారులు వేయడం ఎంత పెద్దకథో కదా!మార్చిలో అడ్మీషన్ తీసుకున్న విద్యార్థిని జూన్‌లో పైతరగతికి ప్రమోట్ చేయడం ఏవిధంగా కరెక్ట్! కనీస స్థాయికి చేరుకోనివారిని డిటెన్షన్ ఎందుకు చేయరు? సి.సి.ఇని ప్రవేశపెట్టిన సి.బి.ఎస్.ఇ , 21రాష్ట్రాలు దాని దుష్ఫలితాలను సమీక్షించుకొని,వెంటనే రద్దు చేసుకొని పాత పద్ధతిని ప్రవేశపెట్టుకుంటే,మన రాష్ట్రంలోమాత్రం ఇది తప్పుడు విధానమని ఉపాధ్యాయులు,సంఘాలు, తల్లి దండ్రులు చెప్పి రద్దుచేయాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. విద్యార్థికైతే రోజు పరీక్షలే! పరీక్షలేని రోజంటూ ఉండదు. విద్యార్థులపై పెరిగిన పరీక్షల భారాన్ని తగ్గించి సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి బోధనకు, చదవడానికి,రాయడానికి విద్యార్థికి అధికసమయం కేటాయించడానికి చర్యలు తీసుకోవడానికి బదులుగా విద్యాశాఖ, ఎస్.సి.ఇ.ఆర్.టిలో రిటైరైనా మేధావులు దానిని వదిలి పెట్టకుండా కేవలం తమపదవులను కాపాడుకోవడానికి శిక్షణలమంత్రాన్ని నడుపుతూ విద్యావ్యవస్థను నాశనంచేసి పతనం అంచుకు తీసుకువచ్చారు. మన ఊరు, మన బడిమంచి పథకమే. వేల కోట్ల రూపాయలతో పాఠశాలల్లో కంప్యూటర్లతో గదులను నెలకొల్పి, ఉన్నబోధకున్ని తీసేసి వాటిని మూలకు బడేసి విద్యార్థులను గ్లోబల్ సిటీజన్ తయారు చేయాలనే పీడకల కంటున్న అధికారులు, ప్రభుత్వం ఉన్నకాలం ఇది! సమావేశాలపై సమావేశాలు,నివేదికలపై నివేదికలు, రిపోర్టులపై రిపోర్టులు కంప్యూటర్ యుగంలో కూడా అడిగిన వాటినే అడగటంలాంటివన్నికేవలం ఉపాధ్యాయున్ని తరగతి గదికి దూరం చేస్తుంది. 98శాతం పాఠశాలలు అటెండర్, స్వీపర్, స్కావెంజర్,క్లర్క్ లేకుండా ఉపాధ్యాయులే ఆ విధులు నిర్వహిస్తూ కాలం వెల్లదీస్తూంటే తనిఖీల పేరుతో అధికారులు నాయకులు మరుగుదొడ్లు,మధ్యాహ్నభోజనం బాగా లేవని సస్పెండ్ చేయడం ఎంత దౌర్భగ్యం! రైతులకు, పేదలకు ఉచిత కరెంట్ ఇచ్చేపాలకులకు బడులకు ఉచితకరెంట్ ఇవ్వాలని ఎందుకు గుర్తుకురాదో అర్థం కాదు! పాఠశాలలకు ఇచ్చే నిధులు విద్యుత్ బిల్లుకేసరిపోవు. లైబ్రరీలు, ల్యాబ్‌లు అటుంచి,50శాతం పాఠశాలల్లో నేటికీ టాయిలెట్ లాంటి కనీస మౌలిక వసతుల కల్పన కూడా జరగకపోవడం దురదృష్టకరం. గత ప్రభుత్వంలా కాకుండా ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం అడ్మీషన్ వయస్సు 3సం॥రాలకు తగ్గించడంతో పాటుగా, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాథమిక పాఠశాలల్లో నర్సరీ, ఎల్.కె.జి. యు.కె.జిలను ప్రవేశపెట్టడంతోపాటు ప్రాథమిక పాఠశాలలను సెమిరెసిడెన్షియల్స్‌గా, హైస్కూల్స్ అన్నింటిని రెసిడెన్షియల్‌గా మార్చాలి. ఈ ప్రయోగాలను, శిక్షణలను ఆపి,అన్ని రాష్ట్రాల్లాగే సి.సి.ఇని రద్దుచేసి, సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఒక పాఠశాలను ఒకయూనిట్‌గా తీసుకొని మౌలిక వసతులతోపాటు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించి కంప్యూటర్ విద్య ప్రాధాన్యతను పెంచడంతోపాటు లైబ్రరీలు,కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు నెలకొల్పాలి.తరగతిగదికో ఉపాధ్యాయున్ని నియమించాలి.మండల విద్యాధికారి కార్యాలయాలతోపాటు ప్రతి పాఠశాలకు స్కావెంజర్,అటెండర్,క్లర్క్‌ను నియమించాలి.ఇంచార్జ్‌ల వ్యవస్థను రద్దుచేసి అన్నిస్థాయిల్లో పర్యవేక్షకపోస్టులనునింపాలి.

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు

రామకిష్టయ్య సంగనభట్ల

దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా, సంతాల్‌లు తిరుగుబాటుచేశారు.జల్ జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్ని రకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితుల్లో తమ అస్తిత్వం కోసం అలుపెరగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనేఉన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజవనరులతో కళకళలాడుతుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణలేదు.ఆయాదేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు. ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఏప్రిల్‌లో ప్రచురించిన స్టేటస్ ఆఫ్ ఆదివాసీ లైవ్లీహుడ్ రిపోర్టు 2021ప్రకారం భారతదేశంలోని ఆదివాసీ జనాభా ఆదివాసీయేతర జనాభాతో పోలిస్తే పేదజీవన ప్రమాణాలు కలిగిఉంది. దేశజనాభాలో 8.6శాతం మంది షెడ్యూల్డ్ తెగలు ఉన్నారు. వారిలో ఎక్కువ మంది కొండలు, అడవులు తెగలుగా వర్గీకరించబడ్డారు. ఆదివాసీలు ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్,గుజరాత్, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్,జార్ఖండ్, పశ్చిమబెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ఆదివాసీ సంఘాలు అధికంగా నివసించే ప్రాంతాలను గుర్తించాలని రాష్ట్రాన్నిఆదేశిస్తుంది. ఈ ప్రాంతాలలో వారిని, వారి గుర్తింపును పెంపొందించడానికి వారిని అభివృద్ధి ప్రక్రియలో ఏకీకృతం చేయాలని నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 275 రాష్ట్రాలకు ఆర్థిక కేటాయింపులు చేయడానికి స్పష్టమైన నిబంధనలను చేస్తుంది. ఆర్టికల్ 275 కింద నిధులతో కేంద్ర మద్దతు ఉన్న గిరిజన ఉప ప్రణాళికలతోపాటు గిరిజన ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి అనేకనిర్దిష్ట కార్యక్రమాలు రూపొందించి అమలు చేయబడ్డాయి. అయితే ఈ ప్రయత్నాల ఫలితాలపై చాలాతక్కువ సమాచారం అందుబాటులో ఉందని నివేదిక ఎత్తిచూపింది. మనదేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించబడ్డాయి.భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. ఉభయ తెలుగు రాష్ట్రాలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారు. ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని గిరిపల్లెలు నేటికి ఉన్నాయి. విద్య,వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తండాల్లో నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్లు, తాగడానికి నీటిసౌకర్యం లేని పల్లెలున్నాయి.ఇప్పటికీ పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషే కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసాచట్టం అమలు కోసం గిరిజనప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి.1/70 పిసా, అటవి హక్కుల చట్టం అమలుచేయాలని,ఏజెన్సీలో భూ దురాక్రమణాలపై కమిటీ వేయాలని,ఏజెన్సీప్రాంతాన్ని ఒకయూనిట్‌గాకలిపి స్వయంపాలన కల్పించాలని,ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఆదివాసీ లకే కేటాయించాలని, గొండు, కోయ వారికి పదో తరగతి వరకు వారి మాతృభాషలోనే బోధన చేయాలని, జిఓనెం 3ని అమలు చేయాలని ఆదివాసీలు చేసే డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలి.

# ప్రపంచ ఆర్థిక వృద్ధిపై విపత్తుల ప్రభావం

డి.జె. మోహనరావు

ఐక్యరాజ్యసమితి వరల్డ్ ఎకనామికల్ సిట్యుయేషన్‌అండ్ ప్రాస్పెక్ట్స్ 2024 నివేదికను 04.01.24 నాడు విడుదల చేసింది. ఈ రిపోర్ట్ అంచనా ప్రకారం 2023లో 2.7 శాతంనుండి 2024లో 2.4 శాతానికి ప్రపంచ వృద్ధి తగ్గ తుందని అంచనావేసింది.సంఘర్షణలు మరింత పెరగడం, అంతర్జాతీయ వాణిజ్యం మందగించడం, పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచవృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని పేర్కొంది. అంతర్జా తీయ వాణిజ్యం మందగించడం,పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచ వృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని పేర్కొంది. ప్రపంచ ద్రవ్యోల్బణం 2023లో అంచనా వేసిన 5.7శాతం నుండి 2024లో 3.9శాతానికి మరింత తగ్గ తుందని అంచనా వేయబడింది. అయితే అనేక దేశాల్లో ధరలఒత్తిళ్లు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. భౌగోళిక రాజకీయ వైరుధ్యం మరింత పెరగడం దానికి తోడ్పతుంది అని అభిప్రాయపడింది.అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నాలుగింట ఒక వంతులో,వార్షిక ద్రవ్యోల్బణం 2024లో 10శాతానికి మించి ఉంటుందని నివేదిక హైలేట్ చేసింది.జనవరి 2021 నుండి, అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో వినియోగదారుల ధరలు క్యూమిలేటివ్‌గా 21.1 శాతం పెరిగాయి. కోవిడ్-19 రికవరీ తర్వాత సాధించిన ఆర్థిక లాభాలు గణ నీయంగా తగ్గాయి. నిరంతర అధిక ద్రవ్యోల్బణం అనేది పేదరిక నిర్మూలనలో పురోగతిని మరింత వెనుకకు నెట్టివే సింది. ముఖ్యంగా ఇది తక్కువ అబివృద్ధి చెందిన దేశాలలో తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రపంచంలోనూ ఏ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన యునైటెడ్ స్టేట్స్ జి.డి.పి వృద్ధిలో 2023లో 2.5శాతం నుండి 2024శలో 2.4శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. దీనికి కారణం ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వినియోగదారులు వ్యయం అధిక వడ్డీ రేట్లుగా వుండవచ్చు. దేశీయ, అంతర్జాతీయ ఎదురుగాలిని ఎదుర్కొంటున్న చైనా, గత ఏడాది 5.3 నుండి 2024లో 4.7శాతం వృద్ధిని అంచనా వేయడం మితమైన మందగమనాన్ని ఎదుర్కొంటుందని అంచనా వేయబడింది. 2024లో రెండు ప్రాంతాలకు 1.2శాతం వృద్ధి రేటు అంచనా వేయడంతో యూరప్, జపాన్ కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నా యని తెలిపింది. వృద్ధి రేటు 2023లో 3.3 శాతం నుంచి 2024లో 3.5కి కొద్దిగా పెరుగుతుందని అంచనా వేసింది. అత్యల్ప అభివృద్ధి చెందిన దేశాలు 2024లో 5శాతం వృద్ధి చెందుతాయి. అభివృద్ధి చెందిన దేశాలు తక్కువ నిరుద్యోగిత రేటుతో బలమైన రికవరీని చవి చూ శాయి. ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్ 3.7శాతం, 223లో యూరోపియన్



యూనియన్లో 6శాతం, నామమాత్రపు వేతనాలు పెరగడం, వేతన అసమానతలను తగ్గించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు మిశ్రమపురోగతిని చూపుతున్నా యి. చైనా,బ్రెజిల్, టర్కియే, రష్యావంటి దేశాలు నిరుద్యోగం తగ్గుముఖం పట్టడం, లింగఅంతరాలు, అధిక యువత నిరుద్యోగం కొనసాగుతున్నట్లు నివేదించింది. ప్రపంచ వ్యాప్తంగా 2013లో 48.1తో పోలిస్తే2013లో మహిళా శ్రామికశక్తిభాగస్వామ్యం 47.2శాతానికి తగ్గింది.అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి వృద్ధిలో గుర్తించదగిన మందగమనంగా ఉంది.అభివృద్ధి చెందిన దేశాలు గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటిస్థిరమైన, సాంకేతికతతో నడిచే రంగాలలో పెట్టుబడులను కొనసాగిస్తున్నప్పటికీ అభివృద్ధిచెందుతున్న దేశాలు మూలధన విమానాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను తగ్గించడంవంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఆర్థిక అనిశ్చితులు, అధిక రుణభారాలు, పెరుగుతున్నా వడ్డీరేట్ల కారణంగా గ్లోబల్ పెట్టుబడి వృద్ధి తక్కువగానే ఉంటుందని అంచనా. ఇంధన రంగంలో, ముఖ్యంగా క్లీన్‌ఎనర్జీలో పెట్టుబడి పెరుగుతోంది కానీ 2050నాటికి నికర-సున్నా-ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవడానికి తగినంత వేగంతోలేదు. ప్రపంచవాణిజ్య వృద్ధి 2023లో 0.6శాతానికి బలహీనపడింది. 2024లో 2.4శాతానికి పుంజుకుంది. వస్తువుల నుండి సేవలకు వినియోగదారుల వ్యయం మారడం,పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తలు, సరఫరా గొలుసు అంతరాయాలు,మహమ్మారి దీర్ఘకాలిక ప్రభావాలు వాణిజ్యవృద్ధికి ఆటంకం కలిగించే కారకాలుగా నివేదిక సూచించింది. ఇంకా కొన్ని దేశాల్లో రక్షణవాద విధానాలవైపు మారడంకూడా వాణిజ్య గతిశీల తను ప్రభావితం చేసింది. అభివృద్ధి చెందుతున్న దేశాలు అధికస్థాయి బాహ్యరుణాలు,పెరుగుతున్న వడ్డీరేట్లుఎదుర్కొంటున్నాయి. ఇది అంతర్జాతీయ క్యాపిటల్ మార్కెట్లను కష్టతరంచేస్తుంది. తక్కువ ఆదాయం దేశాలకు అధికారిక అభివృద్ధి సహాయం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో క్షీణత ఉంది. రుణ స్థాయిలు పెరగడం, మారుత్ను ప్రపంచ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏరుణ స్థిరత్వం ఒక క్లిష్టతరమైన సవాలుగా ఉద్భవించింది. గ్లోబల్ వడ్డీరెట్ల పెరుగుదల, ఫెడరల్‌రిజర్వ్,యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వంటి సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యవిధానాన్ని కఠినతరంచేసిన పర్యవసానంగా, ముఖ్యంగా విదేశీ కరెన్సీ- డినామినేటెడ్ అప్పులు ఉన్న దేశాలకు రుణ సేవల ఖర్చులు పెరిగాయి. ఫలితంగా అనేక దేశాలు రుణపునర్వ్యవస్థీకరణ అవసరంతో పోరాడుతున్నాయి. 2023 తీవ్రమైన వాతావరణ పరిస్థితి మరింత దిగజారింది.1880 నుండి రికార్డు స్థాయిలోవేడిగా ఉండే వేసవితో సహాప్రపంచవ్యాప్తంగా వినాశకరమైన అడవి మంటలు, వరదలు, కరువులకు దారితీసింది. ఈ సంఘటనలు మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, జీవనోపాధికి నష్టం వంటి ప్రత్యక్ష ఆర్థికప్రభావాలను కలిగిఉంటాయి. వాతావ రణ మార్పుల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థకు గణనీయ మైన నష్టాలు వస్తాయని అధ్యయనాలు అంచనా వేస్తున్నా యి. ఉదాహరణకు, కొన్నిఅంచనాలు 2100 నాటికి గ్లోబల్ జిడిపిలో 10 శాతం సంభావ్య తగ్గింపును సూచిస్తున్నాయి. ఇది ముఖ్యంగా వాతావరణ చర్య,స్థిరమైన ఆర్థిక అభివృద్ధి, తక్కువ,మధ్య-ఆదాయ దేశాల రుణస్థిరత్వ సవాళ్లను పరి ష్కరించడం వంటిరంగాలలో బలోపేతం చేయాలనిప్రపంచ సహకారం,అవసరాన్ని నొక్కి చెబుతుంది. వీటి సాధనకు మెరుగైన ప్రపంచ సహకారం అవసరం.

# మాల్దీవుల మంత్రుల వ్యాఖ్యలపై భారత్ ఆగ్రహం



మాలె, జనవరి 7: సోషల్ మీడియాలో 'బాయ్‌కాట్ మాల్దీవులు' హ్యాష్‌ట్యాగ్ ఎక్స్(ట్విట్టర్)లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నది. అయితే, మాల్దీవులపై భారతీయులకు ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. అయితే, ఈ ఆగ్రహానికి కారణం ఏమిటంటే.. ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ లక్షద్వీప్‌లో పర్యటించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈక్రమంలో మాల్దీవులు, లక్షద్వీప్ మధ్య పోలికలు మొదలయ్యాయి. ఈ క్రమంలో లక్షద్వీప్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇందుకు సంబంధించిన చిత్రాలను సైతం సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. లక్షద్వీప్‌లో పర్యటకాన్ని ప్రోత్సహించడం గిట్టని మాల్దీవుల మంత్రి అబ్దుల్లా మహ్మద్ మజీద్ అక్కసు వెళ్లగక్కారు. దీంతో భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టూరిజంపై ఆధారపడిన మాల్దీవులకు భారత్ బలం ఏమిటో తెలియదని మండిపడుతున్నారు. ఫిబ్రవరి 2న తన పుట్టిన రోజున తాను మాల్దీవులకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నానని.. అయితే ప్రస్తుతం రద్దు చేసుకున్నట్లు ఓ యూజర్ పేర్కొన్నారు.

రూ. 5 లక్షలు చెల్లించి మూడువారాల బస చేసేందుకు హోటల్‌ను బుక్ చేసుకున్నానని.. మాల్దీవుల మంత్రి ట్వీట్ చూసిన తర్వాత రద్దు చేసుకున్నట్లు మరో యూజర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. మాల్దీవుల మంత్రి భారత్‌పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో 8,166 హోటల్ బుకింగ్స్, సుమారు 2,500 విమాన టిక్కెట్లు రద్దయినట్లు తెలుస్తున్నది.

## 'బాయ్‌కాట్ మాల్దీవులు..' సోషల్ మీడియాలో వైరల్

**మంత్రి ఏమన్నాడంటే..**

మాల్దీవుల మంత్రి అబ్దుల్లా మొహ్జుమ్ మజీద్ ఎక్స్(ట్విట్టర్)లో మాల్దీవుల పర్యాటకాన్ని భారత్ లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. మాల్దీవుల పర్యాటకం నుంచి కఠినమైన పోటీని ఎదుర్కొంటుందన్నారు. భారత్‌లో మౌలిక సదుపాయాల కంటే రిసార్ట్ మౌలిక సదుపాయాల కంటే మాల్దీవుల్లోనే ఎక్కువ సదుపాయాలు ఉన్నాయంటూ ట్వీట్ చేశారు. అంతటితో ఆగకుండా ప్రధాని నరేంద్ర మోడీకి సైతం ట్వీట్‌ను ట్యాగ్‌చేశారు. అలాగే మాల్దీవుల ఎంపి జాహిద్ రమీజ్ లక్షద్వీప్‌లో పర్యాటకాన్ని పెంపొందించడంపై సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు.

బీచ్ టూరిజంలో మాల్దీవులతో పోటీ పడటంలో భారత్ అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. అయితే ఇది మంచి అడుగు, కానీ మాతో పోటీ పడడం భ్రమ అంటూ కామెంట్ చేశారు. మాల్దీవుల్లాంటి సేవలను భారత్ ఎలా అందిస్తుందని ప్రశ్నించారు. తమ దేశం అందించే సర్వీస్‌ను ఎలా అందించగలుగుతారు..? పరిశుభ్రంగా ఎలా ఉంచగలరు? అక్కడ గదుల్లో వచ్చే వాసన పెద్ద సమస్య' అంటూ రమీజ్ ట్వీట్ చేశారు.

**ముగ్గురు మంత్రుల సస్పెన్షన్**

భారతదేశం, ప్రధాని నరేంద్రమోడీకి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలపై పెద్దఎత్తున ఆగ్రహం వ్యక్తం కావడంతో మాల్దీవుల ప్రభుత్వం ముగ్గురు మంత్రులను ఆదివారం సస్పెండ్ చేసింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే ఆ ప్రకటనలో సస్పెషన్‌కు గురైన మంత్రుల పేర్లు వెల్లడించలేదు. కానీ స్థానిక మీడియాలో మంత్రులు మరియం షుయినా, మల్షా, హసన్ జిహాన్‌లను మాల్దీవుల ప్రభుత్వం సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అయితే ఆయా మంత్రులు చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవే తప్ప తమ ప్రభుత్వానివి కావని మాల్దీవులు ప్రభుత్వం స్పష్టం చేసింది. అంతేకాకుండా భావప్రకటన స్వేచ్ఛ అనేది ప్రజాస్వామిక దేశంలో ప్రతిఒక్కరికి ఉంటుందని, అయితే అది బాధ్యతాయుతంగా ఉండాలే తప్ప ద్వేషాన్ని రెచ్చగొట్టేలా, వ్యతిరేకతను ఉసిగొల్పేలా ఉండకూడదని, మరి ముఖ్యంగా మాల్దీవుల ప్రభుత్వంతో విదేశాలకు ఉన్న సంబంధాలకు విఘాతం కలిగించేలా ఉండకూడదని ఆ ప్రకటనలో పేర్కొన్నది. దాంతో భారత్‌కు మాల్దీవుల ప్రభుత్వం నుంచి పెద్ద భరోసా వచ్చినట్టయింది




# భారత్ వంటి మిత్రదేశం ఉండటం మా అదృష్టం

## బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా

ఢాకా, జనవరి 7: భారత్ వంటి నమ్మకమైన మిత్రదేశం ఉండటం తమ అదృష్టమని బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా అన్నారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో భారతీయులు తమకు అండగా ఉన్నారని ఆమె చెప్పారు. దేశాభివృద్ధికి ప్రజాస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ప్రధాని షేక్ హసీనా ఓటుహక్కు వినియోగించుకున్నారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ సార్వభౌమ, స్వాతంత్ర్య దేశం. జనాభా చాలా ఎక్కువ. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను వ్యవస్థాపితం చేశాం. అది సజావుగా కొనసాగాలని కోరుకుంటున్నా. లేదంటే దేశాభివృద్ధి సాధ్యం కాదు. 2009 నుంచి 2023 వరకు తాము అధికారంలో ఉండటం వల్లే బంగ్లాదేశ్ ఈ స్థాయికి చేరుకుంది. ప్రజలు నిర్భయంగా ఓటువేసే వాతావరణాన్ని కల్పించామని చెప్పారు. ఈ సందర్భంగా భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు.

భారత్ వంటి నమ్మకమైన మిత్రదేశం ఉండటం తమ అదృష్టమని చెప్పారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో తమకు అండగా ఉన్నారని తెలిపారు. 1975 తర్వాత మా కుటుంబాన్ని మొత్తం కోల్పోయినప్పుడు మాకు ఆశ్రయమిచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా భారత్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 1975లో జరిగిన పోరులో హసీనా తన కుటుంబం మొత్తాన్ని కోల్పోయారు. దీంతో ఆమె చాలాకాలంపాటు భారత్‌లో జీవించారు. అనంతరం బంగ్లాదేశ్‌కు వెళ్లిన హసీనా.. అవామీ లీగ్ పార్టీ బాధ్యతలు స్వీకరించారు. కాగా, ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి)పై ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని టెర్రరిస్టులతో పోల్చారు. ఆ పార్టీ నాయకులు అభివృద్ధి నిరోధకులని విమర్శించారు. ఎన్నికలను బహిష్కరించడమే కాకుండా దేశంలో హింసను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం కొనసాగాలని వారికి లేదన్నారు. దేశంలోని 300 నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతున్నది. సాయంత్రం 5 గంటలకు ఓటింగ్ ముగియనున్నది. 27 పార్టీలకు చెందిన 1500 మంది అభ్యర్థులతోపాటు 436 మంది స్వతంత్రులు బరిలో నిలిచారు. సుమారు 11.96 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వారిలో 1.5 కోట్ల మంది మొదటిసారి ఓటు వేస్తున్నారు. ఈ నెల 8న ఫలితాలు వెలువడనున్నాయి.



# స్టేజ్‌పై బైడెన్, చెయ్యి పట్టుకుని సాయం చేసిన జిల్ బైడెన్

వాషింగ్టన్, జనవరి 7: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్టేజ్‌పై ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనకుండ ఆయన సతీమణి సాయం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. 2021 జనవరి 6వ తేదీన జరిగిన అల్లర్లను గుర్తు చేసుకుంటూ ప్రసంగించిన తర్వాత స్టేజ్‌పై నుంచి ఆయనను జిల్ బైడెన్ చెయ్యి పట్టుకుని తీసుకువచ్చారు. గతంలో ప్రసంగం ముగిసిన తర్వాత ఆయన పలుమార్లు గందరగోళ పరిస్థితికి గురయ్యారు. స్టేజ్‌పైనే ఉండి గాల్లోనే కరచాలనం చేయడం, ఎటువైపు వెళ్లాలో తెలియక ఇబ్బంది పడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. అలాంటివి పునరావృతం కాకుండా వైట్ హౌస్ సిబ్బంది జిల్ బైడెన్‌ను స్టేజ్‌పైకి అనుమతించినట్లు ఫాక్స్ న్యూస్ పేర్కొంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన జో బైడెన్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ట్రంప్ అధికారంలోకి రావడం కోసం ప్రజాస్వామ్యాన్ని పణంగా పెడతారు. నాజీ జర్మన్ మనస్తత్వం కలిగిన ఆయన తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. విద్వేషపూరిత ప్రసంగాలతో అమెరికన్ల మనసులను విషపూరితం చేస్తున్నారు అని బైడెన్ ఆరోపించారు. అమెరికా అధ్యక్ష పదవికి ఇప్పటి వరకు ఎన్నికైన వారిలో జో బైడెన్ (81) అతి పెద్ద వయస్కుడు. డెమొక్రటిక్ పార్టీ తరఫున మరోసారి ఆయన అధ్యక్ష ఎన్నికల బరిలో నిలుస్తానని ప్రకటించారు.



### రక్షణరంగంలో పరస్పర కృషికి

# మంత్రి రాజ్‌నాథ్ బ్రిటన్ పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 7: భారత్, బ్రిటన్‌లమధ్య ఉన్న రక్షణరంగ సంబంధాలు, భద్రతాపరంగాపరస్పర సహకారం వంటి అంశాలను పునఃసమీక్షించేందుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బ్రిటన్ పర్యటనకు వెళుతున్నారు. సోమవారం ఆయన బ్రిటన్‌లో పర్యటించి సంయుక్తంగా యుద్ధవిమానాల అభివృద్ధి, ఇతర మిలిటరీ ప్లాట్‌ఫామ్‌లను అధునీకరణ అంశాలపై చర్చలుజరుపుతారు. బ్రిటన్ రక్షణమంత్రి గ్రాంట్‌షాప్స్‌తోకలిసి రాజ్‌నాథ్ ఇతరకీలక అంశాలన్నింటిపైనా చర్చలుజరుపుతారు. భద్రత, రక్షణ, పారిశ్రామిక పరస్పరసహకారాలు ఈ చర్చల్లో కీలకంగా ఉంటాయి.

బ్రిటన్‌ప్రధానమంత్రి రిషిసునక్, విదేశాంగ మంత్రి డేవిడ్ కేమరాన్‌లను కూడా కలుసుకుంటారు. రక్షణ మంత్రితోపాటు ఉన్నతస్థాయి సీనియర్ అధికారులు త్రివిధ దళాలనుంచి పాల్గొంటారు. డిఆర్‌డిఒ, రక్షణరంగ ఉత్పత్తి,ఇతర కీలక సంస్థలప్రతినిధులు కూడా రాజ్‌నాథ్‌తో వెళతారు. బ్రిటన్ సిఇఒలు, పారిశ్రామిక దిగ్గజాలు, యుకె రక్షణరంగ పారిశ్రామికరంగంతో కూడా చర్చలుజరపుతారు. సంక్లిష్టమైన యుద్ధ రక్షణరంగ టెక్నాలజీపై ఇరువురి పరస్పర సహకారంపైనే ఎక్కువ చర్చలు కొనసాగుతాయని అంచనా. ద్వైపాక్షిక రక్షణ రంగపారిశ్రామిక విభాగంలో పరస్పర సహకారం పైనే ఎక్కువ దృష్టిపెడతారు. అలాగే ఇండోపసిఫిక్, పశ్చిమాసియా, ఉక్రెయిన్‌యుద్ధం వంటి అంశాలు కూడా చర్చకు రానున్నాయి.

# ఉత్తర గాజాలో హమాస్ కమాండ్ వ్యవస్థ ధ్వంసం : ఇజ్రాయెల్



జెరూసలెం, జనవరి 7: హమాస్‌పై దాడులు మొదలు పెట్టిన మూడు నెలల తర్వాత ఉత్తర గాజాలో దాని కమాండ్ వ్యవస్థ మొత్తాన్ని తుడిచిపెట్టామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రకటించింది. హమాస్‌లో అతి ముఖ్యమైన కమాండర్ మహమ్మద్ డెయిఫ్ ఫొటోను సంపాదించింది. ఉత్తర గాజా పట్టీలో హమాస్ సైనిక వ్యవస్థను మొత్తం ధ్వంసం చేశాం. ఇప్పుడు దానికి కమాండర్లు లేరు. దీంతో చెదురుమదురు దాడులకు మాత్రమే పాల్పడుతోంది. ఇప్పుడు మధ్య గాజా, దక్షిణ గాజాలో దాని వ్యవస్థలను ధ్వంసం చేయడంపై దృష్టి సారించాం. దీనికి కొంత సమయం పట్టవచ్చు అని ఐడిఎఫ్ ప్రతినిధి డానియల్ హగారీ అన్నారు. హమాస్ మిలిటరీ వింగ్ కమాండర్ మహ్మద్ డెయిఫ్ ఫొటోను హగారీ విడుదల చేశారు. గాజా నుంచి స్వాధీనం చేసుకున్న 7 కోట్ల డిజిటల్ ఫైల్స్ నుంచి దీనిని గుర్తించామని చెప్పారు. ఇజ్రాయెల్ మోస్ట్ వాంటెడ్ లిస్టులో ఇతడు ఉన్నాడు. విడుదల చేసిన ఫొటోలో డెయిఫ్ కప్పు పట్టుకుని కనిపించాడు. గాజా ఆపరేషన్‌లో ఇప్పటివరకు 176 మంది సైనికులను కోల్పోయినట్లు హగారీ వెల్లడించారు. ఉత్తర గాజా నుంచి రాకెట్ కాల్పులు అప్పుడప్పుడు చోటు చేసుకొంటున్నా భారీ దాడులు చేసే సత్తా హమాస్‌కు లేదని వివరించారు. సెంట్రల్ గాజా ఉగ్రవాదులతో కిక్కిరిసిపోయిందని చెప్పారు. అక్కడ ఖాన్ యూనిస్ ప్రాంతంలో సొరంగాలతో భూగర్భ నగరమే ఉందన్నారు. ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టడంలో ఎటువంటి షార్ట్‌కట్‌లు ఉండవని వివరించారు. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌లో బెర్రీ కిబుట్జ్‌పై దాడికి పాల్పడిన హమాస్ నుస్రెత్ బెటాలియన్ కమాండర్ ఇస్మాయిల్ సిరాజ్, అతడి డిప్యూటీ అహ్మద్ వాహబ్‌లను తాజాగా సెంట్రల్ గాజాలో మట్టుబెట్టారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ అంతర్గత నిఘా వ్యవస్థ షిన్‌బెట్ ప్రకటించింది.


# డ్రోన్‌లు, క్షిపణులతో విరుచుకుపడిన రష్యా!



కీవ్, జనవరి 7: రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండేళ్లవుతున్నా పరిస్థితులు సద్దుమణగడం లేదు. కొన్నాళ్లపాటు స్తబ్దుగా ఉన్న రష్యా ఇటీవల కాలంలో మళ్లీ దాడులను తీవ్రం చేసింది. శనివారం రాత్రే 28 డ్రోన్‌లు, మూడు క్రూజ్ క్షిపణులతో విరుచుకుపడినట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. అందులో 21 డ్రోన్లను విజయవంతంగా కూల్చేసినట్లు ఆ దేశ వైమానిక దళం అధికారిక టెలిగ్రామ్ ఛానల్‌లో పోస్టు చేసింది. క్రూజ్ క్షిపణుల గురించి ప్రస్తావించలేదు. రష్యా ప్రధానంగా తూర్పు, దక్షిణ ఉక్రెయిన్ ప్రాంతాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపింది. శత్రువులు దాడి వ్యూహాన్ని మార్చారు. దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్, నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు అని ఉక్రెయిన్ వైమానిక దళ అధికార ప్రతినిధి యురీ ఇహ్నాట్ తెలిపారు.

శత్రు డ్రోన్లను చిన్నపాటి ఆయుధాలతోనే కీవ్ సేనలు ధ్వంసం చేశాయని, ఎయిర్ డిఫెన్స్ క్షిపణులను ఆదా చేశాయని ఆయన పేర్కొన్నారు. రష్యా తాజా దాడుల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని కీవ్ తెలిపింది. ఉక్రెయిన్ వ్యాఖ్యలపై రష్యా ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇటీవల కాలంలో రష్యా దాదాపు 300 క్షిపణులు, 200కి పైగా డ్రోన్లను ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి, 2022 నుంచి రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. ప్రపంచదేశాల ఒత్తిడి, రక్షణ శాఖ అధికారుల సూచన మేరకు రష్యా కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చినప్పటికీ, యుద్ధం కొనసాగుతూ ఉంది.

# భూటాన్ రాజకుటుంబం భూమినే కబ్జా చేసిన చైనా!



బీజింగ్, జనవరి 7: చైనా భూదాహానికి అంతులేకుండా పోయింది. మన పొరుగు దేశమైన భూటాన్ భూమిని చైనా భారీగా కబ్జా చేసింది. చరిత్ర పరంగా భూటాన్‌కు ఎంతో కీలకమైన బెయిల్ ఖెన్పెజోంగ్ ప్రాంతంలో ఏకంగా టౌన్‌షిప్‌లను నిర్మించడం ప్రారంభించింది. తాజాగా విడుదలైన ఉపగ్రహ చిత్రాలు ఈవిషయాన్ని చెబుతు న్నాయి. దీనిపై 'యూనివర్సిటీ ఆఫ్ లండన్'కు చెందిన ఎస్‌ఒఎఎస్ ప్రొఫెసర్ రాబర్ట్ బార్నెట్ స్పందించారు. 'అక్కడి (భూటాన్‌లోని) చారిత్రక ప్రదేశంపై చైనా ప్రతినిధులు అనుమానాస్పద ప్రకటన చేశారు. బలహీనమైన పొరుగు దేశం కావడంతో.. స్పందించడానికి పరిమిత అవకాశాలు మాత్రమే దానికి ఉన్నాయి.' అని పేర్కొన్నారు. దీనిపై స్పందించడానికి భారత్‌లోని భూటాన్ ప్రతినిధి జనరల్ వెట్సోప్ నాంగ్యాల్ నిరాకరించారు. చర్చలు జరుగుతున్న వాటిపై బహిరంగం ప్రకటనలు చేయడం తమ ప్రభుత్వ విధానాలకు విరుద్ధమన్నారు.

2020 నాటి ఉపగ్రహ చిత్రాలతో పోలిస్తే బెయిల్ ఖెన్పెజోంగ్ ప్రాంతం పూర్తిగా మారిపోయింది. ఇక్కడ భారీ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. లోయల్లో కూడా నిర్మాణాలున్నాయి. తాజాగా చాతమ్ హౌస్ జియో ఇంటెలిజెన్స్ పరిశోధకులు మాట్లాడుతు 'భూటాన్ రాజ కుటుంబం పూర్వీకుల వారసత్వం ఈ పర్వతాల్లో ఉంది. ఇప్పుడు చైనాను ఆపేంత శక్తి ఆ ప్రభుత్వానికి లేదు' అని పేర్కొన్నారు. ఇటీవల జకర్‌లుంగ్ లోయల్లో డ్రాగన్ చేపట్టిన అక్రమ నిర్మాణాల ఉపగ్రహ చిత్రాలు విడుదలయ్యాయి. ఒకవైపు సరిహద్దు వివాదంపై భూటాన్‌తో అధికారికంగా చర్చలు జరుపుతూ.. మరోవైపు దాని భూభాగంలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ చైనా ద్వంద్వ వైఖరి అనుసరిస్తోంది. భారత్, చైనా సైనికుల మధ్య 2017లో తీవ్ర సైనిక ప్రతిష్ఠంభన నెలకొన్న డోక్లామ్ సరిహద్దులోని భూటాన్ భూభాగంలో కట్టడాలను చైనా చురుగ్గా కొనసాగిస్తూ పెద్ద సంఖ్యలో ఇళ్లను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది.

# బతకడం కంటే జైల్లో చనిపోవడమే మేలు!

## జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయెల్



ముంబయి, జనవరి 7: జీవితంపై ప్రతి ఆశను కోల్పోయాను. ప్రస్తుత స్థితిలో జీవించడం కంటే జైలులో మరణిస్తేనే మంచిదేమో అని కెనరా బ్యాంక్‌లో రూ.538 కోట్ల మోసం చేసిన కేసులో నిందితుడైన జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయెల్ ఇక్కడి ప్రత్యేక కోర్టులో కన్నీటి పర్యంతమయ్యారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గత యేడాది సెప్టెంబర్ 1న ఆయన్ను అరెస్టు చేసిన సంగతితెలిసిందే. బ్యాంకు మోసంకేసులో ఆయనకు సంబంధం ఉందని ఇడి వాదనలు వినిపించింది. ప్రస్తుతం ఆయన ఆర్థర్ రోడ్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ప్రత్యేక న్యాయమూర్తి ఎంజి దేశ్‌పాండే ఎదుట ఆయన బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయన్ను కోర్టులో ప్రవేశపెట్టగా, తన వ్యక్తిగత వాదనలువినాలని నరేశ్‌గోయల్ న్యాయ మూర్తిని కోరారు. అందుకు ఆయన అనుమతి ఇవ్వడంతో బాధాతప్త హృదయంతో రెండు చేతులూ జోడించి తన ఆవేద నను వెలిబుచ్చారు. న్యాయస్థానంవద్ద రోజు వారీగా వాదనల్ని నమోదు చేసే రికార్డుల్లో ఆయన మొత్తం శరీరంలో నిరంతర ప్రకంపనలు వస్తున్నాయని, ఆరోగ్యంకూడా బాగోలేదని నమోదు చేయడం గమనార్హం.

నేను ఆయన మాటలు ఓపికగా విన్నాను. మాట్లాడుతున్నప్పుడు ఆయన్ని గమనించాను. ఆయన శరీరంలో ప్రకంపనలు చూశాను. ఆయన నిలబడేందుకు కూడా సాయం కావాల్సి వస్తోందని న్యాయమూర్తి పేర్కొన్నారు. తాను ఎంతో బలహీనమయ్యానని, జెజె హాస్పిటల్‌కు పంపించడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. జెజె హాస్పిటల్‌కు పంపేబదులు జైలులో చనిపో యేందుకు అనుమతించాలని వేడుకున్నారు. న్యాయస్థానానికి వ్యక్తిగతంగా వచ్చి హాజరయ్యేందుకు కూడా శరీరం సహకరించడం లేదని, భౌతిక హాజరు నుంచి మినహాయించాలని కోరారు. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై సరైన చర్యలు తీసుకో వాలని ఆయన న్యాయవాదులకు కోర్టు ఆదేశాలిచ్చింది. ఆయన బెయిల్ పిటిషన్‌పై ఇడితన స్పందన తెలియజేయడంతో తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది.

# మోడీ కేబినెట్లోకి కుమారస్వామి: అర్జున రాయబారం



బెంగళూరులోఆదివారం మాజీ ప్రధాని దేవెగౌడతో సమావేశమైన కేంద్ర మంత్రి అర్జున ముండా

బెంగళూరు,జనవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటక నుంచి జెడిఎస్‌తో పొత్తుపెట్టుకుని ఉమ్మడిగా పోటీ చేయాలని బిజెపి కేంద్ర నాయకత్వం నిర్ణయించటంతో ఇక్కడ బెంగళూరులో కేంద్రమంత్రి అర్జునముండా మాజీ ప్రధాని దేవెగౌడతో సమావేశమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం కేంద్రమంత్రి దేవెగౌడ నివాసానికి చేరుకుని చర్చించారు. ఇటీవల జరిగిన అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించటంతో వివిధ రాష్ట్రాల్లో ప్రధానమైన ప్రాంతీయ పార్టీలను బిజెపి అక్కున చేర్చుకొంటుంది. దీంట్లో భాగంగా కర్ణాటకలో 28స్ధీట్లలో జెడిఎస్‌తో పొత్తు పెట్టుకుని పోటీచేయాలని నిర్ణయించింది. ఈలోగా అయిదురాష్ట్రాల ఎన్నికల్లో పోటీచేసి గెలుపొందిన కేంద్రమంత్రులు ఖాళీచేయగా మిగిలిన శాఖలకుగాను కర్ణాటక నుంచి జెడిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్‌డి. కుమారస్వామిను కేంద్ర మంత్రివర్గంలోనికి తీసుకుని ఇక్కడ బిజెపి అత్యధిక సీట్లు గెలిచేలా వ్యూహం పన్నినట్లు సమాచారం. ఈమేరకు ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ దేవెగౌడతో చర్చించారు. తన కుమారుడికి కేంద్ర కెబినెట్లో చోటుకల్పిస్తే ఇరుపార్టీల పొత్తు కొనసాగుతుందని షరతు విధించారు. తదనంతరం కేంద్ర మంత్రి అర్జున ముండాను రాయభారానికి పంపారు. కర్ణాటకలోని అడవి గొల్లలు (కాడుకురుబ) ఎస్టీ జాబితాలోనికి చేర్చేలా దేవెగౌడతో చర్చించేందుకు వచ్చానని తెలిపారు. పాత మైసూరు ప్రాంతం జిల్లాల్లో సిద్ధరామయ్య ప్రాతినిధ్యం వహించే కురుబ కులానికి దగ్గరగా ఉన్న అడవి గొల్లలకు ఎస్టీగా రిజర్వేషన్లు కల్పిస్తే సిఎం దూకుడుకు కళ్లెం వేయవచ్చున్న ఆలోచన కూడా ప్రధానికు ఉండి ఉండవచ్చు.

వ్యూహంలో భాగంగానే అటు కుమార స్వామిని కేంద్ర మంత్రివర్గంలోనికి తీసుకోవటం ఇటు కాడుకురుబ కులస్తులకు ఎస్టీ జాబితాలో రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇవ్వటం ద్వారా ఒకె దెబ్బకు రెండు పిట్టలను తమ గూటికి చేర్చుకునేందుకు మోడీ ప్రణాళికగా చెబుతున్నారు. కుమారస్వామి కెబినెట్‌లో చేరతారన్న వార్తలు ఇవాళ భగ్గుమన్నాయి.

# అదృశ్యమైన బాలికలు సేఫ్

## మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్

భోపాల్, జనవరి 7: రాజధాని భోపాల్ శివారులో వసతి గృహం నుంచి అదృశ్యమైన 26 మంది బాలికలు క్షేమంగా ఉన్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు. రాజధానికి 20 కిలోమీటర్ల దూరంలోని పర్వాలియా ప్రాంతంలో ఉన్న అంచల్ బాలికల వసతి గృహం నుంచి 26 మంది బాలికలు అదృశ్యమయ్యారన్న ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి వారు ఎక్కడున్నారో కనుక్కున్నారు. ఈ సంఘటనపై సిఎం మోహన్ యాదవ్ ఎక్స్ వేదికగా స్పందించారు. కనిపించకుండా పోయిన బాలికలను గుర్తించినట్లు తెలిపారు. అక్రమంగా నిర్వహిస్తున్న వసతి గృహాలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఎలాంటి రిజిస్ట్రేషన్లు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వసతి గృహాలపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ ఛైర్మన్ ప్రియాంక్ కనుంగో ఈ వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ చేయగా బాలికలు అదృశ్యమైన విషయం వెలుగులోకి వచ్చింది. మొత్తం 68 మంది బాలికల్లో 26 మంది తక్కువగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తించారు. వసతి గృహం డైరెక్టర్‌ను ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. దీంతో పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇంటిపై బెంగతోనే బాలికలు తమ నివాసాలకు వెళ్లారని భావిస్తున్నట్లు భోపాల్ రూరల్ ఎస్పీ ప్రమోద్‌కుమార్ సిన్హా మీడియాకు తెలిపారు. బాలికల అదృశ్యమైన వార్తలపై అంతకుముందు బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, తక్షణమే స్పందించిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 756

## ఐదుగురు మృతి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి7: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 756 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఐదుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,18,134కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,80,693మంది కోలుకోగా 4,049 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,392కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

08 సోమవారం, జనవరి 2024



# బిజెపి కి తొత్తులుగా ప్రాంతీయ పార్టీలు

... కాంగ్రెస్ నేత శీలం


మిగతా 7 లో

# ఉవ్వెత్తున ఎగసిన తెలుగు మహాసభలు

-అవధులు లేని ఆనందోత్సాహం.. ఆనంద బాష్పాలతో.. ముగిసిన తెలుగు మూడురోజుల పండుగ

-ముగింపు ఉత్సవానికి హాజరైన నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్

-తెలుగులో మాట్లాడాలి..సంతకం చేయాలి.. గవర్నర్ గణేశన్



మిగతా 7 లో

## ఒడిగోస్ సేవలు అభినందనీయం

### మాజీ ఎమ్మెల్సీ జూపూడి

**కాకినాడ రూరల్,జనవరి 7(ప్రభాతవార్త):**

మండలంలో రమణయ్యపేట గ్రామంలో నిరుద్యోగ యువతీ యువకులకు సాఫ్ట్ వేర్ రంగంలో నూతన కొలువులు అందిస్తున్న ఒడిగోస్ సంస్థ సేవలు అభినందనీయమని ప్రభుత్వ న్యాయ సలహాదారులు, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు పేర్కొన్నారు. స్థానిక ఒడిగోస్ కార్యాలయంలో సీఈవో వారా వినోద్ అధ్యక్షతన నిర్వహించిన అభినందన సమావేశానికి ముఖ్య అతిథులుగా జూపూడి, సి వై ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మూర్తి రాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వార వినోద్ మాట్లాడుతు సిలికాన్ ఇండియా ఇంటర్నేషనల్ మ్యాగజిన్ గుర్తించిన టాప్ 10 ప్రామిసింగ్ ఇన్స్టిట్యూట్‌లలో ఒకటిగా ఒడిగోస్ నిలిచిందని తెలిపారు. అనంతరం జూపూడి ప్రభాకర్ రావు, మూర్తి రాజు సిలికాన్ ఇండియా షీల్డ్ బహుకరించి ఒడిగోస్ సంస్థ కేలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సాఫ్ట్ వేర్ రంగంలో అత్యంత ఉన్నత ప్రమాణాలతో నాణ్యతతో కూడిన శిక్షణ అందిస్తూ విద్యార్థుల ఉద్యోగ సాధనలో విశిష్ట కృషి చేస్తున్న ఒడిగోస్ కి లభించిన గుర్తింపుపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో రాజమండ్రి ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్.ఓ.డి. డా.పి.వి.వి.సత్యనారాయణ, వైసిపి నాయకులు జంగా గగారిన్, కామేష్, భీమా రావు, జానకి రామ్ చౌదరి, విక్లిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా హక్కుల సదస్సు జయప్రదం చేయాలి

### -జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మొయ్యేటి సూర్యప్రకాష్ రావు.

**ప్రత్తిపాడు జనవరి 7 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రులు జెడి శీలం, ఎం ఎం పల్లంరాజు, నేతృత్వం లో ప్రజా హక్కుల సదస్సును జిల్లా కేంద్రమైన కాకినాడలో ఏర్పాటు చేశారు.రాజ్యాంగ స్ఫూర్తినీ విలువలను నిర్వీర్యం చేస్తూ బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలన విధానాన్ని ఖండిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ, రాజ్యాంగ పరిరక్షణకు ప్రజా హక్కుల రక్షణ సమాలోచన సదస్సులను రాష్ట్రమంతటా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా కాకినాడ జిల్లాలో కళా వెంకట్రావు భవనం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు అనగా సోమవారం ఉదయం 10:30 నిమిషాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మొయ్యేటి సూర్య ప్రకాష్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా అందరూ విచ్చేసి సమావేశాన్ని జయప్రదం చేయాలని సూర్య ప్రకాష్ రావు కోరారు. ఈ కార్యక్రమానికి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కొరివి వినయ్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ సాకే శంకర్ మరియు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని వారి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తెలియజేయవలసిందిగా సూర్యప్రకాష్ రావు కోరారు

# రామతత్వంతో జీవితం సాఫల్యం

## నాగులపల్లి లో విరాట్ హిందూ సమ్మేళనం

**యు.కొత్తపల్లి, జనవరి 7 ప్రభాతవార్త :**

రామనామ తత్వంతో జీవితం సాఫల్యం అవుతుందని కమలానంద భారతి స్వామి ప్రబోధించారు. మండలంలోని నాగులపల్లి లో ఆదివారం విరాట్ హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పురుషుడు, పితృ వాక్య పరిపాలకుడు శ్రీరామచంద్రమూర్తి ధర్మనిష్టను అనుసరిస్తూ జీవితాలను సార్థకం చేసుకోవచ్చని సూచించారు. శ్రీరామ శ్రీరామచంద్రమూర్తి ఆలయ నిర్మాణానికి ఎందరో తమ శక్తికి మించి కృషి చేశారన్నారు. నేటి సమాజంలో రామ తత్వాన్ని అనుసరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. మనిషిలో ఉన్న స్వార్థ చింతనను వదిలి పెట్టడానికి రామ నామమే శరణ్యం అన్నారు. అయోధ్య నుండి వచ్చిన అక్షతలను గ్రామ గ్రామాన ప్రతి గృహానికి పంచుతూ తమ రామభక్తిని చాటుకుంటున్నారన్నారు. జనవరి 22వ తేదీన అయోధ్యలో జరగనున్న రాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని గ్రామంలోనూ ఉన్న రామాలయాలలో పూజలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు భజన సంఘాల సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో హిందూ ధర్మ రక్షా సమితి రాష్ట్ర అధ్యక్షులు చేదులూరి గవరయ్య , విభాగ్ ప్రచారక సోము, భారీ స్థాయిలో గ్రామస్తులు పాల్గొన్నారు.





# సామాజిక సాధికారత జగనన్నతోనే సాధ్యం..

నాటి స్వర్ణయుగాన్ని గుర్తుకు తెస్తున్న వైసిపి పాలన..

సామాజిక సాధికార బస్ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు,ఎంపీలు..

బూరుగపూడిలో ఆశేష జనవాహిని మధ్య నేతల ప్రసంగాలు..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,జనవరి 7 ప్రభాతవార్త..**

రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీలకు పదవులు అందించి సామాజిక సాధికారత సాధించిన ఘనత ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని బీసీ సంక్షేమ శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం బూరుగుపూడిలో సామాజిక సాధికార యాత్ర సందర్భంగా రాష్ట్ర మంత్రులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, హోంమంత్రి తానేటి వనిత, గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున,బాపట్ల ఎంపీ నందిగం సురేష్,రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,సినీ నటుడు ఆలీ తదితరులు పాల్గొన్నారు. రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 తర్వాత స్వర్ణ యుగంగా వైసీపీ పాలన సాగుతుందని, అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజకీయంగా ఆర్థికంగా చేయూతనిచ్చిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో నూరు శాతం అమలు చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనని దీనికి తోడు వెనుకబడిన వర్గాలను చట్ట సభలకు పంపించిన ఘనత కూడా జగనన్న ప్రభుత్వందేనన్నారు. హోం శాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేసి, నేరాలను అదుపులోకి తీసుకువచ్చి మహిళల కోసం వైసీపీ ప్రభుత్వం నూతన చట్టాలను తీసుకొచ్చిందన్నారు. ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రతిపక్షాలన్నీ భూస్థాపితం కాబోతున్నాయని, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, మరి కొద్ది నెలల్లో జరగబోయే ఎన్నికల ద్వారా తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందని అన్నారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలుచేసి సంక్షేమం సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు తిరిగి కొనసాగాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరిగి ఎన్నుకోవలసిన అవసరం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు చిరకాల కోరిక అయిన సీతానగరం- రాజమహేంద్రవరం రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మిస్తున్నామని, గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేస్తే రూ.1100 కోట్లతో అభివృద్ధి పనులు, మరో పదకొండు వందల కోట్లకు పైగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా రూ.91 కోట్లతో తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ నిర్మిస్తున్నామని, రూ.215 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, వైసిపి ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి ఎన్నడూ జరగలేదన్నారు. తాను, తమ కుటుంబం కేవలం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పూర్తిస్థాయిలో పనిచేస్తున్నామని, దివంగత నేత జక్కంపూడి రామ్మోహన్ రావు పేరును చిరస్థాయిగా నిలిచిపోయే కార్యక్రమాలు మాత్రమే తాము చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పాలకమండలి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, నియోజకవర్గ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి కి తొత్తులుగా ప్రాంతీయ పార్టీలు

**అమలాపురం,జనవరి7,ప్రభాతవార్త.**

భారతీయ జనతా పార్టీకి దానికి విధేయతగా రాష్ట్రంలో ఉన్నటు వంటి మూడు ప్రాంతీయ పార్టీల అభిప్రాయాలు నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా లలోను సమావేశాలు నిర్వహిస్తున్నామని కేంద్ర మాజీ మంత్రి,సీనియర్ కాంగ్రెస్నేత జెడి శీలం పేర్కొన్నారు. ఇండియా కూటమిని బలపరిచే పక్షాలతో ప్రజాస్వామిక సంఘాల ప్రతినిధులతో కాంగ్రెస్ పార్టీ సమాలోచన సమావేశంలో భాగంగా డిసిసి అధ్యక్షుడు కామన ప్రభాకరరావు అధ్యక్షతన షాదిఖానాలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన శీలం మాట్లాడుతూ ప్రజాసంఘాలు, రాజకీయంగా అవస్థ రూపాన్ని పంచుకుంటున్న టువంటి అనేక పార్టీలు సిపిఐ, సిపిఎం, సిపిఎంఎల్, బహుజన పార్టీ, ప్రజా రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా,ప్రజాసంఘాలు, అంబేద్కర్ వాదులు,యువకులు, రైతు సంఘాలు,మహిళా సంఘాలు అందరూ కలిసి ఒక సమాలోచన చేస్తున్నామన్నారు. ఈ రాజ్యాంగం మార్పులకు మనం ప్రేక్షకుల్లాగా ఉందామా అనిఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బిజెపికి ఓటు లేదు కానీ వాళ్ళకి 25 ఎంపీలు కావాలని మూడు పార్టీల ను భయపెడుతున్నారని బిజెపి పై మండిపడ్డారు. వారి పొత్తులకు ఒకరి ముందు ఒకరుగా వెళుతున్నారని ఒక పార్టీ ఈ రాష్ట్రంలో 175 సీట్లు నాకే కావాలంటుందని అంటే ఇది ప్రజాస్వామ్యమా నిరంకుశత్వమా అని ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరపున నెలరోజుల నుండి సంప్రదింపులు జరిపి ఒక టీం ఏర్పాటు చేసుకొని మొత్తం ఒక పదిమంది కలిసి అన్ని జిల్లాలు పర్యటిస్తున్నామన్నారు. ప్రజల నాడికాంగ్రెస్ రావాలి మార్పు కావాలని కోరుతున్నారన్నారు. మండల,నియోజకవర్గ,గ్రామ స్థాయిలలో ప్రజలను చైతన్యం చేయాలని,తెలుగుదేశం,వైసీపీ, బిజెపి పార్టీలు ముగ్గురు కలిసి ఎందుకు రాజధాని నిర్మించలేక పోయారని అసమర్థతా,లేకపోతే కావాలని చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా ఇస్తామంటే ఐదేళ్లు కాదు, పదేళ్లు ఇస్తానన్నటువంటి ప్రబుద్ధులు ఏమయ్యారన్నారు.కాంగ్రెస్ ఏమో ఆస్తులు కూడా పెడితే అక్కడ కేంద్రంలో బిజెపి ఇక్కడ రాష్ట్రంలో అమ్మేటువంటి ప్రయత్నం చేస్తున్నారన్నారు. చట్టంలో ఉన్నటువంటి అన్ని అంశాలు ఎందుకు పూర్తి చేయలేదని డబ్బు ఎందుకు ఇవ్వలేదని ఇచ్చిన డబ్బు ఏమైంది ఇవన్నీ కూడా ప్రజలు అడుగు తున్నారన్నారు. కాంగ్రెస్ తరపున ఒక గొంతుకగా మేము వస్తున్నాం మా అందరికీ కూడాచాలా ఉత్సాహంగా ఉందన్నారు. కాంగ్రెస్ లీడర్ లు అందరు కూడా ముందుకు వస్తున్నారని,ప్రజలు ముందుకు వస్తున్నారని షర్మిల కూడా కాంగ్రెస్లో జాయిన్ అవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం పెరిగిందన్నారు.మేము ఐదు గ్యారెంటీ లతో కర్ణాటకలో గెలిచాం,ఆరు గ్యారెంటీలతో తెలంగాణలో గెలిచాం ఇప్పుడు 7 గ్యారెంటీలు మేము ఎపీకి ఇవ్వబోతున్నాం అన్నారు. కాంగ్రెస్ గెలవబోతోందని ఒకటి పోలవరం, రెండు అమరా వతి రాజధాని, మూడో ది ప్రత్యేక హోదా, నాలుగు విశాఖ ఉక్కు,ఐదు రాయలసీమ, ఉత్తర కోస్తా ప్రత్యేక ప్యాకేజీ, ఆరు,ఏడు బీసీలకు,దళితులకు ప్రత్యేక మేనిఫెస్టో ఉంటుందని ప్రకటించారు.దళితులకు, క్రైస్తవులకు రక్షణ, మీ అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతో మాత్రమే చేయగలుగు తుందన్నారు. ఇందులో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్,ఎపిసిసి ఉపాధ్యక్షులు కొరివి వినయ కుమార్, శ్రీపతి ప్రకాష్, ఎస్సీ విభాగం రాష్ట్ర ఛైర్మెన్ సాకే శంకర్, జిల్లా ఎస్సీ విభాగం ఛైర్మన్ వడ్డి నాగేశ్వర రావు, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, సీపీఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు, సీపీఎం నాయకులు కారెం వెంకటేశ్వర రావు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు ఎన్. ఎం. ఋషి, బళ్ళ సత్యనారాయణ, అమ్ అద్మీ పార్టీ లోకడ వరద రాజ సాంచి, రైతు నాయకులు అయితా బత్తుల ఉమా మహేశ్వర రావు, మేలుకో ఆంధ్ర ప్రదేశ్ నాయకులు ఎస్. కే. అన్సారి, పలు ప్రజా సంఘాల నాయకులు నక్కా భాస్కర్ రావు, ఎస్. ఎల్. ప్రసాద్. మీరా మొహిద్దీన్, రేవు తిరుపతి రావు, బోనం సత్తిబాబు, నిమ్మకాయల సురేష్, జంగా బాబూరావు, జాన్ విక్టర్ నంద, కఆయితా బత్తుల సుభాషిణి, మహమ్మద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండోరోజు కొనసాగిన ప్రజాఉత్సవాలు

**యానం జనవరి 7, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి పర్యాటకశాఖ, వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న 20వయానాం ప్రజాఉత్సవాలు రెండోరోజు ఆదివారం రాత్రి కొనసాగాయి. స్థానిక బాలయోగి స్పోర్ట్ కాంప్లెక్సోలో వేదికపై నిర్వహిస్తున్న ఉత్సావాల్లో భాగంగా ముందుగా కలకత్తా గ్రూప్చు డ్యాన్సాకార్యక్రమాలు నిర్వహించారు. బీర్ కల్సా గ్రూప్, అమెరికా గాట్ టాలెంట్ ఫేమ్ వారిచే జరిగిన టాలెంట్లో సైతం నిర్వహించారు. అనంతరం భారతీయ సాంప్రదాయదుస్తులతో ప్రముఖ మోడల్చే నిర్వహించిన ఫ్యాషన్లో నిర్వహించారు. ఫల, పుష్పప్రదర్శన సైతం కొనసాగింది. ఆదివారం సెలవు కావడంతో ఈ ప్రదర్శన చూసేందుకు జనాలు వచ్చారు. ఫ్లవర్షిలో ఏర్పాటుచేసిన వందలాది రకాల పుష్పాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢీల్లీప్రతినిధి యమ్ కృష్ణారావు, పరిపాలన అధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం, ఎస్పీ రఘు నాయగం తదితరులు పాల్గొన్నారు.




# మాతృ భాష ఆవశ్యకత గుర్తిద్దాం

## -తెలుగు మహాసభల ముగింపు సభలో జస్టిస్ శేషసాయి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 7: (ప్రభాతవార్త):**

మాతృ భాషఆవశ్యకత గుర్తించి అందుకు అనుగుణంగా నడవాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వేంకట శేషసాయి సూచించారు. గైట్ కళాశాల వేదికగా ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభల ముగింపు సందర్భంగా ఆదివారం సాయంత్రం జరిగిన సభలో విశిష్ట అతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షర వ్యవసాయంతో తెలుగు భాషకు వన్నె తెచ్చిన నన్నయ విగ్రహం ఒకవైపు, వ్యవసాయంతో సిరులు పండించడానికి దోహదపడ్డ సర్ ఆర్థర్ కాటన్ విగ్రహం మరోవైపు పెట్టి నిర్వహించిన ఈ సభలు అద్వితీయమని అన్నారు. ఏ జాతి తమ భాష , సంస్కృతి రక్షించుకోదో ఆ జాతికి మనుగడ ఉండదని మహాత్మాగాంధీ అన్న మాటలను ఆయన ఉటంకిస్తూ, మాతృ భాషను మరువరాదన్నారు. కళలు, సాహిత్యం మంచితనాన్ని, మానవత్వాన్ని తట్టిలేపుతాయని, తద్వారా శాంతి నెలకొంటుందని ఆయన అన్నారు. శాంతి ఫరిఢవిల్లినపుడు ఆర్థికంగా కూడా వృద్ధి చెందుతామని ఆయన అన్నారు. మనిషి జీవన ప్రయాణం అమ్మ పొత్తిళ్లనుంచే కనుక అమ్మ భాష అంటామే తప్ప నాన్న భాష అని అనడం లేదని ఆయన పేర్కొన్నారు. అమ్మ భాషను నేర్చుకోవాలని ఆయన సూచించారు. మహా భారత రచన ఉద్దేశ్యం అదే .. సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ పాండవుల మాదిరిగా ఐకమత్యంగా ఉండి, బలాన్ని పెంపొందించు కోవాలని ప్రజలకు చెప్పడానికే రాజరాజ నరేంద్రుడు తెలుగు లో మహాభారత రచన చేయించాడని విశ్లేషించారు. విదేశీ పాలకుల కారణంగా మనదైన భాష, సంస్కృతి విచ్ఛిన్నం అవుతున్న విషయాన్ని గమనించి ప్రజల్లో ఐక్యత పెంచడానికి, బలాన్ని ప్రోది చేసుకోడానికి నన్నయ చేత శ్రీకారం చుట్టించిన మహాభారత ఆంధ్రీకరణ తర్వాత కాలంలో తిక్కన, ఆతర్వాత ఎర్రాప్రగడ పూర్తిచేశారని, దీనికి మనుమసిద్ధి, ప్రోలయ వేమారెడ్డి ఊతమిచ్చారని ఆయన వివరించారు. ఇదే విషయాన్ని నేటి పాలకులు కూడా గ్రహించి ఒకరు అనుసరించిన విధానాన్ని మరొకరు కొనసాగిస్తే దాని ఫలితాలు ప్రజలకు అందుతాయని ఆయన సోదాహరణంగా పేర్కొన్నారు. తెలుగు మహాసభలు అద్వితీయం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు ఎలక్ట్రానిక్ మీడియా, సినీ నటుడు అలీ మాట్లాడుతూ డా గజల్ శ్రీనివాస్, డా. చైత్యన్య రాజు ప్రపంచ తెలుగు మహాసభలను అద్వితీయంగా నిర్వహించారని ప్రశంసించారు. గోదావరి తీరం ఆతిధ్యానికి, అనురాగానికి, ఆప్యాయతకు మారుపేరని ఆయన అన్నారు.అందరూ తెలుగు భాష నేర్చుకోవాలని ఆతర్వాతే మిగిలిన భాషలు నేర్చుకోవాలన్నారు. తెలుగువాడైన మాజీ ప్రధాని పివి నరసింహారావు 14భాషల్లో పండితుడని ఆయన గుర్తుచేశారు. 45ఏళ్లుగా చిత్రసీమలో ఉంటున్న తాను తెలుగు తమిళ మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో దాదాపు 1250సినిమాల్లో నటించానని ఇప్పుడు నేపాలీ సినిమాలో కూడా చేస్తున్నానని చెప్పారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చినా తెలుగు భాషలోనే మాట్లాడుకోవాలని సూచించారు. విద్యార్థుల మధ్య తెలుగు మహాసభలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రెబెల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి మాట్లాడుతూ మాతృ భాష విలువను తెలుసుకుని అందరూ మాతృ భాష నేర్చుకోవాలన్నారు. తెలుగు మహాసభలను నిర్వహించి తనను ఆహ్వానించినందుకు డా గజల్ శ్రీనివాస్, డా చైతన్య రాజు లకు ఆమె కృతజ్ఞతలు తెల్పారు.

# అవుట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతా

## ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం జనవరి 7, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో గత 13 ఏళ్లుగా సేవలు అందిస్తున్న అవుట్సోర్సింగ్ సిబ్బంది బకాయి జీతాలు విడుదల చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ పేర్కోన్నారు. ఆదివారం ఆయన స్థానికి జిజిహెచ్ వద్ద 44 నెలల బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన చేస్తున్న సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ సిబ్బంది డిమాండ్లు న్యాయసమ్మతంగా ఉన్నాయని ప్రజాఉత్సవాలలో పాల్గోనేందుకు ఈనెల 8న వస్తున్న సిఎం రంగసామి దృష్టికి బకాయిజీతాల సమస్యను తీసుకువెళ్లేలా ఆయనకు వినతిపత్రం ఇద్దామన్నారు. కోవిడ్ సమయంలో సైతం విధులు నిర్వహించిన వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏకపక్షంగా విధులనుంచి తొలగించేలా ప్రయత్నిస్తే తాను అండగా ఉంటానని అవుట్సోర్సింగ్ సిబ్బందికి ఆయన హామీ ఇచ్చారు.



# రాజకీయ పునర్జన్మ ఇచ్చింది వైయస్ జగన్

## మాజీ మంత్రి, వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం

**గండేపల్లి జనవరి 7 (ప్రభాతవార్త):**



తనకు రాజకీయ పునర్జన్మ ఇచ్చింది వైయస్ జగన్ అని మాజీ మంత్రి,జగ్గంపేట వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తోట నరసింహం అన్నారు. గండేపల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద మండల వైఎస్ఆర్సిపి ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగ్గంపేట వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తోట నరసింహం మాట్లాడుతూ తనకు మరోసారి రాజకీయ పునర్జన్మ ఇచ్చి నందుకు రుణపడి ఉంటాను అన్నారు. మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే తన ముందున్న లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు పదేళ్లపాటు దూరంగా ఉన్నప్పటికీ తనపై ఎంతో అభిమానం ఉంచి ఆదరిస్తున్నందుకు జీవితాంతం రుణపడి ఉంటాను అన్నారు. కొంతమంది నాయకులు విమర్శలు చేస్తున్నారని వాటికి నేను జవాబు ఇచ్చే పని లేదన్నారు. తాను ఏనాడు ఏ నాయకుడిని విమర్శించలేదని, ప్రజలు సమస్యలు పరిష్కరిస్తూ వారికి సేవ మాత్రమే చేశానన్నారు. అనవసరంగా తనను విమర్శించి లేపి తన్నించుకోవద్దని హెచ్చరించారు.తాను చేసిన అభివృద్ధి ఏంటో పుస్తక రూపంలో ప్రచురించి ఉందని కావాలంటే దానిని విమర్శించిన నాయకులకు పంపిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో తోట రాంజీ, ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, మద్ధి పట్ల రామకృష్ణ,ఒమ్మి రఘురాం, ఒబిన్ని సత్యనారాయణ, గుల్లా ఏడుకొండలు, రామకుర్తి మూర్తి,తాళ్లూరు మధు కుమార్,ఒబిన్ని వీరబాబు, సాని పిని తారకం, ఎస్ఏ గఫూర్, గుల్లా ఏడుకొండలు, కుంచే చినబాబు, బిట్రా గిరిబాబు,రమణ, తొండపు రమణారెడ్డి,పరిమి వెంకటేశ్వరరావు, అడబాల నూకరాజు, గేద్దం రామకృష్ణ,తారకం, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# రేవు శ్రీను కు వేగుళ్ళ లీలాకృష్ణ సంతాపం

**మండపేట రూరల్ జనవరి 7, ప్రభాతవార్త**

రామచంద్రపురం వైసీపీ నాయకులు పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) ను మండపేట నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ ఆదివారం కోటిపల్లి లో పరామర్శించారు. రేవు శ్రీను మాతృమూర్తి పప్పుల సూర్యకాంతం ఇటీవల పరమపదించారు. ఈ నేపథ్యంలో మాతృ వియోగంతో బాధపడుతున్న శ్రీను ను కోటిపల్లి గ్రామంలో వారి స్వగ్రామం పరామర్శించారు. అనంతరం ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకొంటూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన ప్రగడ సానుభూతి తెలియజేశారు.



మొదటి పేజీ తరువాయి

# ఉవ్వెత్తున ఎగసిన తెలుగు మహాసభలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 7 (ప్రభాతవార్త):**

అంతర్జాతీయ 2వ తెలుగు మహాసభలు ఉవ్వెత్తున ఎగసి అశేషంగా జనం తరలి వచ్చి మూడు రోజుల పాటు జరిగిన తెలుగు పండుగకు భాషాభిమానులు కవిపండితులు కళాకారులు విద్యార్దిని విద్యార్థులు నిర్వాహకులు మంత్ర ముగ్ధులయ్యారు.తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం

గైట్ కళాశాల వేదికగా ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలు సందడి చేసి ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. శ్రీ రాజరాజ నరేంద్ర, నన్నయ,నారాయణ భట్టు పేరిట మూడు వేదికలు ఏర్పాటుచేసి నిర్వహించిన ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కవితా పఠనం, వివిధ సాహితీ ప్రక్రియలపై సదస్సులు ఆకట్టుకున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాలనుంచి తెలుగువారు ఈ సభలకు హాజరయ్యారు. చివరిరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీ రాజరాజ నరేంద్ర వేదిక అలరించింది.వివిధ స్కూల్స్ విద్యార్థులు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. మధ్యాహ్నం ప్రారంభమైన ముగింపు సభకు నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ ముఖ్య అతిధిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం గవర్నర్ లా గణేశన్ మాట్లాడుతూ తప్పనిసరిగా తెలుగులో మాట్లాడు కోవాలని, తెలుగులోనే సంతకం చేయాలని నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ సూచించారు. గైట్ కళాశాల వేదికగా ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలు సందడి చేసి ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. శ్రీ రాజరాజ నరేంద్ర వేదికపై ముగింపు సభకు ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృ భాష తెలుగు పరిరక్షించాలంటే కేవలం మాటలకే పరిమితం కాకుండా ఈ మహాసభల తర్వాత అందరూ తమ తమ ఇళ్లల్లో తెలుగులోనే మాట్లాడుకోవడం అలవర్చుకోవాలన్నారు. బ్యాంకు ఖాతాలో సంతకం ఎలా ఉన్నా ఇక నుంచి తెలుగులోనే సంతకం చేయాలన్నారు. ప్రతిఒక్కరూ వారి భాష, సంస్కృతి పరిరక్షించుకోవాలన్నారు. పద్యం, అవధానం, కథ, నృత్యం, శిల్పం ఇలా ఎన్నో ప్రక్రియలున్న తెలుగు భాష గురించి సుందర తెలుగు అని తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి పేర్కొన్నారని లా గణేశన్ గుర్తుచేశారు. తమిళనాడులో చాలా ప్రాంతాలు తెలుగు , తమిళం భాషలు మిళితమైన ఉన్నాయని, శివకాశి వంటి చోట్ల పూర్తిగా తెలుగే మాట్లాడతారని లా గణేశన్ చెప్పారు. శాంతములేని సౌఖ్యము లేదు వంటి కృతులు తమిళనాట వినిపిస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు. విదేశీ పాలనలో దెబ్బతిన్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరించుకోవాలని ఆయన అన్నారు. ఆదిశగా అడుగులు పడుతున్నాయని ఆయన సోదాహరణంగా వివరించారు. భారత్ అన్ని రంగాల్లో పురోగమిస్తోందని ప్రస్తుతం ఐదవ స్థానంలో ఉన్న భారత్ మూడవ స్థానానికి చేరుతుందన్నారు. ఇందుకోసం మన శక్తి సామర్థ్యాలను వినియోగించాలని ఆయన సూచించారు. 2047నాటికి భారత్ అద్వితీయ శక్తిగా ఎదగగలదని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆకుల వేంకట శేషసాయి, జస్టిస్ యు దుర్గాప్రసాదరావు , విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్, విశిష్ట అతిధులుగా హరజరయ్యారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డా గజల్ శ్రీనివాస్ స్వాగతం పలికి నిర్వహించిన ఈ సభకు చైతన్య విద్యాసంస్థల అధినేత డా చైతన్య రాజు అధ్యక్షత వహించారు. ఎపి ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు , సినీ నటుడు అలీ, మంత్రి మేరుగ నాగార్జున, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీ ఇల్లా వెంకటేశ్వరరావు, రెబెల్ స్టార్ కృష్ణరాజు సతీమణి శ్యామలాదేవి, బిజెపి పూర్వ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కలికివాయి సుజాతరావు, సినీ గేయరచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, నన్నయ యూనివర్సిటీ విసి ఆచార్య కె పద్మరాజు, తదితరులు అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా నటుడు అలీ, వేదాంతం రాధేశ్యాం శర్మ, ఉప్పలపాటి శ్యామలాదేవి, ఎన్ ఆర్ ఐ ప్రేమ్ స్వరూప్ లకు నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ చేతుల మీదుగా పూర్ణకుంభ పురస్కారాలు అందజేశారు. విజయడైరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, విహెచ్ పి నాయకులి తటవర్తి కృష్ణమూర్తి, శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ అధినేత రావిపాటి మదన గోపాలస్వామి, అలాగే డా అనసూరి పద్మలత, డా శ్రీనివాస్ దంపతులకు కృతజ్ఞతాంజలి సత్కారాలు చేసారు.డా చైతన్యరాజుకు అభినవ రాజరాజ నరేంద్ర బిరుదుతో సత్కారం డా చైతన్య రాజును గజమాలతో, భారీ ప్రశంసా పత్రంతో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ చేతులమీదుగా అభినవ రాజరాజ నరేంద్ర బిరుదుతో డా గజల్ శ్రీనివాస్ సత్కరించారు. రవివర్మ, శశి వర్మ, మంతెన కేశవరాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, ఆంధ్రసారస్వత పరిషత్ ముఖ్య సలహా దారు కె. రామ్ప్రసాద్, తెలుగు మహాసభల సమన్వయ కర్త సునంద రమేష్, శతావధాని కడిమెళ్ళ వరప్రసాద్, ధవేజీ, కోట్ల కనకేశ్వరరావు, అపుస్మ అధ్యక్షుడు సుంకవల్లి మురళి, సుమేధ రాజు, ఆకుల ప్రకాష్, బర్ల సత్యనారాయణ, తీగల రాజా, నటుడు గౌతమ్ రాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.





# అందరి చూపు జనసేన వైపు

## -యువ నాయకులు పవన్ కుమార్.

**సీతానగరం డిసెంబర్ 7 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ జనసేన వైపు చూస్తున్నారని యువ నాయకులు తోట పవన్ కుమార్ అన్నారు. మండలంలో ఇనుగంటి వారి పేట గ్రామంలో అనేక మంది యువకులు జనసేన పార్టీలో చేరారు. వారందరికీ జనసేన కండువా కప్పి పవన్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రం అన్ని రంగాలలోనూ వెనకబడిందని యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా జనసేన అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. రాజానగరం నియోజకవర్గంలో జనసేనకు బత్తుల బలరామకృష్ణ కు ప్రజాదరణ పెరుగుతుందని పార్టీలో చేరుతున్న యువత దానికి నిదర్శనమని అన్నారు. అనంతరం సీతానగరంలో కరణం ప్రసాద్, కొడమంచిలి శ్యామలరావు, సింగవరం ముళ్ళ మణికంఠ తదితరులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అయోధ్య రామాలయ పూజిత అక్షింతల శోభా యాత్ర.

**మామిడికుదురు.జనవరి07 ప్రభాతవార్త.**

అయోధ్య రామాలయ పూజిత అక్షింతల శోభా యాత్ర ఆదివారం మండలం లోని నగరం గ్రామంలో జరిగింది.ఆర్.ఎస్.ఎస్.వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ శోభాయాత్ర నగరం శివాలయం నుండి ప్రారంభమై స్థానిక పెట్రోల్ బంక్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర సాగింది. అయోధ్య రామాలయం నుండి వచ్చిన అక్షింతలు కలశ లలో వేసి ఆ కలశలు శిరస్సు పై పెట్టుకొని శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రలో గ్రామ ప్రముఖ్ తాటికాయల చిన వెంకటేశ్వరరావుతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు,చిన్నారులు జై శ్రీ రామ్ అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. శివాలయం ప్రాంగణం అంతా శ్రీరామ నామ స్మరణతో మార్మోగింది.



# స్టేట్ స్కూల్ గేమ్స్ లో యానం అండర్ 19 విద్యార్థులకు ప్రథమ స్థానం

**యానం జనవరి 7, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం కారేకల్ లో జనవరి 7 నుంచి జరుగుతున్న స్టేట్ స్కూల్ గేమ్స్ ఛాంపియన్షిప్లో అండర్ 19 విభాగంలో యానం విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. అండర్ 19 బాలుర బ్యాడ్మింటన్ విభాగంలో బి సూర్యకిరణ్ మణికంఠ, చింత సాత్విక్ ముఖేష్ కుమార్ లు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలను యానం విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ పాము సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు నక్కల సుబ్బన్న, ఐ వి కే మోహన్, జల్లి చంద్రశేఖర్, వడ్డీ వరప్రసాద్, కొప్పనాతి భాస్కర్ పాల్గొన్నారు.




# ఉచిత బస్సు ప్రయాణం పథకం హామీని విరమించుకోవాలి..

## అంబాజీపేట ఆటో కార్మికులు శాంతియుత ర్యాలీ..

**అంబాజీపేట, జనవరి 7, ప్రభాతవార్త..**

రాష్ట్రంలో అధికార,ప్రతిపక్ష పార్టీలు మహిళలకు ఆర్టీసీ బస్ లో కల్పిస్తామన్న ఉచిత ప్రయాణం పథకం హామీని విరమించుకోవాలని అంబాజీపేట ఆటో కార్మికులు కోరారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో ఆదివారం శాంతియుత ర్యాలి చేపట్టారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నిర్ణయంతో ఆటో కార్మికులు రోడ్డున పడతారని, ఇప్పటికే కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఈ పథకంతో ఆటో వాలాలు గిరాకీలులేక ఆటోలను నిలిపివేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.కొంతమంది ఆటో కార్మికులు బిక్షాటన చేస్తుంటే కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. అన్నపూర్ణగా పేరుపొందిన ఆంధ్రప్రదేశ్లో అన్న%శీ% లేక ఆకలితో ఎవరూ మరణించకూడదనే మా భావన అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న ఎందరో విద్యార్థులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. అంబాజీపేట మండలంలో సుమారు 200 ఆటోలున్నాయని,వీటిపై వందలాది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ నిర్ణయాన్ని విరమించుకోవాలని ఆటో కార్మికులు కోరారు. అనంతరం జిల్లా ఆటో యూనియన్ పిలుపుమేరకు రా! కదలిరా.. కార్మిక! జయహో ఆంధ్రా ఆటోవాలా...అంటూ అమలాపురం వై జంక్షన్కు శాంతియుతంగా ఆటోలపై బయలుదేరారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సంఘాల నాయకులు, ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# జనసేనపార్టీపై నమ్మకం పెరుగుతోంది

## పిఠాపురం ఇంచార్జీ ఉదయ్ శ్రీనివాస్

**యు.కొత్తపల్లి, జనవరి 7 ప్రభాతవార్త :**


జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి రాష్ట్రం తో పాటు, పిఠాపురం నియోజకవర్గంలో రోజు రోజుకు ప్రజల్లో నమ్మకం, ఆదరణ పెరుగుతోందని జనసేన పార్టీ నియోజక వర్గ ఇంచార్జి తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ అన్నారు. స్థానిక పాత తహశీల్దారు కార్యాలయం సమీపంలో గవర రాంబాబు, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి ప్రతి రోజూ పెద్ద ఎత్తున పార్టీ లోకి చేరికలు ఉంటున్నాయన్నారు. అంతేకాకుండా పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తుంచుకుంటుందని తెలియజేశారు. జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ పై నమ్మకంతో జన సైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో చేరుతున్నారన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతే దీనికి కారణం అన్నారు. కార్యక్రమంలో మాదేపల్లి శ్రీను, సానా నాగు, మత్స అప్పాజీ సానా లోవరాజు, కొణమర్తి రాంబాబు, పలువురు జనసైనికులు పాల్గొన్నారు.



# దళిత వైసిపి మంత్రులకు, ఎమ్మెల్యేలకు సిగ్గులేదు!

## రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్

**గోకవరం జనవరి 7 ప్రభాత వార్త**



వైసిపి కండువా మీ మెడలో కుక్క గొలుసు లాంటిది! దళిత పౌరుషం మీకు ఉంటే వై.సి.పీని వీడండి! రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదని సీఎం జగన్ లేనిపోని కుంటి షాకులతో ఆ ఎమ్మెల్యేలను ట్రాన్స్ఫర్లు, హూస్టింగులు, రీ పోస్టింగుల లేదా పీకి పారేయడం జరిగింది. మీకు సరైన పనిష్మెంటే జరిగింది. మీకు దళిత ప్రజలు ఓట్లు వేస్తే మీరు రెడ్లకు కట్టు బానిసలై,వారు కాళ్ళ కింద చెప్పులైనారు . సీఎం జగన్ మీకు టిక్కెట్ లేదనగానే వెంటనే మీకు కులం గుర్తొచ్చిందా? నాలుగున్నర సంవత్సరాలుగా దళితులను ఈ ప్రభుత్వం ఊచ కోత కోస్తూ ఉంటే మీరెవరు నోరు మెదపలేదు. ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేస్తే మీరు అనంతబాబు కి బొకీలు ఇచ్చి స్వాగతం పలికి ర్యాలీలో పాల్గొన్నారు. డాక్టర్ సుధాకర్, కిరణ్, బత్తిన శ్రీను, శృంగ వృక్షంలో దళితుడి హత్య, ఇంకా రాష్ట్రవ్యాప్తంగా దళితుల మీద దమనకాండ జరిగితే ఏ రోజు మీరు నోరు విప్పి మాట్లాడలేదు. అయినా మీ పనితీరు బాగోలేదని తీసేశారు. అయితే రెడ్లు, మిగతా ఎమ్మెల్యేల పనితీరు బాగుందా? చదువుకొని పదవులు చేస్తూ వాళ్ళు చెప్పినట్లు మీరు ఎందుకు విన్నారు. 49 వేల కోట్ల రూపాయలు సబ్ ప్లాన్ నిధులు ఈ ప్రభుత్వం దారి మళ్లిస్తే మీరు చేతకాని వారిలా మౌనంగా ఉన్నారు. ఈ ప్రభుత్వం మీ గొంతు నొక్కింది. ప్రభుత్వాన్ని నిలదీసే దమ్ము మీకు లేదు.ఎస్సీ కార్పొరేషన్కు పైసా ఇవ్వలేదు. కనీసం కుర్చీ కూడా లేదు. రాష్ట్రవ్యాప్తంగా దళితులకు ఈ ప్రభుత్వం ఇంత అన్యాయం చేస్తూ ఉంటే మీరు ఏ రోజు మాట్లాడలేదు. జగన్కు విధేయులుగా ఉన్నారు. ఇప్పుడు మీరు కూరలో కరివేపాకు లాంటివారు. దళిత ఎమ్మెల్యేల పనితీరే బాగోలేదా? మిగతా రెడ్లు పనితీరు బాగుందా? అంటే మీరు కట్టు బానిసలా? మీకు టిక్కెట్ లేదనగానే దళిత పదం గుర్తొచ్చిందా? సిగ్గు ఉంటే వైసీపీని వీడి బయటకు రావాలని రాష్ట్ర టి.డి.పి ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ పిలుపునిచ్చాడు.

# నిలువెళ్లా నిర్లక్ష్యం

## ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోని విద్యుత్ శాఖ

**అల్లవరం, జనవరి 07 (ప్రభాతవార్త) :**



సామంతకుర్రు గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే ప్రధాన ట్రాన్స్ ఫార్మర్ నిర్వాహణాలోపంతో గ్రామంలో విద్యుత్ సరఫరాను నిలుపుదలచేయలేని దుస్థితి ఏర్పడింది. ట్రాన్స్ ఫార్మర్ లోకి విద్యుత్ ను నిలుపుదలచేసే పరికరాలు పనిచేయకపోవటంతో ఈ ట్రాన్స్ ఫార్మర్ ఆపాలంటే పక్కగ్రామాలకు వెళ్లి విద్యుత్ సరఫరా నిలుపుదలచేయాల్సిన పరిస్థితి. దీంతో గ్రామంలో ఏ ప్రమాదం జరిగినా విద్యుత్ సరఫరాను నిలుపుదలచేయలేని పరిస్థితి. గతంలో ఇదే అంశంపై విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా తాత్కాలిక మరమత్తులు చేశారు. తాజాగా అదీపనిచేయకపోవటంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇదే సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెలుతున్నా ప్రయోజనం ఉండటంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లైన్ మేన్ కు చెబితే ఎ.ఇకి చెప్పమని ఎ.ఇని అడిగితే లైన్ మేన్ చేస్తారంటూ కాలం వెల్లదీస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తక్షణం తమ ట్రాన్స్ ఫార్మర్ వద్ద మరమత్తులు చేపట్టి ట్రాన్స్ ఫార్మర్ కు విద్యుత్ ను నిలుపుకునే సౌకర్యం ఏర్పాటుచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సమస్య వల్ల గ్రామంలో వీధి లైట్లు సైతం వేయలేని దుస్థితి ఏర్పడింది. ఉన్నతాధికారులు కల్పించుకుని సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# గోగన్నమఠం లో ఉచిత మెగా వైద్య శిబిరం.

**మామిడికుదురు.జనవరి07 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని గోగన్నమఠం గ్రామంలో భూపతిరాజు భరత్ వర్మ స్మారకార్థం ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 200 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు.గుండె,కిడ్నీ,ఊపిరితిత్తులు,నరాలు,లివర్,బి.పి,షుగర్,ఈసీజీ,థైరాయిడ్ తోపాటు సాధారణ వైద్య పరీక్షలను వైద్యులు భూపతిరాజు అశోక్ వర్మ, ప్రసాద్ రాజు,స్వప్న నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.అవసరమైన వారికి రక్త పరీక్షలు,యూరిన్ పరీక్షలు కూడా చేశారు.మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాల ద్వారా సేవలు అందించడం ఆనందంగా ఉందని మాజీ జడ్పిటీసీ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ,మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు భూపతిరాజు లక్ష్మి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భూపతిరాజు సత్తిబాబు రాజు,నడింపల్లి శ్రీనివాసరాజు,అల్లు సింహాద్రి,సాగి సత్యనారాయణ రాజు,కృష్ణంరాజు భూపతిరాజు సతీష్ రాజు పాల్గొన్నారు.



# ఘనంగా యోగ ఆశ్రమం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**అమలాపురం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త.**

స్టానిక శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. యోగా గురువు డాక్టర్ యోగా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా ప్రముఖ వైద్యులు డా. శ్రీమన్నారయణరావు, సామాజిక సేవకురాలు బి.రాధమ్మ , పోలిశెట్టి అనంతలక్ష్మీ, పట్టణ ఎస్సై జోష్, ఏఎస్సై కె.సత్యనారాయణ లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా యోగా శ్రీనివాస్ కృషి ని అభినందించారు. ఈ కార్యక్రమం లో దువ్వూరి సుబ్బలక్ష్మి తో పాటు కార్యక్రమం నకు విచ్చేసిన పెద్దల లను శాలువాలతో, షీల్డు బహూకరించి ఘనంగా సత్కరించి సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో యోగ శిష్యులు, యోగా అభిమానులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో వివాదం

## మొగళ్లమూరులో ఉద్రిక్తత

**అల్లవరం, జనవరి 07 (ప్రభాతవార్త) :**

మండలంలోని మొగళ్లమూరులో సెంటర్ లో శనివారం రాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు వ్యక్తులు ఏర్పాటుచేశారు. అయితే ఇదే విషయంపై మరికొందరు డయల్ 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో పోలీసులు వచ్చి విగ్రహాన్ని తొలగించారు. దీంతో దళిత సంఘాలు ఆందోళన బాటపట్టాయి. ప్రభుత్వ స్థలంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే ఇబ్బంది ఏంటని ప్రశ్నిస్తున్న దళిత సంఘాలు నిరసనకు దిగాయి. ఉదయం నుంచి విగ్రహాన్ని తొలగించిన స్థలంలో స్థానిక మహిళలు దళితసంఘాల నాయకులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. దీంతో మొగళ్లమూరులో పోలీసుల మోహరించారు. ఏది ఏమైనా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళిత సంఘాలు పట్టుపడుతున్నాయి. గతంలోనూ ఈ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహా ఏర్పటు వ్యవహారం వివాదాస్పదమైంది. తాజాగా మళ్లీ విగ్రహా ఏర్పాటుతో మళ్లీ గ్రామంలో ఉద్రిక్త పరస్థితి తలెత్తింది. స్థానికంగా మొగళ్లమూరులోనే ఉన్న అమలాపురం ఎంపీ చింతా అనురాధ క్యాంపు కార్యాలయంలో ఇరువర్గాలు, అధికారులు నాయకులుతో చర్చలు నిర్వహిస్తున్నారు.




# తదుపరి తెలుగు మహాసభలు అమరావతిలో

## -అందరికీ ధన్యవాదాలు - పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 7 (ప్రభాతవార్త):**

రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆంధ్ర సారస్వత పరిషత్ పక్షాన అధ్యక్షుడు డా గజల్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ముగింపు సభలో ఆయన భావోద్వేగంతో మాట్లాడుతూ కృతజ్ఞతకు గడువు తేదీ ఉండదన్నారు. సభలు జరపడానికి ఏర్పాట్లు చేసిన డా చైతన్య రాజుకు అలాగే మహాసభల నిర్వహణకు భరోసా ఇచ్చి సహకరించిన ఆడిటర్ వి భాస్కరరామ్ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. మహాసభలకు నాందిగా అపుస్మా సహకారంతో తెలుగు వైభవ శోభా యాత్ర రాజమండ్రిలో నిర్వహిస్తే పదివేల మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆయన చెప్పారు. ఈ మహాసభలకు వచ్చిన ఆయా రాష్ట్రాల గవర్నర్ లకు, హైకోర్టు న్యాయమూర్తులకు, విశ్రాంత న్యాయమూర్తులకు, హాజరైన వివిధ రంగాల ప్రముఖులకు, మహాసభలకు సహకరించిన వదాన్యులకు, మహాసభల నిర్వహణలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెల్పారు. మూడవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు అమరావతిలో జరపనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే బాలలతో తెలుగు ప్రక్రియలు చేయిస్తామని ఆయన చెప్పారు. కాగా తెలుగు మహాసభలకు హాజరుకాలేకపోయినప్పటికీ హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ పంపిన వీడియో సందేశాన్ని వేదికపై విన్పించారు.

# కటిక చీకట్లో గిరిజన సంక్షేమ

## బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు:

## భోజనాలు కూడా చీకట్లోనే......

**రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త.**

అల్లూరి సీతారామరాజు జిల్లా, రాజవొమ్మంగి మండలం, జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో 160 మంది గిరిజన విద్యార్థినులు శనివారం, ఆదివారం కూడా విద్యుత్ సౌకర్యం లేక చీకట్లోనే భయపడుతూ గడిపారు. ఆదివారం రాత్రి చీకట్లోనే భోజనాలను దీపాల వెలుగులో చేయాల్సి వచ్చింది. ఆదివారం ఉదయం రాజవొమ్మంగి ఏఇ చినబాబుకు ప్రభాతవార్త ఫోన్ సమాచారం తెలపగా లైన్ ఇన్స్పెక్టర్ వచ్చి సమస్య చూసి వెళ్లి లైను వేయగా మరలా వెంటనే సమస్య ఏర్పడింది. ఆదివారం రాత్రి ఫ్రాంచైజీ వర్కరు రాఘవ వచ్చి సమస్యను చూసి తన వలన పరిష్కారం కాదని చెప్పి వెళ్లిపోవడం జరిగింది. రాజవొమ్మంగి ఏఇ, రంపచోడవరం ఏఇ, రాజమహేంద్రవరం ఎస్ ఇ దృష్టికి సమస్యను ప్రభాతవార్త తీసుకుని వెళ్లడం జరిగింది. నేరుగా ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ కూడా సమస్యను అధికారులకు తెలిపారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాల్సిన విద్యుత్ సిబ్బంది మైదాన ప్రాంతాల్లో ఉంటున్నారని, ఉన్నత స్థాయి అధికారులకు తెలిసినా కనీసం పట్టించుకోని దాఖలాలు లేవు. విద్యుత్ సమస్య ఏర్పడితే ఎవరికి చెప్పుకోవాలో తెలియక వినియోగదారులు అయోమయం చెందుతున్నారు. టోల్ ఫ్రీ నెంబర్ కూడా ప్రచారానికి నోచుకోలేదు. విద్యుత్ సిబ్బంది మైదాన ప్రాంతాలలో నివాసాలు ఉండడానికి ఉన్నతస్థాయి అధికారులు సహకారం పుష్కలంగా ఉంది.



# 48వ డివిజన్లో అయోధ్య రాముని అక్షతలు

## పంపిణీ చేసిన భాజపా నేతలు

**కాకినాడ రూరల్, జనవరి 7(ప్రభాతవార్త):**

కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని 48వ డివిజన్లో కవి కొండల భీమ శేఖర్ ,గౌతు చిన్నారావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులతో కలిసి అయోధ్య శ్రీరాముని అక్షతలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా హాజరైన బిజెపి నాయకులు వేటుకూరి సూర్యనారాయణ రాజు, ముత్తా నవీన్ కృష్ణ, రంబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతీయులందరూ ఎన్నో వందల సంవత్సరాల నుండి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే సమయం ఆసన్నమైందని ,ఆ పరమ పావనుడు అయోధ్య రాముడు ఆలయం ప్రారంభోత్సవం ఈ నెల 22వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఆ దేవదేవుని దివ్యధాముని శ్రీరాముని అక్షింతలు ప్రతి ఇంటికి పంపిణీ చేసి ఆ శ్రీరాముని కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరికి ఉండే విధంగా అక్షతలు, ఫోటో, కరపత్రం ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. ఈనెల 22వ తేదీన అయోధ్య రాముడు కొలువు దీరిన దివ్య దామ ప్రారంభోత్సవానికి నేను సైతం అనే విధంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిలో 5 దీపములు వెలిగించి నేను సైతం ప్రారంభోత్సవంలో పాల్గొన్నాను అనే సంకేతాన్ని అయోధ్య రామునికి పంపించే విధంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఆ రోజున ఈ అక్షింతలు తలపై వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కవికొండల చలపతి ,త్రినాథ్ ,పవన్ ఆలయ పూజారులు ,రామ భక్తులు పాల్గొని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ స్వామి వారి పల్లకి ప్రతి ఇంటికి ఊరేగించారు.



# ఘనంగా ఫూలే జయంతి

**అమలాపురం టౌన్, జనవరి 07 3.**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఆంధ్రప్రదేశ్ బి సి ఉద్యోగులు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి రెడ్డి సత్య నాగేంద్ర మణి సత్యనారాయణ మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే స్త్రీ స్వేచ్ఛ ,విద్య మరియు హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని,కృషిని కొనియాడారు. కుడుపూడి భాగ్యలక్ష్మి, బి. రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కలిసి సాగుదాం.. విజయం సాధిద్దాం..

## పి.గన్నవరం వైసీపీ ఇన్చార్జి వేణుగోపాలరావు..

**అంబాజీపేట,జనవరి 7, ప్రభాతవార్త..**

కలిసి సాగుతూ విజయాన్ని సాధిద్దామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పి.గన్నవరం నియోజకవర్గంలో మరోసారి వైసిపి జెండా ఎగరవేసేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటినుండే ఎన్నికల కథనరంగంలోకి దిగాలని ఉమ్మడి తూర్పు జిల్లా పరిషత్ చైర్మన్, పి.గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి విప్పర్తి వేణుగోపాలరావు పిలుపునిచ్చారు. అనారోగ్యానికి గురై అంబాజీపేటలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావును వేణుగోపాలరావు ఆదివారం పరామర్శించారు. పి.గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాలరావు అంబాజీపేటకు వస్తున్నారని సమాచారం రావడంతో మండల వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో ఎంపీపీ ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వేణుగోపాలరావు మాట్లాడుతూ వైసిపి అధినాయకుడు, ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 2న తనను పి.గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారని, 2012 నుండి సుదీర్ఘ కాలంగా వైసీపీలో కొనసాగుతుండడంతో గ్రామస్థాయి కార్యకర్తల నుండి నియోజకవర్గస్థాయి నాయకుల వరకు అందరితో మంచి పరిచయాలు ఉన్నాయన్నారు. అందరి సమన్వయంతో ముందుకుసాగి వైసిపిని అధికారంలో తీసుకువచ్చేందుకు కృషి చేద్దామన్నారు.పి.గన్నవరంలో నివాస గృహం వద్ద వైసీపీ శ్రేణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, త్వరలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పర్యటించి వైసీపీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకు వస్తానన్నారు. అనంతరం విప్పర్తి వేణుగోపాలరావును మండల పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, గంగలకుర్రు సర్పంచి కాండ్రేగుల శ్రీనివాసరావు, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, ఎంపీటీసీ వదలి కృష్ణమూర్తి, నాయకులు కొర్లపాటి కోట బాబు, వాసంశెట్టి పెదబాబు,ముత్తాబత్తుల మణిరత్నం, ఉందుర్తి నాగబాబు, రాయుడు కృష్ణ మహేష్, మట్టపర్తి రాము, మైలా ఆనందరావు,వెన్నపు రాంబాబు, నందెపు సూరిబాబు, మట్టా వెంకటేశ్వరరావు, నేదునూరి ఏసుబాబు, వీరిని గోపాలం, చింతపల్లి వెంకటేశ్వరరావు, పితాని శెట్టి, వాకపల్లి శ్రీను, కేతా రాజు, మట్టపర్తి బాలాజీ, పితాని వీరాస్వామి,మట్టపర్తి హరి, దంగేటి బుల్లబ్బులు పాల్గొన్నారు.



# మానవతా స్వచ్ఛంద సేవలకు పలువురి అభినందనలు

**అమలాపురం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త.**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జిల్లా పరిషత్ పాఠశాల నందు మానవతా స్వచ్ఛంద సేవా సమితి 49 వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమలాపురం మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి రెడ్డి సత్య నాగేంద్ర మణి సత్యనారాయణ,మానవతా స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు,హైకోర్టు న్యాయవాది ముషిణి రామకృష్ణారావు,హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ మోకా బాలయోగి,మాజీ మంత్రి పరమట వీర రాఘవ,మాజీ ఎంపి బుచ్చి మహేశ్వరరావు, రాయుడు శ్రీరామ చంద్రమూర్తి, సినీ నటులు గుమ్మడి గోపాల కృష్ణ, నాగ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# విలువలను పెంపొందించేది మాతృభాషే

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 7 (ప్రభాతవార్త):**

మాతృ భాష విలువలను పెంపొంది స్తుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు దుర్గాప్రసాదరావు అన్నారు. గైట్ కళాశాల వేదికగా ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభల ముగింపు సందర్భంగా ఆదివారం సాయంత్రం జరిగిన సభలో విశిష్ట అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక, వైజ్ఞానిక అభివృద్ధితోపాటు భాష, సంస్కృతి పురోగమించినపుడే అసలైన అభివృద్ధికి కొలమానంగా మహాకవి శ్రీ శ్రీ కవితను ఉటంకిస్తూ చెప్పారు. సాహిత్యం, శిల్పం, సంపాదకీయం, కవితలు, అవధానం, పద్యం ఇలా ఎన్నో ప్రక్రియలున్న తెలుగు భాషను ప్రతి ఒక్కరూ నేర్చుకుని తమ ఇళ్లల్లో తెలుగులోనే మాట్లాడుకోవాలని ఆయన సూచించారు. తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుడు .. అంటూ వేమన శతకంలోని పద్యాన్ని ఆయన ప్రస్తావిస్తూ ప్రస్తుతం ఇలాంటి పద్యాలు చిన్నప్పటి నుంచి నేర్పక పోవడం వలన తల్లిదండ్రులను పట్టించుకోని పరిస్థితిలు సమాజంలో చూస్తున్నామని జస్టిస్ దుర్గా ప్రసాదరావు గుర్తుచేశారు.శ్రావణ కుమారుడు తన వృద్ధ తల్లిదండ్రులను కావిడిలో కూర్చోబెట్టి తీసుకెళ్లడం చిన్నపుడు పాఠాల్లో చదువుకున్నామని జస్టిస్ దుర్గాప్రసాదరావు చెబుతూ ప్రస్తుతం ఇలాంటి పాఠాలు లేవన్నారు. భర్తృహరి సుభాషితాలు, సుమతీ శతకం, వంటివి చిన్నపుడు నేర్పడం వలన వారి మనసులో మంచి భావాలు ఏర్పడి, పెద్దయ్యాక తల్లిదండ్రులను పట్టించుకుంటారని ఆయన అన్నారు. తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో చేర్చడం, గాలికి వదిలేయడం వంటి ఘటనలు చూస్తున్నామని ఆయన ప్రస్తావించారు. వివేకం నశించి , నీతి తప్పితే ఎంత అధః పాతాళానికి చేరతారో సోదాహరణంగా వివరించారు. మాతృ భాషను విస్మరిస్తే విలువలు పతనమై, అధోగతి పాలవుతామన్న విషయాన్ని గుర్తించాలన్నారు. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృ భాష అలవర్చాలని తద్వారా విలువలు పదుకొల్పవచ్చని ఆయన సూచించారు. ఈ మహాసభలను నిర్వహించిన డా గజల్ శ్రీనివాస్, డా చైతన్య రాజు లను జస్టిస్ దుర్గాప్రసాదరావు అభినందిస్తూ, ప్రభుత్వం కూడా చొరవ చూపించి జిల్లాకొక ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.

# అంగరంగ వైభవంగా ఐఎస్.టిఎస్ సంక్రాంతి సంబరాలు

## -విద్యతో పాటు సంస్కృతి సంప్రదాయాలు కలిగి ఉండాలి

## -జెఎన్.టియుకె డైరెక్టర్ వెంకటరెడ్డి, ఛైర్మన్ ఉపేందర్ రెడ్డి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 7 (ప్రభాతవార్త):**

విద్యార్థులు విద్యతోపాటు సంస్కృతి సంప్రదాయాలు కలిగి ఉండాలని జేఎన్టీయూకె అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ కె.వెంకటరెడ్డి,ఐఎస్.టిఎస్ కళాశాల ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి సూచించారు.ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ విద్యార్థిని లు,సిబ్బంది ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వైబ్రెంట్ ఈవెంట్లో రంగురంగుల రంగోలి పోటీలు, ఉత్తేజకరమైన గాలిపటాల పోటీలు జరిగాయి.అనంతరం పండుగ విందు పాఠశాల సమాజాన్ని స్నేహం, సంతోషం స్ఫూర్తిని తీసుకువచ్చింది.కళాశాల ఛైర్మన్ ఉపేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరావు ఈ వేడుకలకు అధ్యక్షత వహించి హాజరైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రంగోలి, పతంగుల పోటీల్లో పాల్గొన్నవారు తమ సృజనాత్మకతను ప్రదర్శించడంతో వాతావరణం ఉల్లాసంగా.. ఉత్సాహంతో.. కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొందిముఖ్య అతిథి జేఎన్టీయూకె అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ కెవెంకట్ రెడ్డి తన త్రిముఖ విధానంతో విద్యార్థులను ప్రేరేపించి, అగ్రశ్రేణి బహుళజాతి కంపెనీలలో స్థానాలను పొందడంలో కమ్యూనికేషన్, స్థిరత్వం సహకారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. 'వికసిత్ భారత్' చొరవను నడపడంలో భారత ప్రభుత్వం, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పరిపాలన చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమాలను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయడం, విద్యార్థుల నైపుణ్యం పెంపుదలలో ఆంధ్రప్రదేశ్ను ఇతరుల కంటే ముందు ఉంచినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అభినందించారు.వినూత్న రచనలకు గుర్తింపుగా వెంకట్ రెడ్డి మచిలీపట్నం ప్రాంతానికి చెందిన స్థానిక రైతు శ్రీ కృష్ణను సత్కరించారు. శ్రీ కృష్ణ చాతుర్యంతో ఉప్పునీటిని తాగడానికి యోగ్యమైన నీరుగా మార్చగల ప్లాంట్ను స్థాపించారు. వెంకట్ రెడ్డి ఐఎస్.టిఎస్ నుండి విద్యార్థులను శ్రీ కృష్ణ స్ఫూర్తిదాయకమైన ఉదాహరణను అనుసరించి రైతుల జీవితాలను మెరుగుపరిచేందుకు తమ ప్రయత్నాలను అందించాలని ప్రోత్సహించారు. రంగోలి పోటీలో విద్యార్థులు తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించి క్లిష్టమైన దృశ్యమానంగా అద్భుతమైన డిజైన్లను రూపొందించారు. ప్రకాశవంతమైన రంగులు క్లిష్టమైన నమూనాలు పాఠశాల ప్రాంగణానికి పండుగ స్పర్శను జోడించాయి, దృశ్యమానంగా సాంస్కృతికంగా గొప్ప వాతావరణాన్ని సృష్టించాయి. విశిష్ట అతిథులను చైర్మన్ ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ అనూష వంగాల, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరావు లు సత్కరించారు. సూరిబాబు, వైస్-ప్రిన్సిపాల్. వేడుకకు హాజరైనందుకు, వారి సహకారానికి ప్రశంసా చిహ్నంగా అతిథులను అందంగా రూపొందించిన మెమెంటోలతో సత్కరించారు.







# మల్లేపల్లి అన్నపురాజుపేటలో వైసీపీ నుండి టిడిపిలో చేరిక

## -జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపి తీర్థం

**గండేపల్లి జనవరి 7 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం మల్లేపల్లి అన్నపురాజిపేట లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది.లంక శ్రీను,కొల్లు త్రిమూర్తులు,తలారి బాబురావు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కలిమి శ్రీను, బలిరెడ్డి వెంకన్న, చిక్కాల తాతారావు,తాంద్రంగి శ్రీను, మండే శ్రీను,కల్లపల్లి బ్రహ్మం,కలిమి శివ, కలిమి నాగేశ్వరరావు, గొల్లపల్లి చక్ర రావు, చిక్కాల అప్పారావు,గొర్ల నాగేష్ తదితర కుటుంబాల వారు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరికి నెహ్రూ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ అన్నపురాజుపేటలో పార్టీలో చేరుతున్న వారందరూ పాత కొత్త కలయికతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.టిడిపి ఆవిర్భావం నుంచి అన్నపురాజుపేటలో తెలుగుదేశం పార్టీకి బలం తక్కువని ఈ ఆరు మాసాలు కాలంలో 20 కుటుంబాలకు ఒకసారి, ఇప్పుడు 30 కుటుంబాలతో చేరికలతో బలం పెరుగుతుంది అని అన్నారు. మీ అందరి సహకారంతో రేపు రాబోయే ఎన్నికల్లో గెలుపొంది. విజనరీ నాయకుడు చంద్రబాబు, పోరాటయోధుడు పవన్ కళ్యాణ్ నేతృత్వం ఏర్పడే సంకీర్ణ ప్రభుత్వం ఈ రాష్ట్ర అభివృద్ధి కి కొత్త బాటలు వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, య ర్రంశెట్టి బాబ్జి, గ్రంధి నాగ సుబ్రహ్మణ్యం, కాటేపల్లి భద్రం, దిడ్డి శ్రీను, బోండా శ్రీనుబాబు, తెలగరెడ్డి ప్రకాష్,భద్రరావు,గొల్లవిల్ల అప్పలరాజు, బద్ది సురేష్, గంధి నాగబాబు, పల్లపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు భాష వికాసానికి ప్రణాళిక

## - తెలుగు మహాసభల ముగింపు సభలో డా చైతన్య రాజు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 7 (ప్రభాతవార్త)**

తెలుగు భాషా వికాసానికి తనవంతు కృషి కొనసాగిస్తానని చైతన్య విద్యాసంస్థల అధ్యక్షుడు డా కెవివి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) ప్రకటించారు. గైట్ కళాశాల వేదికగా ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభల ముగింపు సందర్భంగా ఆదివారం సాయంత్రం జరిగిన సభలో ఆయన అధ్యక్షోపన్యాసం చేసారు. ఈ సభల నిర్వహణతో సరిపెట్టకుండా మాతృభాషా వికాసానికి తాను భాగస్వామ్యం వహిస్తానని చెప్పారు. ఇప్పటికే ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు, పద్మశ్రీ గరికపాటి నరసింహారావు, సినీ రచయిత విజయేంద్రప్రసాద్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, గజల్ శ్రీనివాస్ తదితరులతో చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించితిన్ ప్రణాళిక సిద్ధం అవుతుందని ఆయన సూచించారు. మహాసభలకు విచ్చేసి, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొనసాగుతున్న చతుర్వేద యాగం కాగా లోక కళ్యాణం విశ్వశాంతి కోరుతూ గైట్ కళాశాల ప్రాంగణంలో తెలుగు మహాసభల చెంతనే గత నాలుగు రోజులుగా టిటిడి సహకారంతో నిర్వహిస్తున్న శ్రీవారి వైభవ్నవం చతుర్వేద మహా యాగం ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఆకుల వెంకట శేష సాయి గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ మానవేంద్ర రాయ్ ఆదివారం సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య రాజు కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె రవికిరణ్ వర్మ , గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కె శశికిరణ్ వర్మ తదితరులు పాల్గొన్నారు. తిరుపతి వైఖానస చార్యులు బాలాజీ దీక్షితులు బ్రహ్మత్వంలోలో శ్రీవారి వైభవోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి నిత్య కైకేర్యలు జరుగుతున్నాయి ఈ శ్రీవారి వైభవం చతుర్వద మహాయాగం సోమవారంతో ముగుస్తుందని డా చైతన్య రాజు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలు ఉన్నట్టా.. లేనట్టా?

## 31వ తేదీతో ముగియనున్న సర్పంచ్‌ల పదవీకాలం

## ఎన్నికల నిర్వహణకు ఇసి రెడీ.. సిద్ధంగాలేని సర్కారు

## ఆరు గ్యారంటీలపైనే తెలంగాణ ప్రభుత్వ ఫోకస్

**ప్రభాతవార్త, వరంగల్ :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశాలు కనిపించడం లేదు. గ్రామ పంచాయతీ పాలక వర్గాల గడువు ఈ నెల 31తో ముగియనుంది. మరో 21 రోజుల్లో ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియనుండడంతో ఈలోపు ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నిలక నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించపోవడంతో క్షేత్రస్థాయిలోనూ కసరత్తు మందుకు సాగడం లేదు, ప్రభుత్వం ఇప్పటి కిప్పుడు ఆదేశాలు జారీ చేసినా నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహణ సాధ్యమయ్యే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.

**గ్రామాల్లో కోలాహలం**

జనవరి 31తో పంచాయతీ పాలన ముగుస్తుండ డంతో త్వరలో తిరిగి ఎన్నికలు నిర్వహిస్తారని ఆశావ హులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమం లో గ్రామాల్లో కోలాహలం ఉండ బోతుంది. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు గతంలో మాదిరిగానే మూడు దఫాలుగా నిర్వహించనున్నారు. వరంగల్ జిల్లాలో 323 గ్రామ పంచాయతీలు, 2816 వార్డులకు ఎన్నికలు జరుగునున్నాయి.

**కాంగ్రెస్ జోరు..**

ఇటీవల జరిగిన ఎన్నికల్లో జిల్లాలోని మూడు అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేసి జోరుమీద ఉంది. 2018 ఎన్నికల్లో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజవర్గా లను కైవసం చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్ని కల్లో ఘోర పరాజయం పాలైంది. మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ ఈసారి పంచాయతీ ఎన్ని కల్లో ఘనవిజయం సాధించి సత్తచాటాలని చూ స్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవాన్ని ఎదుర్కొ న్న తాజా మాజీ ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల ఎన్నికలు పెద్దసంకటాన్ని తెచ్చిపెట్టబోతున్నాయి.

**లోకసభ ఎన్నికల తర్వాతే..**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు, లోక్‌సభ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలుస్తోంది. ఈ సమయంలో పంచాయతీ ఎన్నికలకు పోతే నెల రోజుల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. దీంతో ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు సాధ్యం కాదు. ఈ విషయంలో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తుంది. అలాగే ఈ సారి రాష్ట్రంలో ఎక్కువ లోక్‌సభ సీట్లు సాధించాలన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం..ఈ లోపే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి అదే ఊపుతో పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ఉందని తెలుస్తోంది.

**ఆదేశాలు రాలేదు : కల్పన, పంచాయతీ అధికారి**

జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్లపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని జిల్లా పంచాయతీ అధికారి కల్పన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల కనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# అంగరంగ వైభవంగా కొమురెల్లి మల్లన్న కళ్యాణం

## హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు



స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకవస్తున్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి/ కొమురవెల్లి, జనవరి 7, ప్రభాతవార్త:** భక్తుల ఇలవేల్పు కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి క్షేత్రంలో ఆదివారం ఉదయం 10.45 నిమిషాలకు అంగరంగ వైభవంగా జరిగింది. వధువు తరపున మహాదేవుని వంశస్తులు కన్యా దానం చేయగా వరుడు తరపున పడిగన్నగారి వంశ స్తులు స్వీకరించారు. అనంతరం బలిజ మెడలమ్మ, గొల్ల కేతమ్మలను మల్లికార్జునుడు పెళ్లాడాడు. దేవాలయ ప్రాంగణంలోని తోట బావి వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ వేదిక వద్ద వైదికుల మంత్రోచ్చారణలు, భాజా భజంత్రీలతో స్వామి వారి కల్యాణాన్ని వెండి సింహాసనంపై కన్నుల పండువగా నిర్వహించారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని పీఠాధిపతి సిద్ధ లింగ రాజకేశి కేంద్ర శివాచార్య మహాస్వామి పర్యవేక్షణలో వేద పండితులు ఈ క్రతువును నిర్వహించారు.

స్వామి వారి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి అలయాన్ని సరా ్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకను తిలకించేందుకు రాష్ట్రంలోని భక్తులతో పాటు పక్క రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రభుత్వం తరపున దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పట్టు వస్త్రాలు సమర్పించారు. రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చారు. జనగామ, మేడ్చల్ ఎమ్మెల్యేలు రాజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌లు హాజరయ్యారు. అంతకు ముందు ఉదయం గ్రామ పంచాయతీ తరపున బియ్యం, పట్టు వస్త్రాలు సర్పంచ్ సార్ల లత కిష్టయ్య అధ్వర్యంలో కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. మల్లన్న నామస్మరణతో మార్మోగిన తోట బావి ప్రాంగణం కళ్యాణం అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకుని పులకరించిపోయారు. స్వామి వారి కల్యా ణోత్సవాన్ని వీరశైవ ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవంతో మూడు నెలల పాటు సాగే స్వామి వారి బ్రహ్మో త్సవాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ చట్టాల్లో మార్పులకు అధ్యయనం

## ఐసిఎస్ఐ ప్రెసిడెంట్ సిఎస్ మాన్షీగుప్తా

## శామీర్‌పేటలోని నల్సార్ లా వర్సిటీలో

## ముగిసిన జాతీయ పరిశోధన సదస్సు

**శామీర్‌పేట, జనవరి 7, ప్రభాతవార్త:** కార్పొరేట్ చట్టాలు, మార్పులు, అభి వృద్ధి, వాటాదారుల ప్రయోజనాల కోసం ప్రస్తుత చట్టాలలో మార్పులు తీసు కురావటానికి కార్ప్ కాన్ 2024లో అధ్యయం చేయటానికి మూడు రోజుల పాటు జాతీయ స్థాయిలో సదస్సును నిర్వహించామని ఇన్‌స్ట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసిఎస్ఐ) ప్రెసిడెంట్ సిఎస్ మాన్షీ గుప్తా పేర్కొన్నారు. శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో కార్పొరేట్ గవర్నెన్స్‌లో మొదటి జాతీయ పరిశోధన సదస్సు జరిగింది. ఐసిఎస్ఐ సిసిజిఆర్‌టి-హైదరాబాద్, నల్సార్ లా యూనివర్సిటీ ఆఫ్ లాతో కలిసి కార్ప్‌కాన్ 2024 అనే దానిపై మూడు రోజుల పాటు జాతీయ సదస్సును నిర్వహించారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో మూడు రోజుల పాటు జరిగిన సదస్సు ముగిసింది. ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐసిఎస్ఐ ప్రసిడెంట్ సిఎస్ మాన్షీ గుప్తా మాట్లాడుతూ ఐసిఎస్ఐ తన మొదటి ఎడిఆర్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో వచ్చె మార్చి 31లోగా ప్రారంభించి దేశం న్యాయపరమైన పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో మొత్తం పరిపాలన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 1.05లక్షల మంది కంపెనీల సెక్రటరీలు ఉండగ, కేవలం మన దేశంలోనే 71వేల మంది సెక్రటరీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. కంపెనీ సెక్రటరీల వృత్తిని ప్రోత్సహించటానికి నియంత్రించటానికి, అభివృద్ధి చేయ టానికి భారత ప్రభుత్వ కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ యాజమాన్యంలోని భారతదేశంలోని జాతీయ వృత్తిపరమైన సంస్థ, నల్సార్ యూనివర్సిటీ నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రిసెర్చ్ పబ్లిక్ లా స్కూల్, నేషనల్ లా యూనివర్సిటీతో కలిసి కార్పొరేట్ గవర్నెన్స్‌లో కార్ప్ కాన్ 2024 మొదటి జాతీయ సదస్సును నిర్వహించుకోవటం జరిగిందన్నారు. 168కంపెనీల సెక్రటరీలు, న్యాయవాదులు, న్యాయ నిపుణులు, మేధావులు ఈ సదస్సులో పాల్గొనటం జరిగిందన్నారు. కార్పొరేట్ చట్టాలు,పాలనలో అభివృద్ధిలు, పోకడలుపై సదస్సు జరగటం ప్రధాన సమ్మేళనం అని అన్నారు. కార్పోరేట్ గవర్నెన్స్‌లో అత్యుత్తమంగ ముందంజలో ఉన్న పరిశ్రమ నాయకులు, కార్పొరేట్ నిపుణులు, విధాన రూపకర్తలు పాల్గొనటం జరిగిందన్నారు. కార్పొరేట్ చట్టం, పాలనారంగంలోని తాజా పోకడలు, పురోగతులను చర్చించటానికి, విశ్లేషించటానికి సహచరులతో ఆలోచనలను మార్పిడి చేసుకోవటానికి విలువైన అంతర్మథష్టులను పొందటానికి నెట్‌వర్క్‌లో పాల్గొనటానికి ఒక వేధికగ ఈ సదస్సు కొనసాగిందని ఆయన అన్నారు. కాన్ఫరెన్స్ పరిశోధకులు, పండితుల నుంచి మొత్తం 60 పరిశోధన పత్రాల ప్రదర్శనలు జరిగి చర్చించటం జరిగిందన్నారు. అధ్యయనం చేసి వాటి తాజా ఫలితాలను సమర్పించటం జరిగిందన్నారు. కార్పొరేట్ చట్టం,ఫైనాన్స్‌లో ఆసక్తిని కల్గి ఉన్న రంగాలలో అవగాహన కల్పించటం జరిగిందని ప్రసిడెంట్ మాన్షీ గుప్తా వివరించారు. పరిశ్రమలు, విద్యా సంస్థలు రెగ్యులేటర్ల విజ్ఞానం నైపుణ్యాన్ని ఒక చోట చేర్చి అత్యాధునిక పరిశోధనలకు ఒక వేధిక కార్పొరేట్ చట్టం,పాలనకు దోహదపడు తుందన్నారు. న్యూఢిల్లీలోని కార్పొరేట్ గవర్నెన్స్‌లో ఎక్సలెన్స్ కోసం తన 23వ యుసిఎస్ఐ జాతీయ అవార్డులను అందించిం దన్నారు. ఐసిఎస్ఐ ఇంటర్‌నేషనల్ ఎడిఆర్ సెంటర్ ఒక కొత్త చొరవను అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించే ఉద్దేశంతో 50వ జాతీయ సమావేశంను ప్రారంభించామన్నారు. న్యాయ వ్యవస్థ నిర్మాణానికి దోహదపడు తుందన్నారు. న్యాయస్థానాలలో పెరిగిపోతున్న కేసులను తగ్గించటంలో సహాయపడుతుందని అసమానమైన వేగంతో న్యాయాన్ని అందిస్తుం దన్నారు. హైదరాబాద్‌లో ప్రారంభించాలనుకున్న మొదటి కేంద్రం మంచి మౌళిక సదుపాయాలు కల్గిన వివిధ నగరాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్న ఆలోచన ఉందన్నారు. ఐఎస్‌సిఐ దేశవ్యాప్తంగ 200ప్లస్ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు, త్వరలో ఓయు, కాకతీయ యూనివర్సిటీల్లోనూ తెలంగాణకు చెందిన మూడు యూనివర్సిటీలతో ఎంఓయులు కుదుర్చుకోవటానికి యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.శ్రీకృష్ణదేవరావు మాట్లాడుతూ నల్సార్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించటానికి సిద్దం అవుతుందన్నారు. ఈ సందర్భంగ సిటీ సెంటర్‌ను ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నల్సార్ లా యూనివర్సిటీ పట్ల మంచి ఆసక్తిని కనబర్చినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఆర్బిట్రేషన్ సెంటర్, మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభించటానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. నల్సార్‌లో జరిగిన జాతీయ సదస్సులో ఐసిఎస్ఐ వైస్‌ప్రసిడెంట్ సిఎస్‌బి నరసింహన్, ప్రోగ్రామ్ డైరెక్టర్ సిఆర్‌ఆర్ వెంకటరమణ పాల్గొన్నారు.




శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో జరిగిన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతున్న ఐసిఎస్ఐ ప్రసిడెంట్ సిఎస్ మాన్షీ గుప్తా,పాల్గొన్న వైస్‌ప్రసిడెంట్ సిఎస్‌బి నరసింహన్, నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.శ్రీకృష్ణదేవరావు, సిఎస్ఆర్ వెంకటరమణల దృశ్యం

# మున్సిపల్ చైర్మన్లకు కుర్చీ గండం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మున్సిపల్ చైర్మన్లకు కుర్చీ గండం ఏర్పడినట్లు అయింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు తమను పట్టించుకోలేదని, తాము ప్రతిపాదించిన పనులను చేయలేదని, సరైన రీతిలో అభివృద్ధి పనులు చేయలేదని ఆరోపిస్తూ అవిశ్వాసం వైపు అడుగులు వేస్తున్నారు. ఎలాగైన మున్సిపల్ చైర్మన్లకు కుర్చీ నుంచి దించాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. అందుకు అనుగుణంగా కౌన్సిలర్లను సమాయత్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లతో జతకట్టడం వల్లఅవిశ్వాసంపెట్టడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లో అవిశ్వాసం పెట్టాలనే ఉద్దేశంతో కౌన్సిలర్లు కలెక్టర్లకు వినతిపత్రం అందజేయడం చర్చనీయాం శంగా మారింది. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపల్ పాలకమండలి నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా అవిశ్వాసం పెట్టడానికి అవకాశం ఉండడంతో ఆ దిశగా అధికార పార్టీ నేతలు చక్రం తిప్పుతున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు

## అవిశ్వాసం వైపు కౌన్సిలర్ల అడుగులు

## మహబూబ్‌నగర్‌లో కలెక్టర్‌కు 31మంది వినతి

## బిఆర్ఎస్‌కు తలనొప్పిగా మారిన వ్యవహారం

చెందినవారే చైర్మన్లుగా కొనసాగుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలువురు మున్సిపల్ చైర్మన్ల పదవులకు ఎసరొచ్చింది. అందులో మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో 49వార్డులు ఉండగా అందులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో నలుగురు ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే చైర్మన్‌పై సొంత పార్టీ కౌన్సిలర్లే కాకుండా కాంగ్రెస్, ఎంఐఎం,బీజేపీ కౌన్సిలర్లతో కలిసి అవిశ్వాస తీర్మానం కోసం కలెక్టర్‌కు జి రవినాయక్‌కు శనివారం వినతి అందజేశారు. మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులుతోపాటు వైస్ చైర్మన్ తాటి గణేశ్‌పై అవిశ్వానికి కౌన్సిలర్లు నిర్ణయించారు.

ఈమేరకు అన్ని పార్టీలకు చెందిన 32మంది కౌన్సిలర్లు సంతకం చేసి మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్‌ను కలిసి అవిశ్వాసానికి అనుమతి కోరారు. అదేవిధంగా కోస్గి మున్సిపాలిటీలో కౌన్సిలర్లు ఇప్పటికే అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టాలని నారయణపేట కలెక్టర్‌కు వినతిప్రతం అందజేశారు. అయితే వనపర్తి మున్సిపాలిటీలో కూడా కౌన్సిలర్లు అవిశ్వాసం దిశగా పావులు కదుపగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి కలుగజేసుకొని పరిస్థితిని చక్కబెట్టారు. జడ్చర్లలోనూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఓటమికి మున్సిపల్ చైర్మన్ భర్త, ఆయనతోపాటు ఒకరిద్దరు కౌన్సిలర్లు చేసిన అవినీతే కారణ మంటూ కౌన్సిలర్లు సమావేశమై అవిశ్వాసం వైపు అడుగులు వేశారు. అయితే లక్ష్మారెడ్డి కౌన్సిలర్లతో సమావేశమై పరిస్థితిని ప్రస్తుతానికి చక్కబెట్టారు. కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్‌పై కూడా అవిశ్వాసం పెట్టే దిశగా కౌన్సిలర్లు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. అయితే ఉమ్మడి జిల్లాలోని చాలా మున్సిపాలిటీలో ఇదే పరిస్థితి నెలకొనడంతో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారింది. చైర్మన్లను, కౌన్సిలర్లను కాపాడు కునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.



పద్మశాలీల శ్మశానవాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, పక్కన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు

# అభివృద్ధిని ఓర్వలేక అడ్డంకులు

## ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే పనులు చేపట్టగా తెలుగుదేశం పార్టీ వారు అభివృద్ధిని ఓర్వలేక మంచి పనులకు అడుగడుగునా అడ్డంకులు కల్పిస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం కోటి రూపాయల నిధులతో చేపడుతున్న పద్మశాలీ, పట్కారీ, వడ్డెర శ్మశానవా టికల అభివృద్ధి పనులకు ఉదయభాను శంకు స్థాపనచేశారు. ఆయా శ్మశానవాటికల్లో ప్రహరీ గోడలు, బోర్ పంపులు, గదులు తదితర మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. పేదలకు ఇండ్లు, ఊరచెరువు అభివృద్ధి, షాదీఖానా, హైవే బస్టాండ్, రోడ్ల నిర్మాణాలు వంటి పనులు చేస్తుంటే టిడిపి వారు అడ్డుతగలటం సిగ్గుచేటన్నారు. రాబోవు ఎన్నికల్లో టిడిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా అభివృద్ధి పనులను చేసి చూపిస్తామన్నారు. కాగా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు తదితర పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నెట్టెం రఘురామ్‌కు బాబు ప్రశంసలు



**జగ్గయ్యపేట, జనవరి 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్‌ను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం చంద్రబాబునాయుడు అభినందించారు. ఎన్‌టిఆర్ జిల్లాలో టిడిపి అధ్యక్షుడిగా కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తిస్తున్న రఘురామ్ ఆదివారం తిరు వూరులో జరిగిన భారీ బహిరంగ సభకు అధ్యక్షత వహించారు. అయితే ఇప్పటికే విజయవాడ పార్ల మెంట్ స్థానం గురించి కేశినేని సోదరుల మధ్య అంతర్గతంగా జరుగుతున్న సంఘర్షణ, పార్టీ పరం గా కేశినేని శ్రీనివాస్‌ను తిరువూరు సభ నిర్వహణ తీరుతెన్నులపై కలుగజేసుకోవద్దని శ్రీనివాస్‌కు తెలియజెప్పటం, సభను విజయవంతంగా నిర్వహిం చటంలో రఘురామ్ వహించిన పాత్రను చంద్రబాబు గమనించి సభలోనే అభినందించటంపట్ల పార్టీ కార్యకర్తలు, రఘురామ్ అభిమానులు సంతోషా తిరేకలు వ్యక్తం చేశారు. ఆరుపదుల వయసులో కూడా అవిశ్రాంతంగా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావటంలో తన వంతు పాత్రను సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్న రఘురామ్ రెండు దశాబ్దాల క్రితమే జిల్లా జెంటిల్‌మెన్‌గా పేరు పొందారు. అయితే రాబోవు ఎన్నికల్లో రఘురామ్‌ను పార్టీ అధ్యక్షులు ఏవిధంగా వినియోగించుకో నున్నారనేది ఇంకా పార్టీ నాయకులకు, రఘురామ్ అభిమానులకు కూడా వీడని చిక్కుముడిగానే ఉంది మరి! కాగా టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో తిరువూరు సభకు జగ్గ య్యపేట నియోజకవర్గం నుండి భారీ ఎత్తున కార్యక ర్తలు తరలివెళ్ళారు.



# మంగళగిరి ఆలయాల్లో లోకేష్ కుటుంబం ప్రత్యేక పూజలు

**మంగళగిరి, జనవరి 7,ప్రభాతవార్త:** మంగళగిరి లోని ప్రముఖ ఆలయాలను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుటుంబసమేతంగా సం దర్శించారు.ఆదివారం ఉదయం తల్లి భువనేశ్వరీ, భార్య బ్రాహ్మిణి,తనయుడు దేవాన్ష్‌తో కలసి నారా లోకేష్ మంగళగిరిలోని ప్రముఖ దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.ముందుగా మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రదక్షిణలు చేశారు.పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి కిరీటం అలంకరించి,చెంచులక్ష్మీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.రాజ్యలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో పూజలు చేసి,పట్టువస్రా ్తలు సమర్పించి,వేదపండితుల ఆశీర్వచనం అందుకు న్నారు. శివాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

అనంతరం పానకాల లక్ష్మీనరసింహస్వామి మెట్లపూజ చేశారు.మెట్ల మార్గంలో వెళ్ళి పానకాల స్వామిని దర్శించుకున్నారు.కొండపైన ఉన్న రాజ్య లక్ష్మీ అమ్మవారిని పూజించి హారం, పట్టువస్త్రాలు సమర్పించారు.



# సీతారామ కాలువల పనులు మేలోగా ముగించాలి

## సత్తుపల్లి-పాలేరు టన్నెల్ నిర్మాణాలు వేగవంతం చేయండి

## సీతారామ ఎత్తిపోతలపై మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, తుమ్మల సమీక్ష

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** సీతారామ కాలువల పనులు అన్ని మే నెలలోగా ముగిం చాలని సత్తుపల్లి,పాలేరు టన్నెల్ నిర్మాణాలు వేగిరతరం చేయాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారు దలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ బిఆర్ అంబెద్కర్ సచివాలయంలో రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఇరత ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లా డుతూ సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తే వైరా ప్రాజెక్టు, లంకసాగర్, ఎన్ఎస్‌పి ఆయకట్టులోని సుమారు లక్షా 60వేల ఎకరాలకు నీరు అం దించడం సాధ్యమౌతుందని ఆయన నీటిపారు దలశాఖ అధికారులకు దిశనిర్ధేశించారు. సీతా రామా ప్రాజెక్టుపై 7500 కోట్లు వ్యయం చేశా మని పంపుహౌజ్‌లు కూడా పూర్తి అయి నాయని ఆయన వివరించారు.


# తిరుప్పావై 23వ పాశురం



మారి మలై ముళంగల్ మన్నిక్కిడన్దుఅంగుమ్
శీరియశింగమఱివిత్తు త్తీ విళిత్తు
వేరిమయిర్ పొంగవెప్పాడుమ్ పేర్న్దుదఱి
మూరి నిమిర్న్దు ముళంగి ప్పుఅప్పట్టు
పోదరుమాపోలే నీపూవై ప్పూవణ్ణా, ఉన్
కోయిల్ నిన్ఱింగనే పోందరుళి, కోప్పుడైయ
శీరియ శింగాసనత్తిరున్దు, యామ్‌వన్ద
కారియ మారాయ్ న్దరుళే లో రెమ్బావాయ్॥

ఇరవై మూడవ పాట

కొండ గుహయందు నిదురించు కొదమసింగం
రుద్రరూపము దాల్చి వడలు విరచి
భీకరంబుగ అఱచి కేశములు నిగడపొడిచి
నిద్రమేల్కొంచి గుహవిడిచి వెడలినట్లు
ఠీవి, దర్పము, శౌర్యము పొంగునట్లు
లేచి రావలె శౌరి! నీవారాజసింగమట్లు
వచ్చి, జయము నిచ్చెడు
రత్న సింహాసనమున చేరి
అడగవలయును మా మంచి చెడ్డలన్ని
నీలిదేహము నిగనిగా మెరయుచుండ
మేము నోచిన మానోము పంట పండ



**భావం:** శౌర్యము గల సింహం పర్వత గుహలో నిదురించుచున్నది. అది మేల్కొన్నది. అటు ఇటు చూచింది. పరిమళము గల వెంట్రుకలను నిగుడుగా దులుపుకొంది. బాగుగా సాగింది. గర్జించింది. వెలుపలికి రా. శ్రేష్ఠమైన మనోహరమైన సింహాసనముపై కూర్చొ. మేము వచ్చిన పనిని తెలుసుకో. మాపై దయచూపు.

**ఫలం:** అధికార ప్రాప్తి. ❑

# మహిళల రక్షణ కోసం..



కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలరు, నౌకాశ్రయాలు, ఢిల్లీ మెట్రో, ప్రభుత్వ భవనాలు.. వంటి సముదాయాల భద్రత ఈ సాయుధ దళం చేతుల్లో ఉంటుంది. ఈ భద్రతా దళానికి ఇప్పటివరకు పురుషులేనాయకత్వం వహించారు. కానీ తొలిసారి ఓ మహిళకు ఈ అరుదైన బాధ్యతలప్పగించింది భారత ప్రభుత్వం. ఇలా తాజాగా సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా పగ్గాలందుకున్న తొలి మహిళగా చరిత్ర సృష్టించారు ఐపిఎస్ అధికారిణి నీనా సింగ్. ఈ నేపథ్యంలో ఈ సూపర్ కాప్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

బిహార్‌లో పుట్టిపెరిగిన నీనా విద్యాభ్యాసమంతా పాట్నాలోని కొనసాగింది. అక్కడి మహిళల కళాశాల, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆమె. హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి 'పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ఆపై ఐపిఎస్ ఆఫీసర్ కావాలన్న మక్కువతో ఈ దిశగా ప్రయత్నించారు. 1989 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె. మణిపూర్ కేడర్‌లో తొలి పోస్టింగ్ అందుకున్నారు. ఆపై రాజస్థాన్ కేడర్‌కు మారారు.

**మహిళా రక్షణే ధ్యేయంగా....** దేశ సేవకు తోడు మహిళా రక్షణే ధ్యేయంగా పోలీసు విధుల్లో చేరిన నీనా.. ఆది నుంచి మహిళల హక్కులు, వారి రక్షణ కోసం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే 'రాజస్థాన్ రాష్ట్ర మహిళల కమిషన్‌కు సభ్యురాలిగా ఉన్న సమయంలో.. ఆపదలో ఉన్న మహిళల్ని ఆదుకోవడానికి ఓ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా కమిషన్ సభ్యులు ఆయా జిల్లాలకు వెళ్లి మహిళల సమస్యలు తెలుసుకొని.. వాటిపై విచారణ చేపట్టేలా పకడ్బందీ చర్యలు చేపట్టారామె. 2005-06 వరకు 'మాసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పోలీస్ స్టేషన్లను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రూపొందించిన ఓ ప్రాజెక్ట్ కోసం పనిచేశారు. నీనా రచయిత్రి కూడా! ఈ క్రమంలోనే నోబుల్ బహుమతి గ్రహీతలు అభిజిత్ బెనర్జీ. ఎస్తేర్ డూఫ్లోతో కలిసి రెండు రీసెర్చ్ పేపర్లను రచించారు.

**అంచెలంచెలుగా ఎదిగి!** ఓ ఐపిఎస్ ఆఫీసర్‌గా తన సుదీర్ఘ కెరీర్‌లో దేశ సేవకు, మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన నీన.. రాజస్థాన్ రాష్ట్రంలో డిజి ర్యాంకింగ్‌ను అందుకున్న తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో పౌర హక్కులు, మానవ అక్రమ రవాణా విభాగాలకు డిజిగా సేవలందించారామె. 2013-18 మధ్య కాలంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న ఆమె. ఈ క్రమంలో షీనా బోరా హత్య కేసు, జియా ఖాన్ ఆత్మహత్య కేసు, పిఎన్‌బి స్కామ్, నీరవ్ మోదీ కేసు.. తదితర ప్రతిష్టాత్మక కేసుల్ని పర్యవేక్షంచారు. వీటితో పాటు ఆర్థిక నేరాలు, బ్యాంకు మోసాలు, అవినీతి వ్యతిరేకత.. వంటి ఇతర కేసుల్నీ డీల్ చేశారామె.

**సిఐఎస్ఎఫ్ మూడేళ్ల అనుబంధం....** ఇక 2021 నుంచి సిఐఎస్ఎఫ్‌లో పనిచేస్తున్నారు నీనా.. దేశ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, ఢిల్లీ మెట్రో, ప్రభుత్వ/ వ్యూహాత్మక భవన సముదాయాలకు భద్రత కల్పించడం సిఐఎస్ఎఫ్ బాధ్యత. గత రెండేళ్లుగా 'అడిషనల్ డైరెక్టర్ జనరల్', స్పెషల్ డూఐరెక్టర్ జనరల్, డైరెక్టర్ జనరల్ ఇన్‌చార్జ్‌గా ఇలా వివిధ హోదాల్లో పనిచేసిన ఆమెను.. కేంద్ర ప్రభుత్వం తాజాగా డైరెక్టర్ జనరల్‌గా నియమించింది. దీంతో ఈ అత్యున్నత పదవిని అధిరోహించిన తొలి మహిళగా సరికొత్త చరిత్రను లిఖించారు నీనా. వచ్చే ఏడాది జులైలో పదవీ విరమణ చేనున్న ఆమె.. అప్పటిదాకా ఈ పదివిలో కొనసాగుతారు. తన బ్యాచ్‌మేట్,ఐఎస్ అధికారి అయిన (ప్రస్తుతం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ' కార్యదర్శిగా ఉన్న ) రోహిత్ కుమార్ సింగ్‌ను వివాహం చేసుకున్నారామె. ఒక బాధ్యతాయుత పోలీసాఫీసర్‌గా నీనా సేవల్ని మెచ్చిన భారత ప్రభుత్వం 2015లో ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్, 2020లో ' అంతి ఉత్క్రిష్ట సేవ మెడల్‌తో సత్కరించింది. రాజస్థాన్ కేడర్ నుంచి ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ అందుకున్న తొలి మహిళా ఐపిఎస్ ఆఫీసర్ కూడా నీనానే కావడం విశేషం. ❑



# చల్లగాలికి గొంతు జాగ్రత్త



ఉదయం లేచినప్పటి నుంచీ మనకి నీటితోనే పని. దీనికి తోడు గచ్చు, గాలి కూడా ఈ కాలంలో చల్లగా మారతాయి. దీంతో ప్రభావం మొదటపడేది గొంతుపైనే! కాబట్టి కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి.

ఈ కాలంలో దాహమేయదు. కాబట్టి, మరీ దాహమైతే తప్ప నీటి జోలికి వెళ్లం. ఇది మంచిది కాదు. గుర్తుంచుకుని మరీ నీళ్ల తాగాలి. శీతల సానీయాలను దూరంపెట్టి తాజా పండ్లరసాలను తీసుకోవాలి. నీటిశాతం ఎక్కువగా ఉండే కీర, పుచ్చకాయ లాంటివి మరీ మంచిది. మామూలు కాఫీ, టీల బదులు హెర్బల్, గ్రీన్ టీ ప్రయోజనకరం.

- పంచదారకు ప్రత్యామ్నాయంగా బెల్లం లేదా తేనె వాడండి. అతి చల్లగా లేదా అతి వేడిగా తినొద్దు, తాగొద్దు. నాలుగు తులసి ఆకులను నీళ్లలో మరిగించి, చల్లార్చి తాగుతుంటే దగ్గు, కఫం లాంటి ఇబ్బందులు తలెత్తవు.
- గొంతు బొంగురుగా ఉంటే మిరియాల కషాయం తాగండి. ఆరేడు మిరియాలను పొడిచేసి బెల్లంతో ఉండలా చేసి మింగినా ఫలితముంటుంది. జలుబు కూడా అనిపిస్తే ఆవిరి పట్టాలి.
- తగినంత నిద్ర లేకున్నా గొంతు సమస్యలు రావచ్చు. కనుక నిద్రను నిర్లక్ష్యం చేయొద్దు. చల్లగాలికి గొంతు జాగ్రత్త

ఉదయం లేచినప్పటి నుంచీ మనకి నీటితోనే పని. దీనికి తోడు గచ్చు, గాలి కూడా ఈ కాలంలో చల్లగా మారతాయి. దీంతో ప్రభావం మొదటపడేది గొంతుపైనే! కాబట్టి కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. ఈ కాలంలో దాహమేయదు. కాబట్టి, మరీ దాహమైతే తప్ప నీటి జోలికి వెళ్లం. ఇది మంచిది కాదు. గుర్తుంచుకుని మరీ నీళ్ల తాగాలి. శీతల సానీయాలను దూరంపెట్టి తాజా పండ్లరసాలను తీసుకోవాలి. నీటిశాతం ఎక్కువగా ఉండే కీర, పుచ్చకాయ లాంటివి మరీ మంచిది. మామూలు కాఫీ, టీల బదులు హెర్బల్, గ్రీన్ టీ ప్రయోజనకరం.

- పంచదారకు ప్రత్యామ్నాయంగా బెల్లం లేదా తేనె వాడండి. అతి చల్లగా లేదా అతి వేడిగా తినొద్దు, తాగొద్దు. నాలుగు తులసి ఆకులను నీళ్లలో మరిగించి, చల్లార్చి తాగుతుంటే దగ్గు, కఫం లాంటి ఇబ్బందులు తలెత్తవు.
- గొంతు బొంగురుగా ఉంటే మిరియాల కషాయం తాగండి. ఆరేడు మిరియాలను పొడిచేసి బెల్లంతో ఉండలా చేసి మింగినా ఫలితముంటుంది. జలుబు కూడా అనిపిస్తే ఆవిరి పట్టాలి.
- తగినంత నిద్ర లేకున్నా గొంతు సమస్యలు రావచ్చు. కనుక నిద్రను నిర్లక్ష్యం చేయొద్దు. ❑

# తీపికి దూరంగా..



ఏడిస్తే చాక్లెట్.. పాలు తాగాలంటే చక్కెర. ప్రతి ఇంట్లోనూ మామూలే. ఇదంత మంచి అలవాటు కాదంటున్నారు వైద్యనిపుణులు. లేదంటే వారిలో మధుమేహంతోపాటు అధికబరువు వంటి దీర్ఘకాలిక సమస్యలు మొదలయ్యే ప్రమాదం ఉందంటున్నారు. అనారోగ్యాలు రాకముందే పిల్లల ఆహారం విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తపడాలి. అమ్మానాన్నలు నిత్యం తీపి పదార్థాలను తీసుకుంటే చిన్నవాళ్లూ అనుసరిస్తారు. కాబట్టి, పెద్దవాళ్లు గమనించుకోవాలి. ఇంట్లో వండిన వాటినే తీసుకునేలా చిన్నారులకు అలవాటు చేయాలి. తాజా ఆహారాన్నే అందించాలి.

**సమయపాలన..** ఉదయం నుంచి రాత్రి వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటివాటికి నిర్ణీతసమయాన్ని కేటాయించాలి. దీంతో రక్తంలో చక్కెరస్థాయులు హెచ్చుతగ్గుల్లేకుండా స్థిరంగా ఉంటాయి.

**పీచు..** రోజువారీ ఆహారంలో దీనికీ ప్రాధాన్య ముండాలి. ఇది జీర్ణశక్తిని మెరుగు పరిచి, మలబద్ధకం లేకుండా చేస్తుంది. శరీరంలోని వ్యర్థాల న్నింటినీ బయటకు పంపుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా ఉంటాయి. భవిష్యత్తులో మదుమేహం వంటి సమస్యలు దరిచేరవు.

**కార్బోహైడ్రేట్స్ ..** చిరుధాన్యాలు, పొట్టు తక్కువగా తీసిన బియ్యం, తాజా కూరగాయలు ఆహారంలో ఉండేలా చూడాలి. అలాగే ఆవు నెయ్యి, కొబ్బరి, విత్తనాలు, నట్స్ వంటివి ఇవ్వాలి.

**వీటిని దూరం..** చక్కెరతోపాటు మైదా, స్వీట్లు, చాక్లెట్లు, శీతలపానీయాలు, షుగర్ కోటెడ్ బిస్కట్లు, బర్గర్లు, పిజ్జా, నూనెతో చేసిన స్నాక్స్ వంటివాటికి చిన్నారులను వీలైనంత దూరంగా ఉంచాలి.

**వ్యాయామం..** రోజూ కొంత సమయాన్ని కేటాయించేలా చూడాలి. పరుగు, స్కిప్పింగ్‌తోపాటు నృత్యం వంటి ప్రోత్సహిస్తే కండరాలు బలోపేతమవుతాయి. చక్కెరస్థాయులూ పెరగవు. ❑

# ఇరవైల్లో ఇవి ముఖ్యం ..


జీవితంలో ప్రతి దశా ప్రత్యేకమైనదే! ముఖ్యంగా 20-29 ఏళ్ల వయసులో కొన్ని కీలక సంఘటనలు జరుగుతుంటాయి. చదువు, ఉద్యోగం, వివాహం.. మరికొందరైతే పిల్లల్ని కూడా కంటుంటారు. అయితే ఇరవైల్లో ఉన్న వారు కొన్ని అంశాల్లో మాత్రం ఆచితూచి అడుగేయాలంటున్నారు నిపుణులు.



**పొదుపు తప్పనిసరి...** ప్రస్తుతం ఇరవైల్లో ఎన్నప్పుడే చాలామందికి ఉద్యోగాలు వస్తున్నాయి. దీంతో చిన్న వయసులోనే జీవితంలో స్థిరపడుతున్నారు. అయితే కొంతమంది ఇప్పట్నుంచే డబ్బు పొదుపేంటి? కొన్నాళ్లు ఎంజాయ్ చేద్దాం. అన్న ఆలోచనతో పొదుపును పక్కన పెట్టేస్తుంటారు. ఈ నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో పలు ఇబ్బందుల ఎదుర్కోవాల్సి రావచ్చంటున్నారు నిపుణులు. అందుకే ఇరవైల్లో ఉన్నప్పుడే డబ్బు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. అప్పుడే జీవితంపై పూర్తి అవగాహన వస్తుంది. భవిష్యత్తులో ఆర్థిక పరంగా ఎలాంటి సమస్యల్లేకుండా జాగ్రత్తపడచ్చు.


**ఇలాంటి స్నేహితులు !** ఉద్యోగాల పేరుతో ఇరవైల్లోనే జీవితంలో స్థిరపడే సరికి కొత్త అనుభూతి పొందుతుంటారు చాల మంది. ఈ క్రమంలో ఆఫీస్‌లో, కెరీర్ పరంగా కొత్త వ్యక్తులు పరిచయమవుతుంటారు. వారితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఈ స్నేహాలు మనల్ని సానుకూలంగా ముందుకు నడిపించేవైతే పర్లేదు. కానీ మనల్ని తప్పుదోవ పట్టించేవైతే ఆదిలోనే జాగ్రత్తపడాలంటున్నారు నిపుణులు. అదేవిధంగా మీ బలాబలాలు, బలహీనతలు, మంచి చెడ్డలు.. తదితర విషయాల గురించి ఆలోచించే వారితో స్నేహబంధాన్ని ఏర్పరచు కుంటే వ్యక్తిగతంగా, కెరీర్ పరంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

**ప్రేమా? ఆకర్షణా ? . .**



ఇరవైల్లోనే చాలామంది ప్రేమలో పడుతుంటారు. అది ప్రేమో, ఆకర్షణో తెలియక తప్పటడుగు వేసేవారూ లేకపోలేదు. కాబట్టి ఈ విషయంలో అవగాహన పెంచుకోవడం ముఖ్యం. అలాగే కొంతమంది ప్రేమ విషయంలో పలు సమస్యలు ఎదురైనా.. వారితోనే జీవితం కొనసాగించడానికి ఆసక్తి చూపుతుంటారు. పెళ్లయ్యాక వాళ్లే మారుతారులే అన్న ఆలోచనతో వివాహ బంధంలోకి అడుగుపెడుతుంటారు. ఇలాంటి తప్పటడుగులే వేయద్దంటున్నారు నిపుణులు. ఇలాంటి చెడు నిర్ణయాల వల్ల జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందంటున్నారు. అందుకే ఇలాంటి చేటు చేసే బంధాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఇలాంటి వాళ్లనే కాదు. వాళ్ల జ్ఞాపకాల్నీ మదిలో నుంచి తొలగిస్తే జీవితంలో పాజిటివిటీతో ముందుకెళ్లచ్చు.

**ఆసక్తికి ప్రాధాన్యం ...** కొంతమందికి ఇరవైల్లో ఉన్నప్పుడు తమకు ఆసక్తి ఉన్న రంగంలోకి అడుగు పెట్టాలా? లేక డబ్బు ఎక్కువగా సంపాదించగలిగే రంగంలోకి వెళ్లాలా? అన్న సందేహం కలుగుతుంటుంది. ఈ క్రమలో డబ్బుకు ఓటేసేవారే ఎక్కువ మంది ఉందచ్చు. కానీ డబ్బు వస్తుంది కదా.. అని ప్రస్తుతం ఆ కెరీర్‌ని ఎంచుకున్నా.. భవిష్యత్తులో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు. చేసే ఉద్యోగంపై ఆసక్తీ తగ్గచ్చు. కాబట్టి అత్యాశకు పోకుండా, ఆర్జనతో సంబంధం లేకుండా.. ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుంటే కెరీర్‌లో దూసుకుపోవచ్చు. ❑



# ఆర్థికంగానూ అడుగేయండి..

**ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగు పెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ..కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో డబ్బుకీ చోటివ్వండి అంటున్నారు నిపుణులు.** అప్పుడే మనస్పర్థలకు తావుండదట.

- ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయపోయినా, పొదుపు, మదుపు, కొనుగోళ్ల వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు. మెరుగైన ప్రణాళికకీ ఆస్కా రం ఉంటుంది.
- కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుకుంటే దూబారాకి చోటుండదు. అలాగే ఒక పుస్తకాన్ని పెట్టుకోండి. ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది దానిలో రాయాలనే నియమం పట్టుకోండి. దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచుకోవచ్చు.
- . ఇద్దరూ సంపాదిస్తోంటే.. ఏ బాద్యతలూ లేకపోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిస్యత్తులో సొంతిల్లు, స్థలం వంటివి ప్లాన్ చేసుకున్నా డబ్బుపరగా ఇబ్బంది ఉండదు.
- నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసేరకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసుకున్నా చాలా వరకూ ఆదా చేయొచ్చు.


❑



# ముగ్గులకు ఆహ్వానం




ఎ. మహా లక్ష్మి
టాటానగర్ బెంగళూరు



25 చుక్కలు
13 వచ్చేవరకు
మధ్య చుక్కలు



సి. రాజ్యలక్ష్మి
ఎస్ఆర్ నగర్, హైద్రాబాద్



15 చుక్కల ఒడి
1 చుక్క వరకు
సరి చుక్కలు

**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

వార్త, రాజమహేంద్రవరం, సోమవారం, 8 జనవరి 2024

# కెప్టెన్ల పేర్లను ప్రకటించిన ముంబై ఇండియన్స్ యాజమాన్యం



**ముంబయి:** ఐపిఎల్ ఫ్రాంచైజీ అయిన ముంబై ఇండియన్స్ సౌతాఫ్రికా టీ20 లీగ్, ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌ల కోసం తమ అనుబంధ ఫ్రాంచైజీలైన ముంబూ ఇండియన్స్ ఎమిరేట్స్ జట్లకు కెప్టెన్లను ప్రకటించింది. ఎంఐ కేప్‌టౌన్‌కు కీరన్ పోలార్డ్, ఎంఐ ఎమిరేట్స్‌కు నికోలస్ పూరన్ కెప్టెన్లుగా వ్యవహరిస్తారని ముంబై యాజమాన్యం ఇవాళ వెల్లడించింది. సౌతాఫ్రికా టీ20 లీగ్ ఈ నెల 10 నుంచి ప్రారంభం కానుండగా ఇంటర్నేషనల్ టీ20 లీగ్ ఈ నెల 19 నుంచిమొదలవుతుంది. కాగా కీరన్ పొలార్డ్ అమెరికా వేదికగా జరిగే మేజర్ లీగ్ క్రికెట్‌లో కూడా ముంబై ఇండియన్స్ అనుబంధ ఫ్రాంచైజీ అయిన ఎంఐ న్యూయార్క్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఐపిఎల్ ఫ్రాంచైజీ అయిన ముంబై ఇండియన్స్ ఇటీవల తమ కెప్టెన్‌ను మార్చిన విషయం తెలిసిందే. అయిదుసార్లు ముంబై ఇండియన్స్‌ను ఐపిఎల్ చాంపియన్‌గా నిలిపిన రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా ఎంపిక చేసింది. ముంబై ఇండియన్స్ యాజమాన్యం. మహిళల ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్ వ్యవహరిస్తుంది. ఇదిలా ఉంటే సౌతాఫ్రికా టీ20 లీగ్, ఇంటర్నేషనల్ టీ 20 లీగ్‌ల తర్వాత మే నెలలో ఐపిఎల్ 2024 ప్రారంభమయ్యే అవకాశం ఉంది. గత ఎడిషన్‌లో అట్టడుగు స్థానంలో నిలిచి ఫ్యాన్స్‌ను తీవ్రంగా నిరాశపర్చిన ముంబై ఇండియన్స్ ఈసారి కొత్తజట్టుతో ఉత్సాహంగా కనిపిస్తుంది. కొద్ది రోజుల కిందట జరిగిన వేలంలో ముంబై ఇండియన్స్ సౌతాఫ్రికా పేస్ గన్ గెరాల్డ్ కోయెట్, లంక పేసర్ దిల్షాన్ మధుశంకను భారీ మొత్తం వెచ్చించి సొంతం చేసుకుంది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్‌లో మొత్తం 25 మంది ఆటగాళ్లు ఉన్నారు.

## అఫ్ఘాన్ సిరీస్ కోసం భారత జట్టు ప్రకటన

### రోహిత్, కోహ్లీ రీ ఎంట్రీ, సంజూకు ఛాన్స్




**ముంబయి:** జనవరి 11,14,17 తేదీల్లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగబోయే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత జట్టును ఇవాళ ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా రోహిత్ శర్మ వ్యవహరించనున్నారు. చాలాకాలం తర్వాత రోహిత్, విరాట్‌లు పొట్టి ఫార్మాట్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నారు. ఇటీవలే సౌతాఫ్రికాపై సెంచరీ చేసిన సంజూశాంసన్‌కు టీ20 జట్టులో చోటు లభించింది. సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌లో నిప్పులు చెరిగిన బుమ్రా, సిరాజ్‌లకు సెలెక్టర్లు విశ్రాంతినిచ్చారు. గాయాల కారణంగా ఇన్‌ఫామ్ ఆటగాళ్లు రుతురాజ్ గైక్వాడ్, సూర్యకుమార్ యాదవ్‌జట్టుకు దూరమయ్యారు. వన్డే వరల్డ్‌కప్ సందర్భంగా గాయపడిన హార్దిక్ ఇంకా కోలుకోలేదని సెలెక్టర్లు చెప్పారు. ఈ యేడాది జరుగనున్న టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో పెట్టుకుని సెలెక్టర్లు యువ జట్టును ఎంపి చేశారు. రవీంద్రజడేజా, కెఎల్ రాహుల్‌లకు రెస్ట్ ఇచ్చిన సెలెక్టర్లు ప్రసిద్ద్ కృష్ణపై వేటు వేశారు. కాగా, ఈ సిరీస్‌కోసం ఆఫ్ఘనిస్తాన్ జట్టును ఇదివరకే ప్రకటించారు. ఆ జట్టుకు సారథిగా ఇబ్రహీం జద్రాన్ వ్యవహరించనున్నాడు. ఇటీవలె వెన్నునొప్పికి సర్జరీ చేయించుకున్న రషీద్‌ఖాన్‌కూడా ఈ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సిరీస్ కోసం ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్లు ఇవాళ్లే భారత్‌కు చేరుకున్నారు. టీమిండియా: రోహిత్‌శర్మ (కెప్టెన్), శుభమన్‌గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేశ్ శర్మ, సంజు శాంసన్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్‌సింగ్, అవేష్‌ఖాన్, ముఖేష్‌కుమార్. **ఆఫ్ఘనిస్థాన్:** ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మాతుల్లా గుర్బాజ్, ఇక్రమ్ అలీఃల్, హజ్రతుల్లా బజాయ్, రహ్మాత్ షా, నజీబుల్లా జద్రాన్, మహ్మాద్ నబీ, కరీం జనత్, అజ్మతుల్లా ఒమర్జాయ్, షరాపుద్దీన్ అష్రఫ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫారూఖీ, ఫరీద్ అహ్మాద్, నవీన్ ఉల్ హక్, నూర్ అహ్మాద్, మహ్మాద్ సలీం, కైస్ అహ్మాద్, గుల్బదిన్‌నైబ్, రషీద్‌ఖాన్.



## టెన్నిస్ ఫ్యాన్స్‌కు బ్యాడ్‌న్యూస్

### ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు రఫేల్ నాదల్ దూరం

**న్యూఢిల్లీ:** కెరీర్‌లో 22 గ్రాండ్‌స్లామ్‌లను సొంతం చేసుకున్న స్పెయిన్ టెన్నిస్ స్టార్ రఫేల్ నాదల్ ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్గొనడం లేదు. కండరాల్లో చీలిక గాయం కారణంగా దూరంగా ఉంటున్నట్లు నాదల్ ప్రకటించాడు. త్వరలోనే కోలుకుని వచ్చేస్తానని ట్వీట్ చేశాడు. బ్రిస్బేన్‌లో ఇంటర్నేషనల్ టోర్నీ క్వార్టర్ ఫైనల్ సందర్భంగా కండరాలకు సంబంధించి చిన్న సమస్య వచ్చింది. కాస్త నన్ను ఆందోళనకు గురి చేసింది. మెల్‌బోర్న్ వెళ్లి ఎంఆర్ఐ స్కాన్‌తీయించా. కండరాల్లో చిన్నపాటి చీలిక కనిపించింది. అయితే గతంలో నా శరీరంలో ఎక్కడైనా గాయపడ్డానో అక్కడే ఈసారి జరగకపోవడం శుభవార్తే. త్వరగా కోలుకుని మీ ముందుకొస్తా. ఇప్పుడు నేను ఐదు సెట్ల మ్యాచ్‌లకు సిద్ధంగా లేను. అందుకే, ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా. తదుపరి చికిత్స కోసం స్పెయిన్‌కు వెళ్లి వ్యక్తిగత డాక్టర్‌ను కలుస్తా. కొన్నాళ్లు విశ్రాంతి తీసుకుని ప్రాక్టీస్ మొదలుపెడతా. ఆస్ట్రేలియన్ ఓపెన్ కోసం టెన్నిస్ కోర్టులోకి దిగాలని గతేడాది చాలా శ్రమించా. కీలకమైన టోర్నీకి ముందు ఇలా జరగడం బాధగా ఉంది. కానీ నా లక్ష్యం మాత్రం మరిచిపోను. మరో మూడు నెలల్లో రాకెట్ పడతా. మెల్‌బోర్న్ ప్రేక్షకుల ముందు ఆడలేకపోతుండటం బాధాకరంగా ఉంది. టాప్ ప్లేయర్లందరూ ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగారు. కనీసం కొన్ని మ్యాచ్‌లైనా ఆడే వీలుంటే సంతోషించేవాడిని. వచ్చేసారి తప్పకుండా మీ సమక్షంలో ఆడేందుకు ప్రయత్నిస్తా అని నాదల్ పోస్టు పెట్టాడు.

# భారత్‌ను దెబ్బకొట్టిన ఆస్ట్రేలియా

### డబ్ల్యుటిసి పాయింట్ల పట్టికలో దిగువకు



**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా ప్రధాన జట్ల మధ్య వరుసగా టెస్టు సిరీస్‌లో జరుగుతుండటంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో తరచూ మార్పులు జరుగుతున్నాయి. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఓడిన తర్వాత భారత జట్టు ఈ పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. అయితే రెండో టెస్టులో పుంజుకున్న భారత్ ఘన విజయం సాధించడంతో తిరిగి అగ్రస్థానానికి వచ్చింది. అయితే తాజాగా భారత స్థానానికి ఆస్ట్రేలియా జట్టు ఎసరు పెట్టింది. పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన మూడో టెస్టులో విజయం సాధించిన ఆస్ట్రేలియా ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. మూడో మ్యాచ్‌లోవిజయంతో దెబ్బకు అగ్రస్థానానికి వచ్చేసింది. నాలుగో స్థానం నుంచి తొలి స్థానానికి ఎగబాకింది. దీంతో భారత జట్టు రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా 54 పాయింట్లు, 56.25 విజయశాతంతో టాప్‌లో ఉంది. ఆసీస్ ఈ ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ సైకిల్‌లో ఇప్పటివరకు 8 టెస్టులు ఆడగా అందులో 5 మ్యాచ్‌ల్లో గెలిచింది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు ఆడిన భారత్ రెండింట్లో గెలుపొందింది. ఓ దాంట్లో ఓడి మరొకటి డ్రా చేసుకుంది. 26 పాయింట్లు, 54.16 విజయశాతంతో రెండో ప్లేసులో ఉంది. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, వెస్టిండీస్, ఇంగ్లాండ్, శ్రీలంక జట్లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌లో ఫైనల్ చేరాలంటే సైకిల్‌లోని మ్యాచ్‌లు ముగిసేసరికి టాప్ 2 స్థానాల్లో నిలవాల్సి ఉంటుంది. ఆ రెండు జట్ల మధ్య ఫైనల్ జరుగుతుంది. రెండేళ్లకోసారి ఈ ఫైనల్ ఉంటుంది. గత రెండు పర్యాయాలు భారత్ ఫైనల్ చేరినా గదను మాత్రం అందుకోలేకపోయింది. ఇక ఈ నెల చివర్లో నుంచి భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరగాల్సి ఉంది. భారత్ వేదికగా జరిగే ఈ సిరీస్‌లో పైచేయి సాధించిన జట్టుకు ఫైనల్ చేరే అవకాశాలు మెరుగవుతాయి.

## డబుల్ సెంచరీతో చెలరేగిన పుజారా

### టీమిండియాలోకి రీ ఎంట్రీ!



**ముంబయి:** సీనియర్ బ్యాటర్ ఛెతేశ్వర్ పుజారా డబుల్ సెంచరీతో చెలరేగాడు. రంజీట్రోఫీలో సౌరాష్ట్రకు ప్రాతినిధ్యం వహిస్తున్న పుజారా జార్ఖండ్‌పై తన క్లాస్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. ఈక్రమంలో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 17వ ద్విశతకాన్ని సాధించాడు. పుజారాతో పాటు ప్రేరక్ మన్కడ్, హార్విక్ దేశాయ్ కూడా రాణించారు. దీంతో మూడో రోజు తొలి సెషన్ ముగిసేసరికి సౌరాష్ట్ర నాలుగు వికెట్లు కోల్పోయి 566 పరుగులు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన జార్ఖండ్ 142 పరుగులకే కుప్పకూలింది. చిరాగ్ అయిదు వికెట్లతో సత్తాచాటాడు. జయదేవ్ ఉనద్కత్, ఆదిత్య చెరో రెండు వికెట్లు తీశారు. ప్రస్తుతం సౌరాష్ట్ర 424 పరుగుల ఆధిక్యంలో ఉంది. అయితే 35 యేళ్ల పుజారా టీమిండియాకు గత కొంతకాలంగా దూరమయ్యాడు. గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ అనంతరం పుజారా భారత జట్టులో చోటు కోల్పోయాడు. యువకులకు అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశంతో సెలక్టర్లు పుజారాకు మొండిచేయి చూపించారు. అలాగే గతేడాది స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో విఫలమవడం మరో కారణంగా నిలిచింది. అయితే ఇటీవల సెంచూరియన్ వేదికగా దక్షిణాఫ్రికా చేతిలో టీమిండియా యువ బ్యాటర్లు విఫలమవడంతో పుజారా, అజింక్య రహానె గురించి పెద్ద ఎత్తున చర్చ సాగింది. సఫారీ పిచ్‌లపై సీనియర్లు లేని లోటు స్పష్టంగా కనిపించిందని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. పుజారా, రహానె తిరిగి జట్టులోకి తీసుకురావాలని సూచించారు. ఈ నేపథ్యంలో పుజారా డబుల్ సెంచరీ సాధించడం విశేషం. తన సత్తా ఏంటో బ్యాట్‌తోనే టీమిండియా సెలక్టర్లకు పుజారా సమాధానం చెప్పాడని నెట్టింట్లో కామెంట్లు వస్తున్నాయి. కాగా, జనవరి 25 నుంచి స్వదేశంలో ఇంగ్లాండ్‌తో భారత్ అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. టెస్టు ఛాంపియన్ షిప్‌ఫైనల్‌కు చేరడంతో అలాగే టెస్టు ర్యాంకింగ్స్ తిరిగి అగ్రస్థానానికి చేరడంలో టీమిండియా ఈ సిరీస్ కీలకం కానుంది. మరో రెండు వారాల్లో ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌కు భారత జట్టును బిసిసిఐ ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో పుజారా తిరిగి టీమిండియాకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.



## క్రికెట్ కోసమే రాజకీయాలకు దూరం

### -అంబటిరాయుడు

**ముంబయి:** టీమిండియా మాజీ క్రికెట్ అంబటి తిరుపతి రాయుడు మళ్లీ బ్యాట్ పట్టనున్నట్లు ప్రకటించనున్నాడు. వృత్తిపరమైన క్రీడను ఆడుతున్నందున రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందంటూ ఎక్స్‌లో ట్వీట్ చేసిన అంబటిరాయుడు త్వరలో దుబాయ్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో ఆడనున్నట్లు వెల్లడించారు. ప్రొఫెషనల్ క్రికెట్ లీగ్‌లో ఆడాలంటే ఏ రాజకీయ పార్టీతో అనుబంధం ఉండకూడదు. అందుకే వైఎస్సార్సీకి రాజీనామా చేసినట్లు రాయుడు చెప్పుకొచ్చాడు. ఇంటర్నేషనల్ లీగ్‌లో రాయుడు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీతో జతకట్టనున్నాడు. రాయుడు గతంలో ఐపిఎల్‌లోనూ ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. ఇంటర్నేషనల్ టీ20 లీగ్ జనవరి 20 నుంచి ప్రారంభం కానుంది.

# కృత్రిమ మేధలో డీప్‌ఫేక్ టెక్నాలజీ !

**న్యూఢిల్లీ, జనవరి 7:** 2023లో సైబర్ మోసంలో ఏఐ-ఆధారిత డీప్‌ఫేక్ టెక్నాలజీని ఉపయోగించడాన్ని ప్రముఖంగా చెప్పుకోవాలి. ఫ్రాడ్‌జిపిటి లేదా వార్మ్‌జిపిటి వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రజలను మోసం చేయడానికి వారి గొంతులను కాపీ చేసేశారు. వారిని తమ





కాల్స్‌తో కన్విన్స్ చేయడానికి ప్రయత్నించేవారు. అలాంటి గొంతులతోనే ఫోన్ చేసేవారు. సాంకేతికత ఎంత పెరిగినా, నిజమైనదానికి, నకిలీకి మధ్య తేడాను గుర్తించడం నిజంగానే సవాల్ విసురుతోంది. ఇటువంటి మోసాల వల్ల కేరళలో 300 మందిపైగా ప్రజలు 4 కోట్ల రూపాయలకు పైగా నష్టపోయారు. ఇన్‌కమింగ్ కాల్‌లను గుడ్డిగా నమ్మకూడదని, ఈ స్టోరీ మనకు తెలియచేస్తుంది. మీకు తెలిసిన గొంతుతోనే ఎవరైనా ఫోన్ చేసినా, మీరు డబ్బును పంపే ముందు తిరిగి కాల్ చేయడం చాలా ముఖ్యం. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్. 2023లో ఇలాంటి మోసాలు ఎంతో మందిని లక్ష్యంగా చేసుకున్నాయి. స్కామర్‌లు కాల్ చేస్తారు. వారు కొరియర్ కంపెనీ నుంచి వచ్చినట్లు చెప్పుకుంటారు. మీ కొరియర్‌ను కస్టమ్ డిపార్ట్‌మెంట్ స్వాధీనం చేసుకున్నట్లు వారు పేర్కొంటారు. ఆ వ్యక్తి ఆధార్ నంబర్‌ను చదువుతారు. ఈ ఆధార్ ఐడికి అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలు లింక్ అయినట్లుగా చెబుతాడు. వారు కాల్‌ను పోలీస్ క్రైమ్ బ్రాంచ్‌కు బదలీ చేస్తారు. స్కైప్ కాల్‌లో చేరమని వారిని అడుగుతారు. వారు బాధితుల బ్యాంకు ఖాతాతో అనేక మనీలాండరింగ్ కేసులు లింక్ అయి ఉన్నాయంటారు. ఆపై డబ్బు బదలీ అయిన తర్వాత, స్కామర్‌లు మాయమైపోయారు. తాజాగా నోయిడాలో ఓ మహిళా ఇలాంటి మోసానికి గురై 11 లక్షల రూపాయలకుపైగా నష్టపోయింది. కస్టమ్స్, పోలీస్ క్రైమ్ బ్రాంచ్, మనీలాండరింగ్ వంటి పదాలను ఉపయోగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మీరు ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొనకపోతే, అలాంటి కాల్‌లను పట్టించుకోవద్దు. 2023లో కొరియర్ సేవల స్కాముల్లాగే, ఉద్యోగ సంబంధిత మోసాలు కూడా బాగా పెరిగాయి. వర్క్ ఫ్రమ్ హోం ఇస్తామని చెప్పేకాల్స్ పెరిగాయి. యూట్యూబ్ విడియోలను లైక్ చేసినా, ఆన్‌లైన్ కంటెంట్‌ను రేట్ చేసినా, సోషల్ మీడియా పోస్ట్‌లను లైక్ చేసినా వారికి డబ్బులు ఇస్తామని చెబుతారు. మొదట్లో మోసగాళ్లు ఈ టాస్క్‌ల కోసం 500-700 రూపాయలు ఆఫర్ చేశారు. తర్వాత ఉచితంగా సభ్యత్వం ఇస్తామనే నెపంతో చెల్లింపును స్టాప్ చేశారు. ముంబైలోని ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు ఇలాంటి సంఘటనే ఎదురైంది. అతనికి హోటల్ రేటింగ్ స్కీమ్‌లో పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్ వచ్చింది. అతను 18 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తానికే మోసపోయాడు.

కరెంటు బిల్లు కట్టండి, లేదంటే మీపై చర్యలు తీసుకుంటాం. ఈ సందేశం 2023లో చాలా మందిని ఇబ్బంది పెట్టింది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్‌లు సులభంగా టార్గెట్ అయ్యారు. బిల్లు చెల్లించకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని బెదిరిస్తూ మెసేజ్ పంపించారు. ఈ

పేమెంట్ చెల్లించడానికి వీలుగా ఆ మోసగాళ్లు ఓ లింక్‌ను పంపిస్తారు. లింక్‌పై క్లిక్ చేస్తే థర్డ్ పార్టీ యాప్ ఒకటి డౌన్‌లోడ్ అవుతుంది. దీంతో నెట్ బ్యాంకింగ్‌ద్వారా మోసపూరిత లావాదేవీలకు కోరి మరీ అనుమతిఇచ్చినట్లవుతుంది. ముంబైలో జరిగిన ఓ ఘటనలో ఓసీనియర్ సిటిజన్ ఈ విధంగా 11 లక్షల రూపాయలకు పైగా మోసపోయాడు.

## విప్రో మాజీలపై కేసులు..

**ముంబై, జనవరి 7:** ఇటీవల కాలంలో దేశీయ టాప్ టెక్ కంపెనీల్లో గందరగోళం నెలకొంది. ఒక పక్క వ్యాపారంలో అస్థిరతలు, తగ్గిన ఆదాయాలు ప్రాజెక్టులతో సతమతమవుతున్న వేళ కీలక స్థానాల్లోని వ్యక్తుల రాజీనామాలు కోలుకోని దెబ్బ కొడుతున్నాయి. ప్రధానంగా ఇన్ఫోసిస్, విప్రో నుంచి చాలా కాలంగా పనిచేస్తున్న అగ్రశ్రేణి నాయకులు, ఎగ్జిక్యూటివ్‌లు ప్రత్యర్థి కంపెనీ అయిన కాగ్నిజెంట్‌లో చేరడం పెద్ద వివాదానికి తెరతీసింది. నాన్-కాంపిటేట్ నిబంధనలను పాటించడం అతిక్రమించి చాలా మంది ప్రత్యర్థి సంస్థల్లో చేరడంపై టెక్ దిగ్గజాలు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశాయి. అలాగే వీటిని అరికట్టేందుకు చట్టపరమైన చర్యలకు సైతం దిగాయి. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన మాజీలపై విప్రో కోర్టును ఆశ్రయించింది. వాస్తవానికి నాన్-కాంపిటేట్ నిబంధనల ప్రకారం విప్రోలో పనిచేసి మానేసిన ఎగ్జిక్యూటివ్‌లు కంపెనీని వీడిన 12 నెలల వరకు ఉద్యోగంలో చేరకూడని 10 కంపెనీల జాబితాను బహిర్గతం చేసింది. ఈ




జాబితాలో యాక్సెంచర్, క్యాప్‌జెమినీ, డెలాయిట్, డిఎక్స్‌సి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐబిఎం, ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రాలున్నాయి. విప్రో ఎగ్జిక్యూటివ్‌లు వారి చివరి పని దినం నుంచి 12 నెలలలోపు చేరడం నిషేధించబడ్డారు. అయితే మాజీ సిఎఫ్ఒ జతిన్ దలాల్, ఎస్‌విపి మొహమ్మద్ హక్ నిబంధనలు పాటించకుండా యేడాదిలోపే కాగ్నిజెంట్‌లో చేరడాన్ని తప్పుపడుతూ దావా వేసింది. ఈ క్రమంలో జతిన్ నుంచి 18శాతం వడ్డీతో కలిపి యేడాది కాలానికి రూ.25.15 కోట్లను నష్టపరిహారంగా చెల్లించాలని కోరింది. ఇదే క్రమంలో మొహమ్మద్ హక్ రహస్య సమాచారాన్ని కలిగి ఉన్నారని విప్రో ఆరోపించింది. అయితేప్రస్తుతం రెండు కేసులు మధ్య వర్తిత్వానికి రిఫర్ చేయబడ్డాయి.

## వాణిజ్యం

## స్పెషల్ షార్ట్ సెల్లింగ్ నిలిపేసిన సెబి

**ముంబై, జనవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి భారత ఈక్విటీ మార్కెట్లలో మార్పులకు శ్రీకారం చుట్టుంది. దీని ద్వారా పెట్టుబడిదారులకు రక్షణ కల్పించడంతో పాటుగా అక్రమాలను అరికట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే తాజా డే ట్రేడింగ్ విషయంలోనూ కీలక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా అన్ని కేటగిరీల్లోని పెట్టుబడిదారులను షార్ట్ సెల్లింగ్‌కు అనుమతిస్తామని, అయితే వ్యూహాత్మక షార్ట్ సెల్లింగ్‌ను అనుమతించబోమని సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తేల్చి చెప్పింది. ఇందుకోసం ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కేటగిరీలో ట్రేడింగ్ చేసే అన్ని స్టాక్‌లు షార్ట్ సెల్లింగ్‌కు అర్హులని స్పష్టం చేసింది. సెటిల్‌మెంట్ సమయంలో సెక్యూరిటీలను డెలివరీ చేసే తమ బాధ్యలను ఇన్వెస్టర్లందరూ తప్పనిసరిగా పాటించాలని సెబి పేర్కొంది. ఏ సంస్థాగత పెట్టు బడిదారుడూ డే ట్రేడింగ్ చేయ డానికి, వారి లావాదేవీలను ఇంట్రాడే చేయకూడదని సెబి వెల్లడించింది. షార్ట్ సెల్లింగ్, సెక్యూరిటీల లెండింగ్, బారోయింగ్ స్కీమ్‌పై మార్కెట్ రెగ్యులేటర్ ఫ్రేమ్‌వర్క్ తెలిపింది. ఇక్కడ షార్ట్ సెల్లింగ్ అంటే ట్రేడ్ సమయంలో సెల్లర్స్ తన సొంతం కాని షేర్లను విక్రయించడం అన్నమాట. సెటిల్‌మెంట్ సమయంలో సెక్యూరిటీల డెలివరీ వైఫల్యాన్ని నిరోధించేందుకు ఇది పనిచేస్తుందని సెబి స్పష్టం చేసింది. గత యేడాది అదానీ గ్రూప్ కంపెనీలు ప్రైస్ మ్యానిపులేషన్ అక్రమాలకు పాల్పడినట్లు హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించడం పెను సంచలనాన్ని కలిగించిన



విషయం విదితమే. ఈ క్రమంలోనే ప్రస్తుతం సెబి షార్ట్ సెల్లింగ్ చట్టాలను మార్చేస్తోంది. దీని ద్వారా మార్కెట్లలో మ్యానిపులేషన్స్ అరికట్టడంతో పాటు సరసమైన ధరలకు షేర్లను విక్రయించేందుకు వీలు దొరుకుతుందని సెబి పేర్కొంది. అందుకే షార్ట్ సెల్లింగ్ డేటాను ప్రతిరోజూ సాయంత్రం తమకు బ్రోకరేజ్ సంస్థలు అందించాలని సెబి పేర్కొంది.

## ఐపిఒకు జ్యోతి సిఎన్‌సి

**న్యూఢిల్లీ, జనవరి 7:** గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ పబ్లిక్ ఇష్యూ షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.315-331గా నిర్ణయించింది. ఈ ఐపిఒ జనవరి 9న ప్రారంభం కానుంది. గరిష్ట ధర వద్ద రూ.వెయ్యి కోట్లు సమీకరించాలని యోచిస్తోంది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలకు 2024లో ఇదే తొలి మెయిన్‌బోర్డ్ ఐపిఒ కావడం విశేషం. జనవరి 11 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. గత నెలలోనే జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఐపిఒకు గత నెలలోనే మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి అనుమతి ఇచ్చింది. ఈ పబ్లిక్ ఆఫర్‌లో పూర్తిగా కొత్త షేర్లను మాత్రమే జారీ




చేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, దీర్ఘకాల మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలను ఉపయోగిస్తామని కంపెనీ తెలిపింది. కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ యంత్రాలను తయారుచేస్తున్న ప్రముఖ కంపెనీల్లో జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఒకటి. ఇస్రో, బ్రహ్మోస్ ఏరోస్పేస్ తిరువనంతపురం లిమిటెడ్, టర్కిష్ ఏరోస్పేసన, ఎంబిడిఎ, యూని పార్ట్స్ ఇండియా, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్ లిమిటెడ్, టాటా సికోర్స్కీ, ఏరోస్పేస్, భారత్ ఫోర్జ్, కల్యాణి టెక్నోఫోర్జ్, రోలెక్స్ రింగ్స్ వంటి కంపెనీలు జ్యో సిఎన్‌సి కస్టమర్ల జాబితాలో ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి కంపెనీ ఆర్డర్ బుక్ విలువ 3,315 కోట్ల రూపాయలుగా ఉంది.

## చమురు కొనుగోళ్లలో డాలర్ వర్సెస్ రష్యా రూబుల్!

**మాస్కో, జనవరి 7:** ఉక్రెయిన్‌తో యుద్ధానికి దిగిన రష్యాపై అమెరికా సహా సంపన్న దేశాలు ఆంక్షలు విధించాయి. ఆదాయం పెంచుకోవడానికి తన మిత్ర దేశాలకు రష్యా రాయితీపై ముడి చమురు సరఫరా చేసింది. దీన్ని భారత్ అనుకూలంగా మార్చుకుని రష్యా నుంచి ముడి చమురు దిగుమతి పెంచుకుంది. అయితే క్రమంగా యుద్ధభయాలు తొలగిపోతుండడంతో రష్యా నుంచి ఇండియాను దిగుమతి అవుతున్న క్రూడాయిల్ ఖరీదుగా మారుతోంది. ఉక్రెయిన్ వార్ మొదలైనప్పటి నుంచి రష్యన్ క్రూడాయిల్‌ను చాలా తక్కువ రేటుకు ఇండియన్ కంపెనీలు కొంటున్నాయి. తాజాగా ఈ క్రూడాయిల్‌పై ఇస్తున్న డిస్కౌంట్‌ను రష్యా తగ్గించింది. ప్రస్తుతం బ్యారెల్‌పై 3-4 డాలర్ల వరకు మాత్రమే డిస్కౌంట్ ఇస్తోంది. కానీ రవాణా ఛార్జీలను మాత్రం తగ్గించలేదని, సాధారణం కంటే ఇంకా ఎక్కువగానే ఉన్నాయని క్రూడ్ విక్రయిస్తున్న కంపెనీలు చెబుతున్నాయి. పశ్చిమ దేశాలు రష్యన్ క్రూడ్‌పై బ్యారెల్‌కు 60 డాలర్ల ప్రైస్ లిమిట్‌ను విధించిన విషయం విదితమే. ఈ ధర కంటే కొద్దిగా తక్కువకు ఇండియన్ కంపెనీలు క్రూడాయిల్ కొంటున్నాయి. అదే ఆయిల్‌ను డెలివరీ చేస్తున్న రష్యన్ కంపెనీలు బ్యారెల్‌కు 11 నుంచి 19 డాలర్ల వరకు రవాణా ఛార్జీని వసూలు చేస్తున్నాయని తెలిసింది. దీంతో



రష్యా నుంచి వరుసగా క్రూడాయిల్ దిగుమతులు తగ్గుతున్నాయి. అందుకు ప్రత్యామ్నాయంగా గత నెలలో సౌదీ అరేబియా నుంచి ముడి చమురు దిగుమతులు పెరిగాయి. రష్యా నుంచి ముడి చమురు దిగుమతి 22శాతం నుంచి 16 శాతానికి తగ్గితే, సౌదీ అరేబియా నుంచి నాలుగు శాతం పెరిగింది. చెల్లింపుల సమస్య తలెత్తడంతో రష్యా నుంచి గత నెలలో క్రూడాయిల్ కొనుగోల్లు 11 నెలల కనిష్టస్థాయికి పడిపోయాయి. రష్యాలోని సోకోల్ తదితర ప్రాంతాల నుంచి ఐదు క్రూడాయిల్ చమురు రవాణా నౌకలు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లాయని తెలుస్తుంది. భారత్‌లో టాప్ రిఫైనరీ సంస్థగా ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మాత్రమే సోకోల్‌తో పాటు రష్యాలోని రోస్ నెఫ్ట్ ప్రాంతం నుంచి చమురు కొనుగోళ్లకు వార్షిక ఒప్పందం కుదుర్చుకుంది. చెల్లింపు సమస్యను తగ్గించుకోవడానికి గత నెలలో సౌదీ అరేబియా సహా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి చమురు కొనుగోలు ప్రారంభించిందని కూడా తెలిపింది. చమురు దిగుమతి చేసుకున్నందుకు రష్యాకు రుబెల్స్, రూపీల్లో చెల్లింపులు జరపాల్సి ఉంటుంది. అయితే అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ చెల్లింపులకు చాలా విలువ ఉంటుంది. దాంతో కంపెనీలు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దాంతో పాటు చమురుపై ఇస్తున్న డిస్కౌంట్‌ను తగ్గిస్తూ, రవాణా ఛార్జీలు తగ్గించకపోవడంతో ఈ పరిస్థితులు ఏర్పడినట్లు నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.